తెలంగాణ

తెలుగు జాతీయ దినపత్రిక

# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం








సంపుటి : 02 సంచిక 343 హైదరాబాద్ : సంపాదకులు : గున్నాల అనిల్‌రెడ్డి శుక్రవారం 30-5-2025 పేజీలు : 12 వేల : 5

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur


### మన సినిమా ఫస్ట్ రీల్

## ఉత్తమ పుస్తకంగా ఎంపిక



**హైద్రాబాద్, మే 29:**
గద్దర్ తెలంగాణ ఫిలిం అవార్డ్స్ లో భాగంగా తెలుగు సినిమా పై శ్రీ రెంటాల జయదేవ రాసిన "మన సినిమా ఫస్ట్ రీల్" ఉత్తమ పుస్తకం గా ఎంపిక చేశారు. ఈ ఎంపిక చేసిన నివేదికను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క లకు సమర్పించారు నివేదిక సమర్పించిన జ్యూరీ సభ్యులు శ్రీ భగీరథ, డా.వడ్లమాని, కనకదుర్గ, మధు వాకిటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మధు వాకిటి మాట్లాడుతూ జూన్ 14వ తేదీన గద్దర్ నంది అవార్డును ఇస్తున్నట్లుగా తెలిపారు.

# ఆపరేషన్ సింధూర్ ఇంకా ముగియలేదు

### - బెంగాల్‌లో 'నిర్మమత' సర్కార్ - ప్రధాని మోడీ



న్యూఢిల్లీ, మే 29:

ఆపరేషన్ సిందూర్' ఇంకా ముగియలేదని ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి స్పష్టం చేశారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే వారికి భారత్ తగిన శాస్తి చేసిందని హెచ్చరించారు. పాక్?పై ఇప్పటికే మూడుసార్లు వారి సొంతగడ్డపైనే దాడులు చేశామని గుర్తు చేశారు. బంగాల్?లోని అలీపుర్దువార్‌లో సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ ప్రాజెక్టును ప్రారంభించిన అనంతరం ప్రధాని మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు."ఏప్రిల్ 22న పహల్గాంలో జరిగిన దారుణమైన ఉగ్రవాద దాడి యావత్ దేశాన్ని కుదిపేసింది. బంగాల్ అంతటా వ్యక్తమైన బాధ, ఆగ్రహాన్ని నేను అర్థం చేసుకోగలిగాను. మీ ఆగ్రహాన్ని నేను గ్రహించగలిగాను. ఉగ్రవాదులు మా సోదరీమణుల నుదుటి నుంచి సిందూరాన్ని తుడిచివేయడానికి ధైర్యం చేశారు. కానీ మన సైనికులు ఆ సిందూర్ శక్తిని వారికి చాటి చెప్పారు. ఈ బంగాల్ భూమి నుంచి 140 కోట్ల మంది భారతీయుల తరపున 'ఆపరేషన్ సిందూర్' ఇంకా ముగియలేదని ప్రకటిస్తున్నాను. పాక్ సీమాంతర ఉగ్రవాద మౌలిక సదుపాయాలను నాశనం చేశాం. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్ ప్రపంచానికి చేసింది ఏమీ లేదు. ఉగ్రవాదం, సామూహిక హత్యలు పాక్ ఆర్మీ రాటుదేలింది. బహిరంగ యుద్ధం జరిగినప్పుడల్లా పాక్ ఓటమిని ఎదుర్కొంటోంది. పాక్ ఉగ్రవాదం, హింసకు నిలయంగా ఉంది. ఉగ్రవాద చర్యలను భారత్ ఎప్పటికీ సహించదు."అలాగే బంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీపై ప్రధాని తీవ్ర విమర్శలు గుప్పించారు. ముర్షిదాబాద్, మాల్దాలో జరిగిన హింసను టీఎంసీ సర్కార్ క్రూరత్వం, ఉదాసీనతకు చిహ్నంగా అభివర్ణించారు. తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు విశ్వాసం కోల్పోయారని ఆరోపించారు.బంగాల్?లో నిర్మమత (దయలేని) ప్రభుత్వం ఉందని ప్రధాని మోదీ ఆరోపించారు. సీఎం మమత పేరును పరోక్షంగా ఉద్దేశిస్తూ 'నిర్మమత' సర్కార్ అని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో టీఎంసీ శాంతిభద్రతలను కాపాడడంలో విఫలమైందని ఆరోపించారు. అలాగే ప్రజల కష్టాలను విస్మరించిందన్నారు. రాష్ట్ర భవిష్యత్తును కాపాడటానికి అందరూ సమష్టిగా పనిచేయాలని కోరారు. "ప్రస్తుతం బంగాల్ వరుస సంక్షోభాలతో సతమతమవుతోంది. ముర్షిదాబాద్, మాల్దాలో జరిగిన హింసాత్మక సంఘటనలు టీఎంసీ ప్రభుత్వం ప్రజల బాధల పట్ల చూపే క్రూరత్వానికి, ఉదాహరణ. ఇక్కడి ప్రజలు ఇప్పుడు కోర్టు మీద మాత్రమే ఆధారపడుతున్నారు. అందుకే బంగాల్ మొత్తం 'మాకు క్రూరమైన ప్రభుత్వం వద్దు!' అని కోరుకుంటోంది" అని ప్రధాని మోదీ అన్నారు.

# సింగరేణిలో పొదుపు మంత్రం

### సంస్థ పరిరక్షణకు తప్పవన్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

### సింగరేణి, కోల్ ఇండియా భవితవ్యంపై సమీక్ష



**హైదరాబాద్ మే 29:**
సింగరేణిని కాపాడుకునేందుకు సంస్థలో పని చేస్తున్న కార్మికుల వేతనాలు, సంక్షేమ కార్యక్రమాలకు ఇబ్బందులు తలెత్తకుండా బొగ్గు ఉత్పాదక ఖర్చు గణనీయంగా తగ్గించుకోవాలని కేంద్ర బొగ్గు గనులశాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఇందుకు కార్మిక సంఘాల సహకారం తీసుకుని, సంస్థలో పని సంస్కృతిని పెంపొందించాలని పిలుపునిచ్చారు. సింగరేణితోపాటు కోల్ ఇండియా సంస్థల పురోగతికి బొగ్గు ఉత్పత్తి వ్యయం తగ్గింపు, నాణ్యత, బొగ్గు పంపిణీలో ఎదురవుతున్న సవాళ్ల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై ఆయన దిశా నిర్దేశం చేశారు. ఈ విషయమై ఢిల్లీ నుంచి వర్చువల్‌గా ఆయా సంస్థల పనితీరుపై సమీక్షించారు. భవిష్యత్తులో ఇంధన రంగంలో స్వయం సమృద్ధి సాధనకు డిమాండ్‌కనుగుణంగా ప్రభుత్వ బొగ్గు సంస్థలు సమయాత్తం కావాలని పిలుపునిచ్చారు. ఉత్పత్తి వ్యయం తగ్గింపునకు బొగ్గు గని మంత్రిత్వశాఖ, సింగరేణి అధికారులతో కమిటీ వేయాలని హితవు చెప్పారు. ఈ కమిటీ ప్రత్యక్షంగా బొగ్గు గనుల్లో క్షేత్రస్థాయిలో కార్మికుల పనితీరు, తదితర అంశాలను పరిశీలించి తగు సూచనలు చేస్తుందన్న మంత్రి కిషన్ రెడ్డి.. వాటిలో ఆచరణాత్మక సిఫారసులను అమలు చేసి ఉత్పత్తి ఖర్చు తగ్గించాలని పేర్కొన్నారు. వినియోగదారులు సింగరేణికి దూరం కాకుండా బొగ్గు ఉత్పత్తిలో నాణ్యతపై దృష్టి సారించాలని స్పష్టం చేశారు. సింగరేణి తరపున వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న సంస్థ సీఎండీ ఎన్.బలరామ్.. పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా సంస్థ ప్రగతి, భవిష్యత్ ప్రణాళికలను వివరించారు.

## అమెరికాకి మోకరిల్లే

# యుద్ధం ఆపారు..

### - దేశ ప్రజల గౌరవాన్ని అమెరికాకు తాకట్టు పెట్టారు - రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**హైద్రాబాద్, మే 29:** బుద్ధిమంతుడని సద్ది గట్టి బంపితే బొడ్రాయి కాడా బోర్లా బొక్కల పన్నాడన్నట్టు చందగా ప్రధాని నరేంద్రమోదీ తీరువుందాన్ని దేశ భద్రత విషయంలో రాజకీయాలకు తావులేదని సీఎం రేవంత్ రెడ్డి ప్రధాని పై ఫైర్ అయ్యారు . సైన్యం విజయవంతంగా ఆపరేషన్ సిందూర్ నిర్వహించిందని కొనియాడారు. ఏఐసీసీ ఆదేశం మేరకు మేడ్చల్‌లో నిర్వహించిన జైహింద్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.పహల్గాంలో ఉగ్రవాదులు అమాయకులను పొట్టనపెట్టుకున్నారని, సైన్యానికి మద్దతుగా జైహింద్ ర్యాలీలు నిర్వహించాలని ఏఐసీసీ ఆదేశించిందని, ఖర్గే, రాహుల్ ఆదేశాలతో జైహింద్ ర్యాలీ నిర్వహించామని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. పాకిస్థాన్‌కు గుణపాఠం చెప్పాలని మోదీకి మద్దతు తెలిపామని, 4 రోజుల యుద్ధం తర్వాత ఏం జరిగిందో తెలియదని, యుద్ధం ఆపేశారని అన్నారు. ట్రంప్ మీడియా ముందుకు వచ్చి యుద్ధం ఆపానని ప్రకటించారని గుర్తు చేశారు. యుద్ధం ఆపే విషయంలో అఖిలపక్షంతో ఎందుకు చర్చించలేదని ప్రశ్నించారు. గుండెల్లో ధైర్యం ఉన్న నాయకుడే యుద్ధాన్ని గెలిపిస్తాడని, గతంలో ఇందిరాగాంధీ చైనాను మోకాళ్లపై కూర్చోబెట్టారని అన్నారు. గాల్వాన్‌లో మన కర్నల్ సంతోష్‌ను చైనా పొట్టనపెట్టుకుంటే ఏమీ చేయలేకపోయామని, 1971లో అమెరికా అండతో పాకిస్థాన్ మనపై యుద్ధానికి వచ్చిందని, అమెరికా అధ్యక్షుడు యుద్ధం ఆపాలని ఇందిరను బెదిరించారని, ఆ బెదిరింపులకు లొంగలేదని తెలిపారు. ఉక్కు మహిళ ఇందిరాగాంధీ పాక్‌ను ఓడించి ఆ దేశాన్నే రెండు ముక్కలు చేశారని అన్నారు.యుద్ధంలో పాక్ సైన్యం 36 మందిని చంపితే కేంద్రం ఏం చేసిందని సీఎం ప్రశ్నించారు. ట్రంప్ బెదిరిస్తే మోదీ యుద్ధం ఆపేశారని ఆరోపించారు. మేము మోదీకి వీరతిలకం దిద్ది పంపితే ఆయన యుద్ధం మధ్యలో ఆపేశారని, ట్రంప్ బెదిరించినప్పుడు అఖిల పక్షాన్ని ఎందుకు పిలిచి మాట్లాడలేదని అడిగారు. యుద్ధ విరమణతో 140 కోట్ల ప్రజల ఆత్మగౌరవాన్ని ట్రంప్ కాళ్ల ముందు తాకట్టు పెట్టారని, పీవోకేని లాక్కోమన్నామని, బలూచిస్థాన్‌ను విడగొట్టమన్నామని అన్నారు. పాక్ నుంచి బలూచిస్థాన్‌ను విడగొట్టే ధైర్యం లేదని, యుద్ధంలో పాకిస్థాన్ ఎన్ని రఫేల్ విమానాలను కూల్చిందో లెక్క చెప్పాలని ప్రశ్నించారు. వేల కోట్ల కాంట్రాక్టులు కావాల్సిన వాళ్లకు ఇచ్చుకున్నారని అన్నారు. రఫేల్ యుద్ధ విమానాలు ఎందుకు నేలకూలాయో చెప్పాలని అన్నారు. సైనికుల ఆత్మస్థైర్యాన్ని బీజేపీ ప్రభుత్వం దెబ్బతీసిందని తెలిపారు.సైనికులకు అండగా నిలిచేందుకే జైహింద్ ర్యాలీ చేశామని అన్నారు. సొంత ఇల్లు లేని నాయకుడు రాహుల్‌గాంధీ అని, మోదీ కాలం చెల్లిన రూపాయి.. రద్దయిన వెయ్యి నోటు అని ఎద్దేవా చేశారు. రాహుల్ గాంధీ నాయకత్వం దేశానికి అవసరమని, రాహుల్ ప్రధానిగా ఉండి ఉంటే పాక్‌ను రెండు ముక్కలు చేసేవారని అన్నారు. రాహుల్ ప్రధానిగా ఉండి ఉంటే పీవోకేను లాక్కొనేవారని, మనమందరం కలిసి రాహుల్‌గాంధీని ప్రధానిని చేయాలని పిలుపునిచ్చారు. ప్రధాని మోదీ యుద్ధంలో దేశాన్ని గెలిపించరని, రాహుల్ ప్రధాని అయితేనే పాక్, చైనాను ఓడించగలమని అన్నారు.

# మా నాన్నతో విడదీసే కుట్రలు చేస్తున్నారు

### పార్టీ ని వదిలిపోయేది లేదు .... కొత్త పార్టీ పెట్టడం ఎందుకు

### అంతర్గతంగా ఇచ్చిన ఫీడ్ బ్యాక్ ఎలా లీకైంది

### దేశం బయట వుండి సోషల్ మీడియాలో కుట్రలు చేస్తున్నారు

### భాజపా లోకి బి ఆర్ ఎస్ పార్టీ ని విలీనం చేసే కుట్ర

**హైద్రాబాద్, మే 29:**
మా నాన్న గులాబీ నేత కేసీఆర్ తో తనను విడదీసే కుట్ర జరుగుతుందని బీఆర్ఎస్? పార్టీ, నాయకులపై కేసీఆర్? కుమార్తె, ఆ పార్టీ ఎమ్మెల్సీ కవిత తీవ్ర విమర్శలు చేశారు. తాను అంతర్గతంగా ఇచ్చిన ఫీడ్?బ్యాక్ ఎలా లీకైందని ప్రశ్నించారు. పార్టీ ని కట్టడి చేయమంటే పెయిడ్ సోషల్ మీడియాలో విమర్శిస్తున్నారని మండిపడ్డారు. ఈ మేరకు మీడియా చిట్?చాట్?లో సంచలన వ్యాఖ్యలు చేశారు.మమ్మల్ని విడదీసే కుట్ర భారీ స్థాయిలో జరుగుతోంది తనను, కేసీఆర్‌ను విడదీసే కుట్ర చేస్తునందెవరో అందరికి తెలుసనీ . తన తండ్రిని, తన కుటుంబాన్ని వదిలి ఎందుకు వెళ్తానని? ప్రశ్నించారు. తనను దూరం చేస్తే ఎవరికి లాభం జరుగుతుందో ఆలోచించుకోవాలన్నారు. తాను ఎవరి నాయకత్వం కింద పనిచేయనని, కేసీఆర్ మాత్రమే తన నాయకుడని చెప్పారు. దామోదర్ రావు, గండ్ర మోహన్‌రావును ఎవరు పంపారో తనకు తెలియదని, వాళ్లు ఎవరికి దగ్గరో తెలుసుకదా అన్ని అన్నారు. కొత్త పార్టీ ఎందుకు? ఉన్న పార్టీని బాగా చూసుకుంటే చాలన్న ఆమె, ఎంతోమంది నేతలు వస్తుంటారని, తనకు కేసీఆర్ మాత్రమే నాయకుడని, హీరో అని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ తన పార్టీ అని, పార్టీ కోసం గట్టిగా పోరాడతానన్నారు. కేసీఆర్ మళ్లీ సీఎం అవుతారు, అందులో ఎలాంటి అనుమానం లేదని ధీమా వ్యక్తం చేశారు.

#### భాజపా లోకి బిఆర్ఎస్ విలీనం కుట్ర

"గంపగుత్తగా బీఆర్ఎస్‌ను బీజేపీకి అప్పగించాలన్న ప్రయత్నం జరుగుతోంది. జైలులో ఉన్నప్పుడే ప్రతిపాదన వస్తే నేను వ్యతిరేకించాను. బీజేపీలో బీఆర్ఎస్ విలీనం కాకుండా స్వతంత్రంగా ఉండాలన్నదే నా అభిమతం. నన్ను పార్టీ నుంచి బయటకు ఎవరు పంపుతారు? అంత సీన్ లేదు. లీకు వీరులను ఎండగట్టమంటే గ్రీకు వీరుల్లా నాపై ప్రతాపం చూపుతున్నారు. కాంగ్రెస్, బీజేపీపై మాట్లాడాలి కానీ, నాపై దాడి చేస్తే ఎలా?. కాంగ్రెస్‌తో నేను మాట్లాడాను అన్నది శుద్ధ అబద్ధం. బీఆర్ఎస్‌లో కేసీఆర్ మాత్రమే నాకు నాయకుడు. కేసీఆర్ నాయకత్వంలోనే పని చేస్తాను. వర్కింగ్ ప్రెసిడెంట్‌కు ఇవ్వాల్సిన ప్రొటోకాల్, గౌరవం ఉంటుందన్నారు ."

#### దుష్ప్రచారం చేస్తున్నా స్పందన లేదు....

తనపై దుష్ప్రచారం చేస్తున్నా, పార్టీ స్పందించలేదని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. దేశం వెలుపల ఐటీ సెల్‌లు పెట్టి, తనపై పోరాడుతామంటే ఎలా? అని ప్రశ్నించారు. దొంగల్ని పట్టుకోమంటే చేతగాక తనపై ప్రతాపం చూపితే ఎలా? అని అడిగారు. కేసీఆర్‌కు నోటీసులు ఇస్తే, కేవలం ఎక్స్‌లో పెట్టి వదిలేస్తారా అన్న ఆమె, పార్టీ తమదని ప్రతి ఒక్కరూ పోరాడితేనే ఫలితం ఉంటుందన్నారు. కేసీఆర్ ఎలాంటి తప్పు చేయలేదని, ఆయన కింద ఉన్న వారు ఆలోచించుకోవాలని సూచించారు.నా మీద పడి ఏడిస్తే ఎలా? : 'నేను అంతర్గతంగా ఇచ్చిన ఫీడ్‌బ్యాక్



ఎలా లీక్ అయ్యింది? కట్టడి చేయమంటే పెయిడ్ సోషల్ మీడియాలో విమర్శిస్తున్నారు. ఇంటి ఆడబిడ్డ గురించి ఎలా పడితే అలా మాట్లాడిస్తే అది మర్యాదేనా?. లిక్కర్ కేసు వచ్చినప్పుడు రాజీనామా చేస్తా అంటే కేసీఆర్ వద్దని వారించారు. ఎంపీగా పోటీచేస్తే పార్టీ నేతలే కుట్ర పూరితంగా ఓడించారు. అదే జిల్లాలో ప్రొటోకాల్ ఉండాలని కేసీఆర్ ఎమ్మెల్సీ ఇచ్చారు. నేను పదవుల కోసం ఏనాడూ పాకులాడలేదు. కడుపులో బిడ్డను పెట్టుకొని ఉద్యమంలో సైనికురాలిలా పని చేశాను. నన్ను విమర్శిస్తున్న నేతలు కేసీఆర్ నీడన తప్ప చేసిన కార్యక్రమాలు ఏమున్నాయి.' అని కవిత అన్నారు.

### పెద్ద ప్యాకేజీ దొరికితే మా నేతలు

# బిఆర్ఎస్‌లోకి వెళ్తారు

### భాజపా ఎమ్మెల్యే రాజా సింగ్ సంచల వాఖ్యలు



**హైద్రాబాద్, మే 29:**
బీజేపీ గోషామహాల్ ఎమ్మెల్యే రాజాసింగ్ సొంత పార్టీపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆఫ్ ద రికార్డులో ఎమ్మెల్సీ కవిత మాట్లాడింది నిజమేనని తాను నమ్ముతున్నానని అన్నారు. పెద్ద ప్యాకేజీ దొరికితే తమ పార్టీ పెద్ద నేతలు కూడా బీఆర్ఎస్?తో కలిసిపోతారని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో ఏ బీజేపీ అభ్యర్థి ఎక్కడి నుంచి నిలబడాలనేది వాళ్లే నిర్ణయిస్తారని అన్నారు.నోరు మూసుకొని కూర్చుంటున్నారు గతంలో ఇదే జరిగిందని అందుకే బీజేపీ నష్టపోయిందని వ్యాఖ్యానించారు. తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఎప్పుడో రావాలని, ఇప్పటివరకు ఎందుకు బీజేపీ అధికారం లోకి రాలేదో ఒకసారి ఆలోచన చేయాలన్నారు. ప్రతి ఎన్నికల్లోనూ తమ నేతలు కుమ్మక్కైపోయారని విమర్శించారు. అందువల్లే బీజేపీకి తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. ప్రతి ఒక్క బీజేపీ కార్యకర్త, నాయకుడికి ఈ విషయం తెలుసు కానీ ఎవరూ చెబుతే వాళ్లు సస్పెండ్ అయిపోతారన్నారు. అందుకోసం కార్యకర్తలు గానీ నాయకులు గానీ పాపం నోరు మూసుకొని కూర్చుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఎమ్మెల్సీ కవిత లేఖ, ఈటల రాజేందర్‌కు నోటీసులపై ఎవ్వరూ నోరు జారొద్దని కిషన్ రెడ్డి హెచ్చరించిన మరుసటి రోజే రాజాసింగ్ కవితపై సంచలన వ్యాఖ్యలు చేశారు. దీంతో పార్టీ శ్రేణులతో పాటు రాజకీయ వర్గాల్లో రాజాసింగ్ వ్యాఖ్యలపై తీవ్ర చర్చ నడుస్తోంది.

## దయ్యాలను పోషించింది కేసీఆరే కదా..?

### పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

**కామారెడ్డి, మే 29:** కేసీఆర్ చుట్టూ కొన్ని దయ్యాలున్నాయని ఎమ్మెల్సీ కవిత అన్నారని.. ఆ దయ్యాలను పెంచి, పోషించింది కేసీఆరే కదా..? అని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రశ్నించారు. గురువారం కామారెడ్డిలో జరిగిన నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. పదేళ్ల పాలనలో కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని విమర్శించారు. 21 మంది ముఖ్యమంత్రులు, రూ.65 వేల కోట్ల మేర అప్పు చేసి, ప్రజలకు అనేక సౌకర్యాలను సమకూరిస్తే.. కేసీఆర్ ఒక్కరే దాదాపు రూ.లక్ష కోట్ల వరకు అప్పులు చేసి, ప్రజల మీద మోయలేని భారం మోపారని దుయ్యబట్టారు.

# సొంత పార్టీ వాళ్లే ఎంపీగా ఓడించారు

**నాకు కేసీఆర్ మాత్రమే నాయకుడు: కవిత సంచలన వ్యాఖ్యలు - కేసీఆర్‌కు నోటీసులిచ్చినా నేతలు స్పందించలేదని ఆవేదన**

**పార్టీలో కోవర్టులున్నారని, తన ఫీడ్‌బ్యాక్ లీక్ చేశారని ఆరోపణ - సోషల్ మీడియాలో తనపై దుష్ప్రచారం చేయిస్తున్నారని విమర్శ**

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సొంత పార్టీ నేతల తీరుపై సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్టీలో తనకు వ్యతిరేకంగా కుట్రలు జరుగుతున్నాయని ఆరోపిస్తూనే, తన తండ్రి, పార్టీ అధినేత కేసీఆర్‌పై పూర్తి విధేయతను ప్రకటించారు. పార్టీ అంతర్గత వ్యవహారాలు, తనకు ఎదురైన అనుభవాలపై ఆమె చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.నా ఫీడ్‌బ్యాక్‌ను లీక్ చేశారుపార్టీలోని కొందరు నేతల ప్రవర్తనపై కవిత తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. "కేసీఆర్‌కు నోటీసులు ఇస్తే కూడా నాయకులెవరూ స్పందించకపోతే ఎలా?" అని ఆమె ప్రశ్నించారు. పార్టీలో కొందరు కోవర్టులు ఉన్నారని, వారు తనకు నీతులు చెబుతున్నారని ఆరోపించారు. "నా మీద పడి ఏడిస్తే ఎలా?" అంటూ తన ఆవేదన వ్యక్తం చేశారు. తాను అంతర్గతంగా ఇచ్చిన ఫీడ్‌బ్యాక్‌ను ఉద్దేశపూర్వకంగా లీక్ చేశారని, దాన్ని అరికట్టమని కోరితే, పెయిడ్ సోషల్ మీడియా ద్వారా తనపైనే విమర్శలు చేయిస్తున్నారని కవిత మండిపడ్డారు. "ఇంటి ఆడబిడ్డ గురించి ఎలా పడితే అలా మాట్లాడిస్తే అది మర్యాదేనా?" అని ఆమె నిలదీశారు.

**కుట్రపూరితంగా నన్ను ఓడించారు**

గతంలో జరిగిన కొన్ని కీలక పరిణామాలను కూడా కవిత ప్రస్తావించారు. లిక్కర్ కేసు వ్యవహారం తెరపైకి వచ్చినప్పుడు తాను పదవికి రాజీనామా చేస్తానని చెప్పగా, కేసీఆర్ వద్దని వారించారని తెలిపారు. అంతేకాకుండా, తాను ఎంపీగా పోటీ చేసిన సమయంలో పార్టీలోనే కొందరు కుట్రపూరితంగా తనను ఓడించారని సంచలన ఆరోపణ చేశారు. కేసీఆర్ నాయకత్వంపై తనకు పూర్తి నమ్మకం ఉందని కవిత స్పష్టం చేశారు. "కేసీఆర్ మాత్రమే నాకు నాయకుడు" అని ఆమె దృఢంగా ప్రకటించారు.

**బీజేపీలో కలపాలని చూస్తున్నారు**

బీఆర్ఎస్‌ను బీజేపీలో కలపాలని కొంతమంది చూస్తున్నారని కవిత ఆరోపించారు. బీజేపీలో విలీనం చేయవద్దని తాను జైల్లో ఉన్నప్పుడే చెప్పానని ఆమె తెలిపారు. తన లేఖను ఎవరు బయటపెట్టారో చెప్పమంటే తనపై దాడి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# గద్దర్ అవార్డులను ప్రకటించిన జయసుధ, దిల్ రాజు ఉత్తమ నటుడు అల్లు అర్జున్!

**- తెలంగాణలో 'గద్దర్ ఫిల్మ్ అవార్డుల'ను ప్రకటించిన ప్రభుత్వం - 14 సంవత్సరాల సుదీర్ఘ విరామం తర్వాత మళ్లీ సినీ పురస్కారాలు**

**- జ్యూరీ ఛైర్‌పర్సన్ జయసుధ, ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు వివరాల వెల్లడి - 2024 ఉత్తమ చిత్రంగా 'కల్కి 2898 ఏడీ' ఎంపిక**

**- పుష్ప 2' చిత్రానికిగానూ అల్లు అర్జున్‌కు ఉత్తమ నటుడి పురస్కారం - ఎన్టీఆర్, రఘుపతి వెంకయ్య వంటి ప్రముఖుల పేర్లతో ప్రత్యేక అవార్డులు**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అందించనున్న 'గద్దర్ ఫిల్మ్ అవార్డుల'ను జ్యూరీ ఛైర్‌పర్సన్, ప్రముఖ నటి జయసుధ ప్రకటించారు. గురువారం ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజుతో కలిసి ఆమె మీడియా సమావేశంలో ఈ వివరాలను వెల్లడించారు. సుమారు 14 సంవత్సరాల విరామం అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ఈ సినిమా పురస్కారాలను ప్రకటించడం గమనార్హం. ప్రజా వాగ్గేయకారుడు గద్దర్ స్మారకార్థం ఈ అవార్డులకు ఆయన పేరు పెట్టారు.ఈ అవార్డుల కోసం మొత్తం 1248 నామినేషన్లు వచ్చినట్లు జయసుధ తెలిపారు. వీటిని జ్యూరీ సభ్యులు క్షుణ్ణంగా పరిశీలించి విజేతలను ఎంపిక చేశారని వివరించారు. 2014 జూన్ నుండి 2023 డిసెంబర్ 31 వరకు విడుదలైన చిత్రాలకు సంబంధించి, ప్రతి ఏడాదీ ఒక ఉత్తమ చిత్రానికి అవార్డు ప్రకటిస్తున్నారు. అలాగే, 2014 నుండి 2023 మధ్య సెన్సార్ పూర్తి చేసుకున్న చిత్రాలను ఇతర కేటగిరీల కింద పరిగణనలోకి తీసుకున్నారు. ఇక 2024 సంవత్సరానికి సంబంధించి అన్ని విభాగాల్లోనూ అవార్డులను ప్రకటించారు. ఈ పురస్కారాల్లో తెలుగు చిత్రాలతో పాటు ఉర్దూ సినిమాలకు కూడా ప్రాధాన్యత కల్పించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఉత్తమ దర్శకుడు, ఉత్తమ నటీనటులతో పాటు మొత్తం 21 మందికి వ్యక్తిగత, స్పెషల్ జ్యూరీ అవార్డులను అందించనున్నారు. వీటితో పాటు తెలుగు సినిమాకు సేవలందించిన లెజెండ్స్ గౌరవార్థం ఎన్టీఆర్, పైడి జయరాజ్, బీఎన్ రెడ్డి, నాగిరెడ్డి-చక్రపాణి, కాంతారావు, రఘుపతి వెంకయ్య వంటి వారి పేర్లతో ప్రత్యేక పురస్కారాలను కూడా ఏర్పాటు చేసినట్లు జయసుధ, దిల్ రాజు వెల్లడించారు. ఈ అవార్డుల ప్రదానోత్సవ తేదీని త్వరలోనే ప్రకటిస్తామని నిర్వాహకులు తెలిపారు.

**2024 సంవత్సరానికి ప్రకటించిన కొన్ని ప్రధాన అవార్డులు:**

మొదటి ఉత్తమ చిత్రం: కల్కి 2898 ఏడీరెండో ఉత్తమ చిత్రం: పొట్టేల్మూడో ఉత్తమ చిత్రం: లక్కీ భాస్కర్ఉత్తమ నటుడు: అల్లు అర్జున్ (పుష్ప 2)ఉత్తమ నటి: నివేతా థామస్ (35 ఇది చిన్న కథ కాదు)ఉత్తమ దర్శకుడు: నాగ్ అశ్విన్ (కల్కి)ఉత్తమ సహాయ నటుడు: ఎస్.జె. సూర్య (సరిపోదా శనివారం)ఉత్తమ సహాయ నటి: శరణ్య ప్రదీప్ (అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్)ఉత్తమ సంగీత దర్శకుడు: బీమ్స్ (రజాకార్)ఉత్తమ నేపథ్య గాయకుడు: సిద్ శ్రీరామ్ (ఊరి పేరు భైరవకోన %-% 'నిజమే నే చెబుతున్నా' పాటకు)ఉత్తమ నేపథ్య గాయని: శ్రేయ ఘోషల్ (పుష్ప 2 %-% 'సూసేకి అగ్గిరవ్వ కళ్లెత్తితే' పాటకు)ఉత్తమ హాస్య నటులు: సత్య, వెన్నెల కిషోర్ (మత్తు వదలరా 2)ఉత్తమ బాల నటులు: మాస్టర్ అరుణ్ దేవ్ (35 ఇది చిన్న కథ కాదు), బేబీ హారికఉత్తమ కథా రచయిత: చంద్రబోస్ (రాజూ యాదవ్)ఉత్తమ సినిమాటోగ్రాఫర్: విశ్వనాథ్ రెడ్డి (గామి).

## ఎస్సీ గురుకులాల సెక్రటరీ అలుగు వర్షిని బాధ్యత రహితమైన

# మాటల పట్ల వెంటనే క్షమాపణ చెప్పాలి

**పేద విద్యార్థుల పట్ల వివక్షత పూరితంగా మాట్లాడినటువంటి అలుగు హర్షినిని విధుల నుండి తొలగించాలి**

**ప్రగతిశీల మహిళా సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వై గీత**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి మే 29 తెలుగు వెలుగు :** ఎస్సీ గురుకులల సెక్రటరీ అలుగు వర్షిని బాధ్యత రహీమైనా మాటల పట్ల వెంటనే క్షమాపణ చెప్పాలి అని సందర్భంగా వై గీత మాట్లాడుతూ గురుకుల విద్యాసంస్థల సెక్రటరీ ఆఫీసర్ అలుగు హర్షిని ప్రిన్సిపల్ సమావేశంలో విద్యార్థుల విద్యార్థుల చేత టాయిలెట్లు కడిగిస్తే తప్పు లేదని అనడం అత్యంత వివాదాస్పదమైన వివక్షతతో కూడిన విషయం సెక్రెటరీ అలుగు హర్షిని కి చిత్తశుద్ధి ఉంటే తన కార్యాలయాన్ని తనే శుభ్రం చేసుకొని తన కార్యాలయంలోని టాయిలెట్స్ అన్నింటిని శుభ్రం చేసి చూపించాలి పేద విద్యార్థులకు అత్యంత నాణ్యమైన విద్య ఆరోగ్యకరమైన బోధన పరిశుభ్రమైన పరిశ్రమను కల్పించే లక్ష్యంతో ఏర్పర్చిన గురుకుల



పాఠశాలలో అన్ని రకాల సౌకర్యాలను ఏర్పాటు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేయాల్సింది పోయి విద్యార్థులతో మరుగుదొడ్ల శుభ్రం చేయించకపోవడం మా బాధ్యత రాహిత్యం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి బయో టాయిలెట్లను ఏర్పాటు చేయాలి కేటాయించిన నిధులను సక్రమంగా వినియోగించి పరిశుభ్రమైన పరిసరాలను అత్యంత విలువైన భావి భారతమైన పౌరులను తయారుచేసే గురుకులాల మీద ఖర్చు చేసే ప్రతి రూపాయి దేశాభివృద్ధిలో భాగమేనని గ్రహించాలి నిరుపేద విద్యార్థుల విద్య అభివృద్ధి పైన శ్రద్ధ పెట్టాల్సింది పోయి కక్షపూరితంగా వివక్షపూరితమైనటువంటి మాటలు మాట్లాడడం బాధ్యతరహితమైనటువంటి మాటలను బేసరత్తుగా వెనక్కి తీసుకోవాలి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పి ఎస్సీ గురుకులాల సెక్రెటరీ అలుగు హర్షిని తన విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేశారు.

# క్రీడలకు సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ ప్రోత్సాహం

**తెలంగాణ రోయింగ్ అసోసియేషన్ అధ్యక్షులు ఏపి మిథున్ రెడ్డి**



హైదరాబాద్ హుస్సేన్ సాగర్ లేక్ లో ప్రారంభమైన నేషనల్ రోయింగ్ పోటీలు మంత్రి కొండా సురేఖ మరియు ఢిల్లీ అధికార ప్రతినిధి (క్రీడల సలహాదారు) తెలంగాణ రాష్ట్ర ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు ఏపి జితేందర్ రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి హాజరు క్రీడలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎనలేని ప్రోత్సాహం అందిస్తున్నారని తెలంగాణ రోయింగ్ అసోసియేషన్ అధ్యక్షులు ఏపి మిథున్ రెడ్డిపేర్కొన్నారు. హైదరాబాద్ లో 26వ సబ్ జూనియర్ జాతీయ రోయింగ్ ఛాంపియన్షిప్ పోటీలు ఘనంగా ప్రారంభం అయ్యాయి. ఈ కార్యక్రమానికి అటవీ, పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ మరియు ఢిల్లీ అధికార ప్రతినిధి (క్రీడల సలహాదారు) తెలంగాణ రాష్ట్ర ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు ఏపి జితేందర్ రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, తెలంగాణ రోయింగ్ అసోసియేషన్ అధ్యక్షులు ఏపి మిథున్ రెడ్డి, వీసీయండి సోనిబాల దేవి, వైస్ ప్రెసిడెంట్, ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ రాజీలక్ష్మి సింగ్ మరియు అసోసియేషన్ సభ్యులు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ అంతర్జాతీయ పోటీలకు హైదరాబాద్ ఆతిథ్యం క్రీడల పట్ల సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ ప్రోత్సాహం అందిస్తుందని పేర్కొన్నారు, అండర్ 13,అండర్ 15 బాయ్స్ అండ్ గర్ల్స్ విభాగాల్లో పోటీలలో 25 రాష్ట్రాలకు చెందిన 350 మంది రోయర్లు పాల్గొన్న టు అధ్యక్షులు రెడ్డి తెలిపారు..

## అహల్యబాయి జయంతి ఏర్పాట్లు పరిశీలించిన "నల్లమిల్లి"





తెలుగు - వెలుగు,తూ.గో. జిల్లా బ్యూరో (అనపర్తి, రాజమహేంద్రవరం) రాజమాత అహల్యబాయి త్రిశత జయంతి ఉత్సవ సన్నాహక సమావేశంలో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పాల్గొని చర్చించారు. గురువారం తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరం బిజెపి కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే నల్లమిల్లి పాల్గొని మే 31 న పవిత్ర మూర్తి అహల్యబాయి 300 వ జయంతి నిర్వహించే మంజీరా ఫంక్షన్ హాల్ లో ఏర్పాట్లు పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి అధ్యక్షులు పిక్కి నాగేంద్ర, పార్టీ ఇతర నేతలు పాల్గొన్నారు.


## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**ట్రిపుల్ ఐటీ కొత్త క్యాంపస్?ను మహబూబ్?నగర్?లో ఏర్పాటు చేసిన నేపథ్యంలో. పలువురు ఎమ్మెల్యేల కృతజ్ఞతలు**



బాసర రాజీవ్?గాంధీ యూనివర్సిటీ ఆఫ్? నాలెడ్జ్? టెక్నాలజీస్? ట్రిపుల్ ఐటీ కొత్త క్యాంపస్?ను మహబూబ్?నగర్?లో ఏర్పాటు చేసిన నేపథ్యంలో ఉమ్మడి పాలమూరు జిల్లాకు చెందిన శాసనసభ్యులు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిని కలిసి ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్, షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఉమ్మడి మహబూబ్?నగర్ శాసనసభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి, నారాయణ పేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికా రెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి, జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు..

## విజయలక్ష్మి అలియాస్ భూమికకు వేముల్నర్వ గ్రామంలో కుటుంబ సభ్యుల ఘన నివాళి



ఈ నెల 21 నా ఛాతీష్గడ్ నారాయణపూర్ లో జరిగిన ఎన్కౌంటర్ లో కేశంపేట మండలం వేణుల్నర్వ గ్రామానికి చెందిన విజయలక్ష్మి అలియాస్ భూమిక మృతిచెందిన విషయం తెలిసిందే. ఆమె మృతదేహాన్ని తీసుకురావటానికి కుటుంబ సభ్యుల చేసిన ప్రయత్నాలు కూడా చూసాము. ఆఖరికి పోలీసులు ఆ శవాన్ని ఇవ్వకుండా వాళ్ళే అంత్యక్రియలు చేసి మానవత్వాన్ని మంటగలిపిన ఘటన కూడా చూసాము. వీటిని వ్యతిరేకిస్తూ షాద్ నగర్ లో ప్రజాసంఘాల నిరసనలు కూడా జరిగాయి.. విజయలక్ష్మి అలియాస్ భూమిక శవాన్ని తీసుకురాలేక కనీసం ఆఖరి చూపు కూడా చూసుకోకుండా బాదాప్త హృదయాలతో తిరిగి వచ్చిన కుటుంబ సభ్యులు, బంధువులు ఈరోజు ఆమె చిత్ర పటానికి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువ నాయకులు ప్రేమ్ కుమార్ గౌడ్, నరేందర్ గౌడ్, నర్సింలు గౌడ్, వన్నాడ శివ గౌడ్ , సాయి కిరణ్ గౌడ్ బంధు మిత్రులు పాల్గొన్నారు.

## వీరన్నపేట గ్రామంలో బీఆర్ఎస్ కార్యకర్త తండ్రి మృతి



మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్జిల్లేడు చౌదరిగూడ మండలం వీరన్నపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త ఎరుకలి శ్రీకాంత్ తండ్రి రాములు అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ వెంటనే వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి, స్థానిక కార్యకర్తల ద్వారా మృతుడి ఆర్థిక సహాయం అందజేశారు. కార్యకర్తలకు ఎల్లప్పుడూ బీఆర్ఎస్ పార్టీ మరియు తాను అండగా ఉంటానని భరోసానిచ్చారు..

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
శుక్రవారం 30-5-2025



# మా పాలిట భగీరధుడు ఎమ్మెల్యే "శంకరుడు"

**సీఎస్కే గ్రీన్ విలాస్ అసోసియేషన్ అధ్యక్షులు అప్పిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి - సీఎస్కే విల్లాస్ కాలనీకి భగీరథ పైప్లైన్ పనులు ప్రారంభం**

**భగీరథ పైప్లైన్ పనులు ప్రారంభించడంతో స్థానికుల ఆనందం - భగీరథ పైప్లైన్ పనులకు అసోసియేషన్ ప్రత్యేక పూజలు**

**హాజరైన కాంగ్రెస్ మైనార్టీ నేత జమ్రుత్ ఖాన్, మాజీ కౌన్సిలర్ శ్రావణి**



కలిసొచ్చినవాడు జీవితంలో కాస్త తొందరగా స్థిరపడతాడు. కష్టపడినవాడు కొంచెం ఆలస్యంగా స్థిరపడతాడు. ఆవుకు గడ్డి దొరికినంత తేలికగా పులికి జింక దొరకదు' ఒక నానుడి వాడుకలో ఉంది.. నిజమే కొందరికి అదృష్టం కలిసొస్తుంది. కొందరు కష్టపడితే కాని కలిసి రాదు.. ఎన్నో ఏళ్లుగా మిషన్ భగీరథ నీటి కోసం అనేక కష్టాలు పడుతున్న సీఎస్కే గ్రీన్ విల్లాస్ కాలనీవాసులకు ఇప్పుడు నీటి కష్టాలు తీరనున్నాయి. స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో చొరవతో గ్రీన్ విల్లాస్ కు ఇప్పుడు మిషన్ భగీరథ పైప్లైన్ పనులు ప్రారంభం అయ్యాయి. స్థానిక కాంగ్రెస్ నేత జమ్రుద్ ఖాన్, మాజీ కౌన్సిలర్ శ్రావణి ఆధ్వర్యంలో సీఎస్కే గ్రీన్ విల్లాస్ అసోసియేషన్ అధ్యక్షుడు అప్పిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సోమశేఖర్ తదితర సభ్యులు మిషన్ భగీరథ పైప్ లైన్ పనులకు గురువారం ఘనంగా పూజలు నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో విల్లాస్ కాలనీకి నీళ్లు అందించడానికి ప్రయత్నాలు మొదలయ్యాయి.

**అపర భగీరథుడు మా "శంకరుడు"**

ఆనాడు భగీరథుడు శంకరుడి జటాజూటంలో నుండి గంగను భూలోకానికి తీసుకు వస్తే ఈనాడు మా ఎమ్మెల్యే శంకర్ కృషితో సీఎస్కే గ్రీన్ విల్లాస్ కాలనీకి మిషన్ భగీరథ నీళ్లు తెచ్చేందుకు ఉపకరించిందని సీఎస్కే గ్రీన్ విల్లాస్ అధ్యక్షులు అప్పిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జమృత్ ఖాన్, మాజీ కౌన్సిలర్ శ్రావణి తదితర అసోసియేషన్ సభ్యులు పేర్కొన్నారు. సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ ఆనందం వ్యక్తం చేశారు. గత బిఆర్ఎస్ పాలనలో అనేక సందర్భాల్లో తమ సమస్య చెప్పినప్పటికీ ఎవరూ పట్టించుకోలేదని తమ వైపు కన్నెత్తి కూడా చూడలేదని ఎమ్మెల్యేగా శంకర్ వచ్చాక తమ సమస్యలను తీర్చాలని తమ పాలిట అపర భగీరథుడు శంకరుడిలా మారాడని వారు కొనియాడారు. ఎమ్మెల్యే శంకర్ అదేవిధంగా ప్రభుత్వానికి సీఎస్కే గ్రీన్ విల్లాస్ అసోసియేషన్ తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ సాదత్ఎలక్షన్ చైర్మన్ శివరాం, కమిటీ సభ్యులు సుధాకర్ రెడ్డి రమేష్ బ్రహ్మారెడ్డి షాకీబ్, బాలు రాజా ప్రభాకర్ రెడ్డి అర్భత్ వహీబ్ మూర్తి సత్యనారాయణ రెడ్డి శ్రీనివాసరావు శీను నవాజ్ ఇఫ్తికార్ చలమారెడ్డి రాధాకృష్ణ రవివర్మ సికందర్ జావిద్ శేఖర్ సుధీర్ రెడ్డి శ్రీరామ్ మూర్తి సింగ్ వరప్రసాద్ రమేష్ బాబు బాబన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారులకు ప్రభుత్వం తగిన ప్రాధాన్యత

**షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"**

**ఎమ్మెల్యేకు వినతిపత్రం సమర్పించిన ఉద్యమకారుల సంక్షేమ సంఘం చైర్మన్ పి. వెంకట్రాం రెడ్డి**

**అమరవీరుల స్థూపం, తెలంగాణ తల్లి విగ్రహం, ఉద్యమకారులకు 250 గజాల స్థలం పై సానుకూల స్పందన**

**మిగతా డిమాండ్లపై ప్రభుత్వంతో చర్చిస్తానని హామీ - ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపిన తెలంగాణ ఉద్యమకారులు**

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం అహర్నిశ లు పోరాడి సాధించుకున్న ఉద్యమకారుల విషయంలో ప్రభుత్వం తగిన ప్రాధాన్యత ఇస్తుందని ఇందులో ఎలాంటి సందేహం అవసరం లేదని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం తాలూకా చైర్మన్ పి వెంకట్రాంరెడ్డి తదితర నాయకులు ప్రత్యేకంగా కలుసుకున్నారు. ఆయా సమస్యలకు సంబంధించిన డిమాండ్లను వినతిపత్ర రూపంలో సమర్పించారు. ఉద్యమకారుల డిమాండ్లను వెంకటరామిరెడ్డి వివరిస్తూ.. నియోజక వర్గ కేంద్రంలో అమరవీరుల స్థూపం, తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయాలి. ఉద్యమ కారుల అందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలి. ఉద్యమ కారుల కుటుంబాలకి 10 లక్షల ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించాలి. ఉద్యమ కారుల కొరకు రాష్ట్ర స్థాయిలో కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి. ఉద్యమకారులకు గౌరవ వేతనం ఇవ్వాలి. ప్రస్తుత కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని వినతి పత్రం ద్వారా చైర్మన్ వెంకటరామిరెడ్డి కోరారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే శంకర్ అమరవీరుల స్థూపం తెలంగాణ తల్లి విగ్రహం



ఉద్యమకారులకు 20050 గజాల స్థలం పై సానుకూలంగా స్పందించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారులు వెంకట్రాం రెడ్డి, ఏ శ్రీనివాస్ రెడ్డి, మల్లేష్ గౌడ్, బాలు నాయక్, జాంగారి రవి, రవి కుమార్ గౌడ్, జాంగారి నర్సింహులు, అదెల్ల రాజు,మేకల వెంకటేష్, సుధాకర్, న్యాయవాది వాహేద్ ఘోరీ,విఠల్, రవుఫ్, సింగపగ శివ కుమార్, కాకునుర్ శివ రాములు, మహేందర్, ప్రసాద్, సురేష్, రజకమల్లేష్, తిగపుర్ సాయిలు, మెటే శ్రీనివాసులు, ఎల్లోజీ తదితరులు పాల్గొన్నారు..

# సీఎస్కే విల్లాస్ అభివృద్ధికి కృషి

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ - ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు..**

**సీఎస్కే గ్రీన్ విల్లాస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మానం**



ఎమ్మెల్యే శంకర్ ను సన్మానించిన కాంగ్రెస్ నేత జమృత్ ఖాన్, అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి తదితరులు

సీఎస్కే మిషన్ భగీరథ పనులు ప్రారంభిస్తుండడంతో ఆనందం షాద్ నగర్ పట్టణంలోని పదో వార్డులో గల సీఎస్కే గ్రీన్ విల్లాస్ కాలనీలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో మిషన్ భగీరథ పైప్ లైన్ పనులు నేడు ప్రారంభిస్తుండడంతో స్థానిక ఎమ్మెల్యే వీళ్లపల్లి శంకర్ ను సీఎస్కే గ్రీన్ విల్లాస్ అసోసియేషన్ అధ్యక్షులు అప్పిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక సీనియర్ నేత జమ్రుద్ ఖాన్ సారద్యంలో పలువురు కాలనీవాసులు పెద్ద ఎత్తున ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు. గురువారం ఎమ్మెల్యే స్వగృహంలో ఆయనను కలుసుకొని శాలువాలతో సన్మానించారు. ఎంతోకాలంగా మిషన్ భగీరథ పనులు చేపట్టడానికి పెద్ద ఎత్తున డిమాండ్ ఉండడంతో ఎమ్మెల్యే శంకర్ చొరవ సహకారం వల్ల ఆ సమస్య తీరుతుందని జమ్రుద్ ఖాన్, అసోసియేషన్ అధ్యక్షుడు అప్పిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తదితర కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీఎస్కే విల్లాస్ అభివృద్ధి కోసం ప్రభుత్వం సహకారం పూర్తిగా ఉంటుందని అనేక అభివృద్ధి కార్యక్రమాలు దశలవారీగా చేపట్టబోతున్నట్లు ఎమ్మెల్యే శంకర్ స్పష్టం చేశారు. సీఎస్కే కాలనీలో అందరూ కలిసిమెలిసి ఐక్యంగా అభివృద్ధిని సాధించాలని ఎమ్మెల్యే గారికి సూచించారు. కాలనీలో నూతన అసోసియేషన్ ఏర్పాటు చేసి అందరికీ అభివృద్ధి అందే విధంగా కృషి చేస్తున్నందుకు నూతన అసోసియేషన్ సభ్యులకు ఎమ్మెల్యే అభినందించారు. అదేవిధంగా ఈ ఆదివారం అసోసియేషన్ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యేలు ప్రత్యేకంగా అధ్యక్షులు అప్పిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తదితర కమిటీ సభ్యులు ఆహ్వానించారు. ఈ సందర్భంగా జమ్రుత్ ఖాన్ మాట్లాడుతూ.. కాలనీ అభివృద్ధి కోసం ప్రత్యేక శ్రద్ధ చొరవ చూపుతున్న ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా అసోసియేషన్ అధ్యక్షులు అప్పిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. సీఎస్కే విల్లాస్ కాలనీ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే చూపుతున్న చొరవ ఎంతో గొప్పదని కాలనీకి ఎమ్మెల్యే శంకర్ రాకతో ఎంతో వైభవం చేకూరుతుందని భవిష్యత్తులో మరింత అభివృద్ధి సాధిస్తుందన్న నమ్మకం కలిగిందని అప్పిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సోమశేఖర్ కోశాధికారి సాదత్, ఎలక్షన్ చైర్మన్ శివరం కమిటీ సభ్యులు రసూల్ రమేష్ సాయిబాబు సుధాకర్ రెడ్డి బ్రహ్మారెడ్డి షాకీబ్ బాలు రాజా ప్రభాకర్ రెడ్డి వహీద్ మూర్తి సత్యనారాయణ రెడ్డి శ్రీనివాస్ రావు నవాజ్ ఇఫ్తికార్ చల్మారెడ్డి రాధాకృష్ణ రవి వర్మ సికిందర్ జావిద్ శేఖర్ సుధీర్ రెడ్డి శ్రీరామ్ మూర్తి సింగ్ వరప్రసాద్ రమేష్ బాబు బాబన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## సిటీ కేబుల్ రాకేష్ని పరామర్శించిన బీఆర్ఎస్ యువనాయకులు మురళీకృష్ణ యాదవ్



అనారోగ్యంతో మరణించిన షాద్ నగర్ సిటీ కేబుల్ రాకేష్ తండ్రి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన బీఆర్ఎస్ యువ నాయకులు వై. మురళీకృష్ణ యాదవ్. అనంతరం రాకేష్ ని ఓదార్చి, ఈ క్లిష్ట సమయాల్లో మనో ధైర్యంతో ఉండాలని కోరారు..

## జై హింద్ యాత్రలో పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్




ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టిపిసిసి చీఫ్ మహేష్ గౌడ్, మంత్రులు, నటి ఎమ్మెల్సీ విజయశాంతి తదితరుల హాజరు పాకిస్థాన్ పై వీరోచిత పోరాటం చేసి విజయం సాధించిన సైనికులకు అభినందనలు తెలుపుతూ ఎఐసిసి పిలుపు మేరకు టిపిసిసి ఆధ్వర్యంలో నేడు హైద్రాబాద్ లోని మియాపూర్ బాచుపల్లి లోని కేజిఎఫ్ కన్వెషన్లో జరిగిన జై హింద్ కార్యక్రమనికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ఏఐసిసి ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ మంత్రులు, సహచర ఎమ్మెల్యే లతో కలసి హాజరైన షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్, ఎమ్మెల్సీ విజయశాంతి తదితర నాయకులు కార్యకర్తలు.

## బదిలీపై వెళ్లిన లింగంపల్లి కమర్షియల్ ఇన్స్పెక్టర్ వినోద్ రెడ్డి ని రైల్వే టికెట్స్ సిబ్బంది ఘనంగా సన్మానించారు.



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి శేరిలింగంపల్లి**

లింగంపల్లి రైల్వే స్టేషన్లో గురువారం జరిగిన కార్యక్రమంలో శంకర్ పల్లి నుండి భరత్ నగర్ నగర్ వరకు గల వివిధ స్టేషన్ల సిబ్బంది గురువారం నాడు సన్మానించి,జ్ఞాపిక బహుకరించారు. ఈ సందర్భంగా కమర్షియల్ సూపర్ వైజర్స్ రవీందర్,మురళీ కృష్ణ లు ఆయన సేవలను కొనియాడారు. బదిలీపై వెళ్లిన వినోద్ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఉద్యోగ నిర్వహణలో సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

**నూతన కమర్షియల్ ఇన్స్పెక్టర్ గా ఎం స్వామి.**

శంకర్ పల్లి-భరత్ నగర్ రైల్వే సెక్షన్ నూతన కమర్షియల్ ఇన్స్పెక్టర్ గా స్వామి నియమితులయ్యారు. ఆయనకు కమర్షియల్ సిబ్బంది స్వాగతం పలికారు.

## "ఖండ ప్రారంభిక వర్గ శిక్షణ" ముగింపులో ఎమ్మెల్యే నల్లమిల్లి



తెలుగు - వెలుగు, తూ.గో. జిల్లా బ్యూరో (అనపర్తి):

రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు నిర్వహించిన పెద్దాపురం ఖండ ప్రారంభిక వర్గ శిక్షణ కార్యక్రమం ముగింపు సభలో గురువారం ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. రంగంపేట ఎస్ వి ఎస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో స్వామి వివేకానంద, నేతాజీ సుభాష్ చంద్రబోస్, బాలగంగాధర్ తిలక్, డాక్టర్ హెడ్గే వార్, వీర్ సావర్కర్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, డాక్టర్ అబ్దుల్ కలాం వంటి మహనీయుల ఆశయాలను సాకారం చేసేందుకు మూడు రోజుల పాటు ఆర్ఎస్ఎస్ మానస శిక్షణ అందించింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నల్లమిల్లితో పాటు బిజెపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీసీ కులాల బీసీ సంఘాల ఐక్యవేదిక

# శేరిలింగంపల్లి మహిళా సంక్షేమ సంఘం ఆవిర్భావం



తెలంగాణ రాష్ట్రంలో గ్రామం నుండి హైదరాబాద్ పట్టణం వరకు ప్రతి గ్రామం బస్తి, కాలనీలో గల్లీ గల్లీకి బీసీ సంఘాలు ఏర్పాటు చేసే క్రమంలో అడ్వకేట్ రమేష్ యాదవ్ శేరి లింగంపల్లి నియోజకవర్గ అధ్యక్షుల ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా బేరి రామచంద్ర యాదవ్ మరియు బృందం ద్వారా శేరిలింగంపల్లిలో మహిళా సంక్షేమ సంఘం ఆవిర్భావం జరిగింది. శేరిలింగంపల్లి సంక్షేమ సంఘ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసి మహిళా సంఘం కోఆర్డినేటర్ గా శ్రీమతి లలితారాణి గారిని నియమించి నియామక పత్రం ఇవ్వడం జరిగింది. పూర్తిస్థాయి కమిటీ అధ్యక్ష కార్యదర్శులు శేరిలింగంపల్లి తదుపరి సమావేశంలో మహిళా మణులను సమావేశానికి ఆహ్వానించి పూర్తిస్థాయి కమిటీ ఏర్పాటు చేస్తామని నిర్వాహకులు పేర్కొనడం జరిగింది. మహిళలు కూడా మేముఎంతో మాకంత ఆకాశంలో సగం ఉన్నట్టుగానే పురుషులతో పాటు మేము కూడా సమస్యలున్న బీసీల న్యాయపోరాటంలో సామాజిక న్యాయం ఆర్థిక న్యాయం రాజకీయ న్యాయం కోసం పోరాటం చేస్తామని ముందుకు వస్తున్న తరుణంలో ఈ సమావేశం జరిగింది. మొదటగా ప్రారంభ సమావేశాన్నిఉద్దేశించి శేరిలింగంపల్లి బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు అడ్వకేట్ రమేష్ యాదవ్ మాట్లాడుతూ మహిళలందరూ ముందుకొచ్చి మహిళా సంఘాలు ఏర్పాటు చేసుకోవడం శుభసూచకం మొదటగా శేరిలింగంపల్లి నియోజక వర్గం మరియు మండల్ ఏరియాలో సంఘాలు నిర్మాణం గావించి ప్రతి కాలనీలో బస్తీలు మహిళా సంక్షేమ సంఘాలు ఏర్పాటు చేస్తామని అందులో భాగంగానే మొదటగా సమావేశపరిచి మహిళా సంఘం ఆవిర్భావం చేయడం జరిగిందని తెలిపారు.నర్సింగ్ ముదిరాజ్ మియాపూర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు మరియు శేరిలింగంపల్లి బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు మాట్లాడుతూ మన ఐకమత్యమే మనకు బలం 75 సంవత్సరాల స్వాతంత్రంలో మనకు నిర్మాణ లోపం వల్ల ఐకమత్యం లేక ఎక్కడ బీసీలకు న్యాయం జరగలేదు. ఈ తరుణంలో బీసీ లందరూ ఏకమవడం అందులో సగభాగమైన మహిళలు కూడా ముందుకు వచ్చి తమ తమ సంఘాలను గట్టిపరచుకోవడం సంతోష్ దాయకం అన్ని విధాలా శ్రేయస్కరం. మండలంలోనిఏ పని గానీ కలెక్టర్ ఆఫీస్ లో ఏపని గానీ , పోలీసు కేసులుఏ పని గాని ఏవైనా మనం అందరం కలిసి సంఘాలుగా ఉంటే ఒకటేమిటి అన్ని సమస్యలు దూరం చేసుకోవటానికి పోరాడుదాం ఇందులో భాగంగానే బీసీలకు న్యాయం సామాజిక న్యాయం కోసం పోరాడుదాం అని మహిళ లకు పిలుపునిచ్చారు బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ తన సందేశంలో మహిళలందరూ ఏకం కావాలి. మహిళలందరూ ఏకమైతేనే సమస్యలు దూరం అవుతాయి 33 శాతం మహిళలకు రిజర్వేషన్ కల్పించాలని అందులో భాగంగా 33 శాతం లో నుండి 50 శాతం బీసీ మహిళలకు కేటాయించాలని చెప్పడం జరిగిందిమన ఐక్య వేదిక ఆధ్వర్యంలో బీసీల ఐకమత్యమే మనకు ముఖ్యం బీసీల ఐక్యమత్యంతో రాజ్యాధికారం సాధించుకుందాం అని ఇంతవరకు మనకు బీసీలకు న్యాయం జరగలేదు రాజకీయ సామాజిక ఆర్థిక న్యాయం కోసం బిసి కులాలు బిసి సంఘాలు అన్ని పోరాడాలని అందులో భాగంగానే మహిళలు కూడా ముందుకు వస్తున్నందుకు చాలా ఆనంద దాయకం ముఖ్యంగా బస్తీ బస్తీకి, ప్రతి కాలనీలో మహిళా సంఘాలు ఏర్పాటు చేయాలని బేరి రామచంద్ర యాదవ్ గారిని అడ్వకేట్ రమేష్ గారిని కోరడం జరిగింది మన ఐకమత్యమే మనకు బలం ఎలాంటి సమస్యలైనా మనకు తీరటానికి సంఘాలు ప్రతి గల్లి గల్లి లో ఉండాల్సిందేనని పేర్కొన్నారు మహిళా సంఘాలు బలోపేతమైతే మన కాలనీలో గాని బస్తీల్లో గాని ఉన్న సమస్యలు కూడా మున్సిపల్ మండల్ కలెక్టర్ ఆఫీస్ ల ద్వారా తీర్చుడానికి ఛాన్స్ ఉంటుంది మీ వెంట శేర్లింగంపల్లి సంక్షేమ సంఘం పూర్తి స్థాయిలో మరియు బీసీ ఐక్యవేదిక బీసీ ఫెడరేషన్ అన్ని మీ వెంట ఉంటాయని ఎవరికి భయపడాల్సిన అవసరం లేదని మనం అధికార సాధనలో అందరూ కలిసి పోరాటం చేద్దామని ఉద్యమంలో మహిళలు కూడా భాగస్వాములు కావాలని కోరడం జరిగింది ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ మన ఐకమత్యమే మనకు బలం స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి అయిన బీసీలకు న్యాయం జరగలేదు సామాజికంగా రాజకీయంగా ఆర్థికంగా న్యాయం కోసం పోరాటం ఉద్యమం చేయటం తప్పనిసరి అయింది రాబోవు లోకల్ బాడీ ఎలక్షన్లో సర్పంచి నుండి హైదరాబాద్ మేయర్ వరకు 42% రిజర్వేషన్ కల్పించి తీరాలని లేదంటే పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరిస్తూ. ఈ ఉద్యమం మహిళలు కూడా భాగస్వాములు కావాలని పేర్కొనడం జరిగింది కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం స్థానిక ఎన్నికల్లో 42 శాతం బీసీలకు రిజర్వేషన్ ఇస్తామని వాగ్దానం ప్రకారం అమలు చేయుటకు జీవో వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు అడుక్కుంటే అధికారం ఎవరు ఇవ్వరు మనం బిసి నాయకులు మహిళలు పోటీ చేసి గెలుద్దాం అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికల్లో పాల్గొని మన సీఎం మన పీఎం చేసుకుందామని గంటపత్రంగా చెప్పడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం మొత్తం 33 జిల్లాలు మరియు మునిసిపాలిటీలు కార్పొరేషన్ లో కూడా గల్లీ నుండి హైదరాబాద్ పట్టణం వరకు ప్రతి ఏరియాలో బీసీ సంఘాలు ఏర్పాటు చేస్తామని అందులో భాగంగానే మహిళా సంఘం ఏర్పాటు చేయడం జరిగిందని కోఆర్డినేటర్ గా ఈరోజు నియామకం జరిగిన శ్రీమతి లలిత గారికి శుభాకాంక్షలు తెలుపుతూ మీ పని తనమే మిమ్మల్ని ముందుకు తీసుకెళ్లాలని కోరుతూ ఈ అవకాశం ఇచ్చిన అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ ప్రసంగం ముగించారు. బిసి సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి కృష్ణ గారు మాట్లాడుతూ మహిళా సంఘాలు అదేవిధంగా ప్రతి కాలనీలో పెట్టాలని బీసీ సంఘాలను ప్రతిభ ప్రతి ఏరియాలో కూడా మనం నిర్మాణం చేసుకుందామని మండల్ కలెక్టర్ ప్రభుత్వ కార్యాలయంలో ఏ పని ఉన్న నేను సహకరించి మీతో పాటు పని చేస్తానని చెప్పడం జరిగింది. ఆఖరిగా సమీక్షలో భాగంగా శేరిలింగంపల్లి అధ్యక్షులు అడ్వకేట్ రమేష్ యాదవ్ మహిళలను హాజరైన పెద్దలను ఉద్దేశించి ఇకముందు శేరిలింగంపల్లి అన్ని బస్తిలో అన్ని డివిజన్లో అన్ని కాలనీలో బీసీ సంక్షేమ సంఘాలు ఏర్పాటు నిర్మాణంలో అందరు సహకరించాలని న్యాయపరంగా నేను అడ్వకేట్ ఉన్నందుకు ఏ పనినైనా చేసి పెడతానని తెలియజేయడం జరిగింది. ఈ మహిళా సంఘం ఆవిర్భావ సమావేశం శేరిలింగంపల్లి బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు అడ్వకేట్ రమేష్ యాదవ్ గారి ఆధ్వర్యంలో తెలంగాణ బిసి ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ ముఖ్యఅతిథిగాబీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, శేరి లింగంపల్లి ఉపాధ్యక్షులు నర్సింగ్ ముదిరాజ్ ప్రధాన కార్యదర్శి కృష్ణ సంయుక్త కార్యదర్శి కార్యవర్గ సభ్యులు అన్నూబాయ్ సింగ్, మహిళా సంఘం కోఆర్డినేటర్ శ్రీమతి లలిత రాణి, ఆర్ అనిత ఎం సునంద జి నాగమణి విజయలక్ష్మి బి శ్రీదేవి న్యా సంఘుమా నిక ఎం మమత సురేఖ , మహిళల ఆవిర్భా వ సమావేశం విజయవంతంగా ముగించారు.

## బంట్వారం మండలం నూతన ఎస్ ఐ విమలను మర్యాద పూర్వకంగా కలిసిన పబ్లిక్ న్యూస్ రిపోర్టర్ కావలి నర్సిములు




**వికారాబాద్ జిల్లా ప్రతినిధి మే 29 తెలుగు వెలుగు :**
వికారాబాద్ జిల్లా బంట్వారం మండలంలో, నూతనంగా బాధ్యతలు స్వీకరించిన (సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ )ఎస్ ఐ, విమలని మర్యాద పూర్వకంగా కలువడం జరిగింది.ఈ సందర్భంగా శాంతి భద్రతల విషయం గురించి చర్చించడం జరిగింది, బంట్వారం మండల ప్రజలు, యూవకులు,మేము మీకు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తామని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పబ్లిక్ న్యూస్ జిల్లా రిపోర్టర్ కావలి నర్సిములు, ఎక్కేల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

## వట్టిమర్తిలో ఎల్లమ్మ బోనాల సంబరాలు

### - బోనమెత్తిన ప్రియదర్శిని మేడి



మండలంలోని వట్టిమర్తి గ్రామం లో ఎల్లమ్మ పండుగ ను ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ప్రజలందరూ బోనాల సమర్పించి సంబరాలు చేసుకున్నారు. ఈ బోనాల పండుగ సందర్భంగా రీషారియా ఫౌండేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రియదర్శిని మేడి గ్రామ ప్రజలతో కలిసి బోనమెత్తి గ్రామంలోని ఆడపడుచులతో కలిసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం ప్రియదర్శిని మేడి మాట్లాడుతూ ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో గ్రామ ఆడపడుచులందరూ, ప్రజలు, కుటుంబాలన్నీ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుతూ ఎల్లమ్మ తల్లికి బోనం సమర్పించామని అన్నారు.

## ఎఐసిసి ఆదేశాల మేరకు జైహింద్ యాత్ర



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
టిపిసిసి ఆధ్వర్యంలో గురువారం బాచుపల్లి లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులతోపాటు టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ , మరియు మన ప్రియతమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజ్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ఆధ్వర్యంలో నియోజకవర్గం నుంచి భారీ ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు ర్యాలీ గా తరలి వెళ్లి సభ విజయవంతం కావడానికి తమ వంతు కృషి చేశారు. బాచుపల్లి పిఎన్ఆర్ కాలేజీ నుంచి సభాస్థలి వరకు రమేష్ ముందుండి కార్యకర్తలను నడిపించారు. సభ విజయవంతం కావడంతో కూకట్పల్లి పార్టీ కార్యకర్తలను నాయకులను ఆయన అభినందించారు.

# నూతనంగా హెూటల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

### తన కాళ్లపై తన నిలబడే విధంగా యువత అడుగులు వేయాలి

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి పటాన్చెరు**
అమీన్ పూర్ లో నూతన సారథి గ్రాండ్ ను పఠాన్ చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ప్రారంభించారు.గురువారం అమీన్ పూర్ లో నెలకొల్పిన నూతన హెూటల్ ను సంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి,అమీన్ పూర్,శంకర్ పల్లి మాజీ సర్పంచ్లు కాటా సుధారాణి శ్రీనివాస్,బిసోళ్ల శ్రీధర్,కార్పొరేటర్లు పుష్ప నాగేష్,పండాల సతీష్ గౌడ్,రంగారెడ్డి జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎండి సలీమ్ పాషా, శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు,హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్ కుమార్ లతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు యజమానులను అభినందించారు. హైదరాబాద్ శివారు ప్రాంతాలు శరవేగంగా అభివృద్ధి సాధిస్తున్నాయని దాంతో హాస్పిటాలిటి రంగం ప్రముఖ పాత్ర పోషిస్తుందన్నారు.అమీన్ పూర్ లాంటి శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతంలో అన్ని హంగులతో బంకేట్ హాల్స్,ఆధునిక వసతి,రెస్టారెంట్ లు ఒకే చోట నెలకొల్పటం శుభ పరిణామం అన్నారు.ఈ కార్యక్రమంలో



సురేందర్ రెడ్డి,ఆంజనేయులు, రాకేష్,ప్రదీప్ చారి,దేవేందర్ గౌడ్, రవి,సుభాష్,అశోక్, శ్రీనివాస్,నరేశ్, రాజశేఖర్,తదితరులు పాల్గొన్నారు.

## మాయమవుతున్న గంగరాయి చెరువు

## పట్టించుకోని హైడ్రా



మన్నెగూడలోని గంగరాయి చెరువును మింగేస్తున్న అక్రమార్కులుఎఫ్టీఎల్ భూములను యథేచ్ఛగా మట్టితో పూడ్చేస్తున్నా పట్టించుకోని హైడ్రా అధికారులు రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ మండలం తుర్కయంజల్ మున్సిపాలిటీ పరిధిలో 15.3 ఎకరాల విస్తీర్ణతలో ఉన్న గంగరాయి చెరువుచెరువులోని 3.35 ఎకరాలను హైడ్రా ఎఫ్టీఎల్ భూములుగా నిర్ధారించినా, క్షేత్ర స్థాయిలో హద్దులు గుర్తించకపోవడమే అక్రమార్కులకు అదునుగా మారిందని ఆరోపిస్తున్న స్థానికులుఅధికారులకు ఎన్నోసార్లు ఫిర్యాదు చేసినా కనీస స్పందన లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్న స్థానికులుచెరువును ఆక్రమించడం వల్ల పలు కాలనీలకు ప్రమాదమని, వెంటనే అధికారులు జోక్యం చేసుకొని పూడ్చివేతలను ఆపేయాలని విజ్ఞప్తి చేస్తున్న స్థానికులు....

## అమెరికా బెదిరించినా

# ఇందిర తగ్గలేదు: సీఎం



గుండెల్లో ధైర్యం ఉన్న నాయకుడే యుద్ధాన్ని గెలిపిస్తాడని సీఎం రేవంత్ జైహింద్ ర్యాలీలో అన్నారు. గతంలో ఇందిరాగాంధీ చైనాను మోకాళ్లపై కూర్చోబెట్టారని, 1971లో పాకిస్థాన్ను రెండు ముక్కలు చేశారని చెప్పారు. యుద్ధాన్ని ఆపాలని అమెరికా అధ్యక్షుడు బెదిరించినా వెనక్కి తగ్గలేదన్నారు. గల్వాన్ లోయలో మన కల్నల్ సంతోష్ కుమార్ను చైనా పొట్టనపెట్టుకుంటే ఏమీ చేయలేకపోయామని రేవంత్ వ్యాఖ్యానించారు.

### కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్ ఆధారంగా

## బాధ్యులపై చర్యలు తీసుకుంటాం

### మంత్రి ఉత్తమ్



ప్రభుత్వం పారదర్శకంగా విచారణ జరిపిస్తుంటే మేము ఏదో తప్పు చేసినట్లు మాట్లాడుతున్నారుదాదాపు రూ.లక్ష కోట్లతో నిర్మించిన ప్రాజెక్టు మూడేళ్లలోనే నిరుపయోగంగా మారడం కూడా ఒక రికార్డే కాళేశ్వరం కూలడానికి కారణమైన వారిపై కమిషన్ నివేదిక ప్రకారం చర్యలు తీసుకుంటాం- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.

# రక్షణ కొనుగోళ్ల జాప్యంపై ఎయిర్ చీఫ్ మార్షల్ తీవ్ర ఆందోళన

**అవి రావని సంతకాలు చేసినప్పుడే తెలుస్తుందని కీలక వ్యాఖ్య**

**సంతకాలు తప్ప ప్రాజెక్టులు సకాలంలో పూర్తి కావడం లేదన్న అమర్ ప్రీత్ సింగ్**

**తేజస్ యుద్ధ విమానాల ఆలస్యమయ్యాయని, ఒక్కటీ చేతికి రాలేదని వ్యాఖ్య**

**'ఆపరేషన్ సిందూర్' ఓ జాతీయ విజయమన్న వైమానిక దళాధిపతి**

**ఈ ఆపరేషన్‌తో భవిష్యత్ రక్షణ వ్యూహాలపై స్పష్టత వచ్చిందన్న ఐఏఎఫ్ చీఫ్**




దేశ రక్షణ రంగంలో కీలకమైన సేకరణ ప్రాజెక్టులు సకాలంలో పూర్తి కాకపోవడంపై భారత వైమానిక దళ ప్రధానాధికారి, ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా స్వదేశీ పరిజ్ఞానంతో చేపడుతున్న ప్రాజెక్టులు ఆలస్యం అవుతుండటం పట్ల ఆయన అసంతృప్తి వెలిబుచ్చారు. "చాలాసార్లు, కాంట్రాక్టులపై సంతకాలు చేసేటప్పుడే ఆ వ్యవస్థలు ఎప్పటికీ మన చేతికి రావని మాకు తెలుస్తుంది. కాలపరిమితులు పెద్ద సమస్య. ఒక్క ప్రాజెక్టు కూడా సమయానికి పూర్తయినట్లు నాకు గుర్తులేదు. సాధించలేని దాని గురించి మనం ఎందుకు వాగ్దానం చేయాలి?" అని ఆయన సూటిగా ప్రశ్నించారు.తేలికపాటి యుద్ధ విమానం (ఎల్‌సీఏ) తేజస్ ఎంకే1ఏ కార్యక్రమాన్ని ఉదాహరణగా చూపుతూ, 2021 ఫిబ్రవరిలో హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్‌ఏఎల్)తో రూ. 48,000 కోట్ల విలువైన ఒప్పందం కుదిరినప్పటికీ, ఆర్డర్ చేసిన 83 విమానాల్లో ఒక్కటి కూడా ఇప్పటివరకు అందలేదని ఆయన తెలిపారు. వాస్తవానికి, వీటి డెలివరీ 2024 మార్చిలోనే ప్రారంభం కావాల్సి ఉంది. "తేజస్ ఎంకే1 డెలివరీలు ఆలస్యమయ్యాయి. తేజస్ ఎంకే2 నమూనా ఇంకా బయటకు రాలేదు. 'అమ్కా' స్టెల్త్ యుద్ధ విమానానికి సంబంధించి కూడా ఇంకా నమూనా సిద్ధం కాలేదు" అని ఎయిర్ చీఫ్ మార్షల్ వివరించారు."మనం కేవలం భారత్‌లో తయారు చేయడం గురించే కాదు. డిజైనింగ్ గురించి కూడా మాట్లాడాలి. దళాలకు, పరిశ్రమలకు మధ్య నమ్మకం ఉండాలి. మనం చాలా పారదర్శకంగా ఉండాలి. ఒకసారి దేనికైనా కట్టుబడితే, దాన్ని అందించాలి. మేక్ ఇన్ ఇండియా కోసం వాయుసేన తన వంతు కృషి చేస్తోంది" అని ఆయన అన్నారు. "భవిష్యత్తుకు సిద్ధంగా ఉండాలంటే, మనం వర్తమానానికి కూడా సిద్ధంగా ఉండాలి. పదేళ్లలో పరిశ్రమల నుంచి మనకు ఎక్కువ ఉత్పత్తి రావచ్చు. కానీ ఈ రోజు మనకు అవసరమైనవి ఈ రోజే కావాలి. మనం తక్షణమే కార్యాచరణను వేగవంతం చేయాలి. మన దళాలను శక్తిమంతం చేయడం ద్వారానే యుద్ధాల్లో గెలుస్తాం" అని ఆయన స్పష్టం చేశారు.సీఐఐ వార్షిక వాణిజ్య సదస్సులో రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కూడా పాల్గొన్న కార్యక్రమంలో ఎయిర్ చీఫ్ మార్షల్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఆయన ఇంకా మాట్లాడుతూ, "'ఆపరేషన్ సిందూర్' అనేది దేశానికి దక్కిన గొప్ప విజయం. దీనిని అత్యంత ప్రణాళికాబద్ధంగా, వృత్తి నైపుణ్యంతో అమలు చేశాం. మేము సత్య మార్గంలో నడిచాం. అందుకే దైవం కూడా మాకు అండగా నిలిచాడని నేను నమ్ముతున్నాను" అని తెలిపారు.ఈ కచ్చితమైన దాడుల ద్వారా భవిష్యత్ రక్షణ అవసరాలు, వ్యూహాలపై భారత్‌కు స్పష్టమైన అవగాహన ఏర్పడిందని ఆయన పేర్కొన్నారు. "యుద్ధ స్వరూపం నిరంతరం మారుతోంది. ప్రతిరోజూ నూతన సాంకేతికతలు అందుబాటులోకి వస్తున్నాయి. ప్రస్తుతం మన యుద్ధ తంత్రాలలో సాంకేతికత కీలక పాత్ర పోషిస్తోంది. 'ఆపరేషన్ సిందూర్' మనం భవిష్యత్తులో ఏ దిశగా పయనించాలో, మనకు ఎలాంటి వనరులు అవసరమో స్పష్టం చేసింది. అందువల్ల, మన ఆలోచనా విధానంలో కూడా మార్పులు చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఈ దిశగా ఇప్పటికే కృషి జరుగుతోంది. ఇప్పటివరకు ఎదురైన సవాళ్లను విజయవంతంగా అధిగమించగలిగాం కాబట్టి, భవిష్యత్తులో కూడా దేశానికి అవసరమైన సేవలు అందిస్తామని నేను విశ్వసిస్తున్నాను'' అని అమర్ ప్రీత్ సింగ్ వివరించారు."మనం ఎలాంటి కార్యకలాపాలు చేపట్టినా, వాయుశక్తి లేకుండా చేయలేం. ఆపరేషన్ సిందూర్ సమయంలో కూడా ఇది చాలా బాగా నిరూపితమైంది" అని అన్నారు. "అధునాతన మీడియం కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ (ఏఎంసీఏ)లో ప్రైవేటు పరిశ్రమల భాగస్వామ్యానికి కూడా అనుమతి లభించింది. ఇది చాలా పెద్ద ముందడుగు. ప్రైవేటు పరిశ్రమలపై దేశానికి ఉన్న విశ్వాసానికి ఇది నిదర్శనం. భవిష్యత్తులో మరిన్ని పెద్ద విషయాలకు ఇది మార్గం సుగమం చేస్తుందని నేను కచ్చితంగా నమ్ముతున్నాను" అని ఆయన పేర్కొన్నారు. కేవలం భారతదేశంలో ఉత్పత్తి చేయడం గురించి మాత్రమే కాకుండా, భారతదేశంలోనే రూపకల్పన చేయడం, అభివృద్ధి చేయడం కూడా ప్రారంభించాలని ఆయన పిలుపునిచ్చారు.

# 3 రోజుల్లో ప్రభాకర్ రావు ఎంట్రీ తర్వాత



ట్యాపింగ్ కేసులో ఏడాదిన్నరగా అమెరికాలో ఉంటున్న మాజీ పోలీసు అధికారి ప్రభాకర్ రావు ఇండియాకు రానున్నారు. ఆయనను ప్రకటిత నేరస్తుడిగా ప్రకటించడానికి అన్ని ఏర్పాట్లు అయిపోయాయి. పాస్ పోర్టు రద్దు చేశారు. డిపోర్టేషన్ ఏర్పాట్లు చేస్తున్నారు. తనకు రాజకీయ ఆశ్రయం కల్పించాలని అమెరికాలో ఆయన పెట్టుకున్న పిటిషన్లను కొట్టేశారు. దీంతో అన్ని దారులు మూసుకుపోయాయి. చివరికి తన పాస్ పోర్టు ఇప్పిస్తే తానే వస్తానని.. పాస్ పోర్టు ఇచ్చిన మూడు రోజుల్లో ఇండియాకు వస్తానని చెప్పి సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. సుప్రీంకోర్టు ఆయనకు చాన్సిచ్చింది. పాస్ పోర్టు ఇవ్వాలని కేంద్రం ఆదేశించింది. మూడు రోజుల్లో ప్రభాకర్ రావు ఇండియాకు రానున్నారు.ప్రభాకర్ రావు ఇండియాలో ల్యాండ్ కాగానే పోలీసులు అదుపులోకి తీసుకోవడం కామనే. ఇప్పటికే శ్రవణ్ రావు అనే మరో నిందితుడు కూడా ఇండియాకు వచ్చారు. అయనను పలుమార్లు ప్రశ్నించారు. వేరే కేసులో అరెస్టు చేశారు. ఇప్పుడు ప్రభాకర్ రావుకు అరెస్టు నుంచి రక్షణ లేదు. అందుకే అరెస్టు చేస్తారు. గతంలో వీరిద్దరూ ఇండియాకు వచ్చిన మరుక్షణం కేసీఆర్ ను అరెస్టు చేస్తామని రేవంత్ ప్రకటించారు. ఇప్పుడు ఆ ఇద్దరిలో ఒకరు వచ్చేశారు..మరొకరు వస్తున్నారు.ట్యాపింగ్ కేసులో అంతా.. ప్రభాకర్ రావు , కేసీఆర్ చెప్పినట్లే చేశామని..ఇతర నిందితులు చెప్పారు. ఇప్పుడు ప్రభాకర్ రావు చెప్పే విషయాలు కీలకం కానున్నాయి. ట్యాపింగ్ కేసులో కేసీఆర్, కేటీఆర్ లను అరెస్టు చేస్తే కీలక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. అయితే ట్యాపింగ్ ను నిరూపించడం అంత ఈజీ కాదు. మరి ఏం చేయబోతున్నారన్నది కీలకంగా మారనుంది.

# పీఓకే ప్రజలు మనవాళ్లే, తిరిగి వస్తారు

**రాజ్‌నాథ్ కీలక వ్యాఖ్యలు - పీఓకే ప్రజలు మనవారే, - భారత్‌తో బలమైన బంధాలున్నాయన్న రాజ్‌నాథ్ సింగ్**

**పీఓకే త్వరలోనే రాజకీయంగా భారత్‌లో ఏకమవుతుందని ధీమా వ్యక్తం చేసిన రక్షణ మంత్రి**

**"ఆపరేషన్ సిందూర్"తో మన దేశీయ వ్యవస్థల శక్తి ప్రపంచానికి తెలిసిందన్న వ్యాఖ్య**




దేశ రక్షణకు "మేకిన్ ఇండియా" కీలకమని రుజువైందని వెల్లడిభౌగోళికంగా వేరుపడి ఉన్నప్పటికీ, పీఓకే ప్రజలు మనవారేనని, ఏదో ఒకరోజు రాజకీయంగా భారత్‌లో తప్పక ఏకమవుతారని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ధీమా వ్యక్తం చేశారు. ఆ రోజు ఎంతో దూరంలో లేదని, పీఓకే దానంతట అదే తిరిగి వస్తుందని ఆయన అన్నారు. ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. పీఓకే ప్రజలకు భారత్‌తో విడదీయరాని, దృఢమైన సంబంధాలున్నాయని ఆయన పునరుద్ఘాటించారు."గ్రేట్ ఇండియా నిర్మించాలన్నదే మా సంకల్పం. పీఓకేలో కొందరు మాత్రమే తప్పుదారి పట్టారు. మనం ఏదైనా చేయగలం, అయితే శక్తితో పాటు సంయమనం కూడా చాలా ముఖ్యం" అని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. దేశ రక్షణ రంగంలో "మేకిన్ ఇండియా" కార్యక్రమం ప్రాముఖ్యతను "ఆపరేషన్ సిందూర్" నిరూపించిందని ఆయన తెలిపారు. "మనం ఇప్పుడు మన దేశంలోనే ఫైటర్ జెట్లు, మిసైల్ సిస్టమ్స్ నిర్మించుకుంటున్నాం. అంతేకాకుండా, కొత్త తరం యుద్ధ టెక్నాలజీలపైనా ప్రత్యేకంగా దృష్టి సారించాం," అని మంత్రి వివరించారు."ఆపరేషన్ సిందూర్" సమయంలో వినియోగించిన దేశీయంగా అభివృద్ధి చేసిన వ్యవస్థలు యావత్ ప్రపంచాన్ని ఆశ్చర్యానికి గురిచేశాయని రాజ్‌నాథ్ సింగ్ గుర్తుచేశారు. "శత్రువుల రక్షణ కవచాన్ని ఛేదించుకుని మనం ఎంత దూరం వెళ్లగలమో నిరూపించాం. టెర్రరిస్టు స్థావరాలను, ఆ తర్వాత శత్రువులకు చెందిన సైనిక స్థావరాలను ఎలా ధ్వంసం చేశామో మీరంతా చూశారు. మేం ఇంకా చాలా చేయగలం. బలం, నిగ్రహం మధ్య సమన్వయాన్ని ప్రపంచానికి చాటిచెప్పాం" అని ఆయన అన్నారు.ఈ సందర్భంగా పాకిస్థాన్‌పై ఆయన తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఉగ్రవాద వ్యాపారాన్ని నడపడానికి పెద్దగా ఖర్చు కాకపోవచ్చు కానీ, దాని వల్ల భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని, ఈ విషయం ఇప్పుడు పాకిస్థాన్‌కు బాగా అర్థమవుతోందని హెచ్చరించారు.

# కవిత దారెటు? కొత్త పార్టీనా BRSలో చీలికా



TG: ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే BRS%ýË%MLC కవిత ఇమడటం కష్టమనే సంకేతాలు వ్యక్తం అవుతున్నాయి. దీంతో ఆమె రాజకీయ భవిష్యత్తుపై రకరకాల ఊహాగానాలు వినిపిస్తున్నాయి. కాంగ్రెస్ మునిగిపోయే నావ అని మాట్లాడిన ఆమె ఆ పార్టీలో చేరడంలేదనే సంకేతం ఇచ్చారు. దీంతో కొత్త పార్టీ పెడతారా?

**తెలంగాణ బహుజన పార్టీ ?**

అని రిజిస్టర్ చేశారని BRS పార్టీలో చీలిక తెస్తారా? అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. కవిత వ్యవహారంతో తెలంగాణ రాజకీయాలు ఒక్కసారిగా హాటాట్గా గా మారాయి.

## NIA అదుపులో యూట్యూబర్ సన్నీ యాదవ్



యూట్యూబర్ బయ్యా సన్నీ యాదవ్ను చెన్నై ఎయిర్పోర్టులో NIA అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ఇటీవల అతను బైక్పై పాకిస్థాన్కు వెళ్లి వచ్చారు. ఈ నేపథ్యంలో పాక్ టూరుకు సంబంధించిన వివరాలపై అధికారులు ఆరా తీస్తున్నట్లు తెలుస్తోంది. బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ల విషయంలోనూ సన్నీపై ఇటీవల కేసు నమోదైన సంగతి తెలిసిందే.

## కవిత మాట్లాడింది నిజమే: రాజాసింగ్



TG: BJPýË BRS విలీనం గురించి కవిత మాట్లాడింది నిజమేనంటూ BJP MLA రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. 'పెద్ద ప్యాకేజీ వస్తే BJP నేతలుBRSతో కలిసిపోతారు. మా వాళ్లు ఎక్కడ నుంచి పోటీచేయాలో వాళ్లే డిసైడ్ చేస్తారు. గతంలోనూ ఇదే జరిగింది. అందుకే బీజేపీ నష్టపోయింది. ప్రతి ఎన్నికల్లోనూ మా నేతల కుమ్మక్కుతోనే మా పార్టీ నష్టపోయింది. బీజేపీ ఇంకా ఎందుకు అధికారంలోకి రాలేదో పార్టీ ఆలోచించాలి' అని వ్యాఖ్యానించారు.

## 'ఈసారి కూటమి గెలుపు కష్టమే'




AP: రానున్న ఎన్నికల్లో కూటమి గెలవటం కష్టమేనని టీడీపీ సీనియర్ నేత జేసీ ప్రభాకర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. 'జగన్ హయాంలో ప్రజల జేబులో డబ్బులు పడ్డాయని, కానీ.. ఇప్పుడు ప్రభుత్వం నుండి ఒక్క రూపాయి కూడా రావడంలేదంటూ ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. జగన్ పాలనే బాగుండేదని జనం అంటున్నారు. నా వరకు ఈసారి కూటమి గెలవడం కష్టమే' అని జేసీ వెల్లడించారు.

## ట్రంప్ వైఖరి పట్ల ప్రధాని మౌనం వీడరా



**న్యూఢిల్లీ :** ట్రంప్ వైఖరి పట్ల మౌనాన్ని వీడరా అని కాంగ్రెస్ ప్రధాని మోడీని ప్రశ్నించింది. ఆర్థిక విధానాలపై విమర్శనాత్మక చర్చలకు బదులుగా ప్రధాని మోడీ ప్రశంసలను ఇష్టపడుతున్నారని కాంగ్రెస్ కమ్యూనికేషన్ ఇన్‌చార్జ్ జైరాం రమేష్ గురువారం మండిపడ్డారు. మన ప్రధాని సుంకాల గురించి వినడానికి ఇష్టపడరు. ఆయన తారీఫ్ (ప్రశంసలు) మాత్రమే వినాలనుకుంటున్నారని అన్నారు. అందుకే ప్రధాని మౌనంగా ఉన్నారని అన్నారు. అనేక అంతర్జాతీయ వేదికలపై భారత్ పాకిస్తాన్‌ల మధ్య కాల్పుల విరమణ ఘనతను ట్రంప్ తీసుకుంటున్నా.. ప్రధాని మాత్రం మౌనంగా ఉండటాన్ని ఎంచుకుంటున్నారని అన్నారు. అధ్యక్షులు టంప్ అమెరికా, సౌదీ అరేబియా, ఖతార్‌లలో 11 రోజుల్లో 8 సార్లు భారత్ పాక్‌ల మధ్య కాల్పుల విమరణ తన వల్ల జరిగిందని ప్రకటించారని అన్నారు. సుంకాలను ప్రయోగించాను మరియు కాల్పుల విరమణతో అంతర్జాతీయ వాణిజ్యం పెరుగుతుందని ఇరు దేశాలకు చెప్పానని అన్నారు.

# పీఓకేను గురుదక్షిణగా ఇవ్వండి

**ఆర్మీ చీఫ్‌ను కోరిన జగద్గురు రాంభద్రాచార్య - ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది చిత్రకూట్ ఆశ్రమ సందర్శన**

**జగద్గురు ఆశీస్సులు అందుకున్న ఆర్మీ చీఫ్ - జగద్గురు రాంభద్రాచార్య నుంచి రామ్ మంత్ర దీక్ష స్వీకరణ**




భారత సైన్యాధిపతి (సీఓఏఎస్) జనరల్ ఉపేంద్ర ద్వివేది నిన్న మధ్యప్రదేశ్‌లోని చిత్రకూట్‌లో ప్రముఖ ఆధ్యాత్మిక గురువు జగద్గురు రాంభద్రాచార్యను కలిసి ఆయన ఆశీస్సులు అందుకున్నారు. ఈ సందర్భంగా, పాక్ ఆక్రమిత కాశ్మీర్ (పీఓకే)ను తిరిగి భారతదేశంలో కలపాలని, దానిని తనకు గురుదక్షిణగా సమర్పించాలని జగద్గురు రాంభద్రాచార్య ఆర్మీ చీఫ్‌ను కోరారు. ఈ సంఘటన ప్రస్తుతం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. జనరల్ ఉపేంద్ర ద్వివేది చిత్రకూట్‌లోని జగద్గురు ఆశ్రమానికి విచ్చేసినప్పుడు, ఆయనకు స్వామీజీ ప్రత్యేక ఆశీర్వచనాలు అందించారు. లంకకు వెళ్లే ముందు హనుమంతునికి ఏ రామ్ మంత్ర దీక్షను ఇచ్చారో, అదే దీక్షను జనరల్ ద్వివేదికి కూడా ఇచ్చినట్లు జగద్గురు రాంభద్రాచార్య తెలిపారు. అనంతరం వారిద్దరి మధ్య ఆధ్యాత్మిక విషయాలపై చర్చ జరిగింది. ఆశ్రమంలోని ఇతర సాధువులు, విద్యార్థులతో కూడా ఆర్మీ చీఫ్ ముచ్చటించారు. ఈ భేటీ సందర్భంగా జగద్గురు రాంభద్రాచార్య, పీఓకేను తిరిగి సాధించి, దానిని తనకు గురుదక్షిణగా ఇవ్వాలని జనరల్ ద్వివేదిని కోరారు. హిందూ సంప్రదాయంలో గురువుకు శిష్యుడు సమర్పించే కానుక లేదా గౌరవాన్ని గురుదక్షిణ అంటారు. జగద్గురు రాంభద్రాచార్య ప్రఖ్యాత హిందూ ఆధ్యాత్మికవేత్త, సంస్కృత పండితుడు మరియు తత్వవేత్త. ఆయన అనేక గ్రంథాలను రచించారు. ఆయన వాక్కుకు దేశవ్యాప్తంగా విశేష ఆదరణ ఉంది. ఆర్మీ చీఫ్‌కు ఆయన చేసిన ఈ విజ్ఞప్తి ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

# బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై ఎమ్మెల్సీ కవిత తీవ్రస్థాయిలో ధ్వజం

**పార్టీని నడిపే సత్తా లేనివారు తనకు నీతులు చెబుతున్నారని ఘాటు వ్యాఖ్యలు**

**తాను అడ్డుగా ఉన్నాననే కొందరు తనను దూరం పెట్టాలని చూస్తున్నారని ఆరోపణ**

**కాంగ్రెస్ పార్టీతో 2013 తర్వాత తాను మాట్లాడలేదని కవిత స్పష్టీకరణ**

**తాను కూడా కేసీఆర్ లాగే మొండిదాన్నని, ఎవరికీ భయపడనని వ్యాఖ్య**

**వర్కింగ్ ప్రెసిడెంట్ కేవలం ట్వీట్లకే పరిమితమైతే ఎలాగని ప్రశ్న**




బీఆర్ఎస్‌లో అంతర్గత విభేదాలు మరోసారి బహిర్గతమయ్యాయి. పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై పరోక్షంగా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తాను కాంగ్రెస్ పార్టీతో టచ్‌లో ఉన్నానన్న ప్రచారాన్ని ఖండించిన ఆమె, తాను చివరిసారిగా కాంగ్రెస్‌తో మాట్లాడింది 2013లోనేనని స్పష్టం చేశారు. ప్రస్తుతం బీఆర్ఎస్‌ను బీజేపీలో విలీనం చేసేందుకు 101 శాతం ప్రయత్నాలు జరుగుతున్నాయని సంచలన ఆరోపణలు చేశారు.

**కేటీఆర్‌పై పరోక్ష విమర్శలు**

పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చేయాల్సిన పని చేయకుండా, కేవలం ట్వీట్లకే పరిమితమైతే ఎలా అని కవిత కేటీఆర్‌ను ఉద్దేశించి ప్రశ్నించారు. పార్టీని నడిపించే సత్తా లేనివారు తనకు నీతులు చెబుతున్నారని ఆమె మండిపడ్డారు. తాను లేఖ ఎందుకు రాశానని అంటున్నారని, గతంలో వంద లేఖలు రాశానని, వాటిని కేసీఆర్ చదివాక ప్రతిసారీ చించివేసేవారని గుర్తు చేసుకున్నారు. ఈసారి తన లేఖ ఎందుకు బయటకు వచ్చిందో చెప్పాలని డిమాండ్ చేశారు. పార్టీలో ఒక నాయకుడికి నోటీసులు వస్తే లేని హడావుడి, మరో నాయకుడికి ఇస్తే ఎందుకని ఆమె నిలదీశారు. తనపై మద్యం కుంభకోణం విషయంలో ఆరోపణలు వచ్చినప్పుడు రాజీనామా చేస్తానంటే కేసీఆర్ వద్దని చెప్పారని కవిత గుర్తుచేశారు.

**నన్ను అణగదొక్కాలని చూస్తున్నారు**

తాను పార్టీకి అండగా ఉన్నప్పటికీ కొందరు తనను దూరం పెట్టాలని చూస్తున్నారని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. తాను కూడా కేసీఆర్ లాగే "తిక్కదాన్ని" అని, ఎవరికీ భయపడనని స్పష్టం చేశారు. తన ఇంటి ఆడబిడ్డపై పెయిడ్ ఆర్టిస్టులతో దుష్ప్రచారం చేయిస్తున్నారని ఆమె ఆరోపించారు. అంతర్గత విషయాలపై తాను రాసిన లేఖను ఎందుకు బయటపెట్టారని ప్రశ్నించారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చినప్పుడు బీఆర్ఎస్ ఏం చేసిందని నిలదీశారు. పార్టీ చేయాల్సిన పనుల్లో సగం తానే చేస్తున్నానని, కడుపులో బిడ్డను పెట్టుకుని ఊరూరా తిరిగానని ఆమె అన్నారు.

**పార్టీ ఫోరంపై అసంతృప్తి**

పార్టీ ఫోరంలో మాట్లాడమని అంటున్నారని, ఫోరం లోపల ఏముందని, అందుకే బయట మాట్లాడుతున్నానని కవిత తెలిపారు. తనకు వెన్నుపోటు రాజకీయాలు తెలియవని, తాను ముందొకటి వెనుక మరొకటి మాట్లాడనని అన్నారు. వరంగల్ మీటింగ్ విజయవంతమైందని చెప్పుకునే వారిని చూసి జనం నవ్వుతున్నారని ఆమె ఎద్దేవా చేశారు. పార్టీని బలోపేతం చేసే తీరు ఇదేనా అని ప్రశ్నించారు. "లీకు వీరులను బయటపెట్టమంటే, గ్రీకు వీరుల్లా నాపై విరుచుకుపడుతున్నారు" అని కవిత వ్యాఖ్యానించారు.

**కేసీఆర్‌తో భేటీపై సస్పెన్స్**

తాను కేసీఆర్‌ను ఎప్పుడు కలిసేది చెప్పనని, దానికి ఎలాంటి డెడ్‌లైన్ లేదని కవిత తెలిపారు. కొత్త పార్టీ పెట్టాల్సిన అవసరం లేదని, ఉన్న పార్టీని కేసీఆర్ కాపాడుకుంటే చాలని సూచించారు. కొందరు తామే కేసీఆర్‌ను నడిపిస్తున్నామని చెప్పుకుంటున్నారని, ఆయనను నడిపించే వారు ఉన్నారా అని ఆమె మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ మునిగిపోయే నావ అని కవిత వ్యాఖ్యానించారు. పెయిడ్ ఆర్టిస్టులతో తనను తిట్టిస్తున్నారని ధ్వజమెత్తారు. కేసీఆర్ నాయకత్వంలో తప్ప ఎవరి నాయకత్వంలోనూ పని చేసేది లేదని స్పష్టం చేశారు.

# ఏపీపై మోదీకి ఇంత ప్రేమా పులకించిన పవన్!



ఏపీలో అధికార కూటమి ప్రభుత్వానికి కేంద్రం నుంచి ఓ రేంజి సహాయం అందుతోంది. అడిగిన వాటితో పాటు అడగని వాటికి కూడా కేంద్రం ఏపీలోని ప్రాజెక్టులకు ఇతోధికంగా నిధులు విడుదల చేస్తూనే ఉంది. తాజాగా ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశం%ౌ% ఏపీలోని బద్వేల్, నెల్లూరుల మధ్య రహదారిని 4 లేన్ రహదారిగా మార్చేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ నిర్ణయాన్ని కేంద్ర మంత్రి అశ్వనీ వైష్ణవ్ అధికారికంగా ప్రకటించగా%ౌ% ప్రధాని మోదీ తన సోషల్ మీడియా ఖాతాల వేదికగా ఈ రోడ్డు మంజూరును ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈ క్రమంలోనే ఆయన తెలుగులో సందేశాన్ని పోస్ట్ చేశారు. ఈ సందేశాన్ని చూసిన జనసేనాని, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పులకించి పోయారని చెప్పక తప్పదు. వాస్తవానికి ఇప్పటిదాకా ప్రధాన మంత్రులుగా పనిచేసిన వారిలో మెజారిటీ మంది నేతలు ఉత్తరాదిపైనే ప్రత్యేక దృష్టి సారించేవారు. ఒకరిద్దరు ప్రధానులు మినహా దక్షిణాది రాష్ట్రాలను అందులోనూ తెలుగు రాష్ట్రాలను పట్టించుకున్నవారే లేరంటే కూడా అతిశయోక్తి కాదు. ప్రధాని మోదీ మాత్రం ఏపీ పట్ల. ఏపీ అభివృద్ధి పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారు. పీఎంగా హ్యాట్రిక్ కొట్టిన వెంటనే ఆయన రాజధాని అమరావతికి వెన్నుదన్నుగా నిలిచారు. ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకు, హడ్కోలతో రుణాలు ఇప్పించారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలను ఏపీలో పెట్టుబడులు పెట్టే దిశగా ప్రోత్సహిస్తున్నారు. వెరసి గతంలో ఎన్నడూ లేనంతమేర కేంద్రం నుంచి ఏపీకి సహాయ సహకారాలు లభిస్తున్నాయి. సీఎం చంద్రబాబు ఏది అడిగినా కూడా మోదీ కాదనడం లేదు. అదే సమయంలో డిప్యూటీ సీఎం హోదాలో పవన్ అడిగినా కూడా మోదీ కాదనడం లేదు. వెరసి ఏపీకి కేంద్రం నుంచి నిధుల వరద పారుతోంది. తన సొంత రాష్ట్రం గుజరాత్, మహారాష్ట్రలకు కూడా మోదీ పెద్ద ఎత్తున నిదులు మంజూరు చేస్తున్నా%ౌ% ఎందుకనో గానీ ఏపీకి దేనిని కేటాయించినా దానిని ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ మోదీ సాగుతున్నారు. తాజాగా బద్వేల్. నెల్లూరుల మధ్య 4 లేన్ రహదారిని మంజూరు చేసిన మోదీ దానిని సోషల్ మీడియాలో ప్రత్యేకంగా ప్రస్తావించారు. తొలుత ఆంగ్లంలో పోస్టును పెట్టిన మోదీ%ౌ% ఆ తర్వాత మరోమారు సదరు పోస్టును తెలుగులోనూ పోస్ట్ చేసి ఏపీపై తనకున్న ప్రేమ ఏపాటిదో చాటుకున్నారు. బద్వేల్, నెల్లూరుల మధ్య 4 లేన్ రహదారిని మంజూరు చేస్తున్నట్లుగా ప్రధాని మోదీ పెట్టిన పోస్టును చూసిన పవన్ కల్యాణ్ నిజంగానే పులకించిపోయారు. ఆ వెంటనే ఆయన మోదీకి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతూ తాను ఓ పోస్టు పెట్టారు. ఈ రహదారి మంజూరు చేసిన ప్రధాని మోదీతో పాటుగా కేంద్ర ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి కూడా పవన్ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ రహదారిని నాలుగు వరుసల రహదారిగా మారితే%ౌ% కృష్ణపట్నం పోర్టుకు ఏకంగా 33.9 కిలో మీటర్ల దూరం తగ్గుతుందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ రహదారి ఏపీ పురోభివృద్ధిలో కీలక భూమిక పోషించనుందని కూడా పవన్ అభిప్రాయపడ్డారు. మొత్తంగా ఈ రహదారిపై అటు మోదీ, ఇటు మోదీకి ధన్యవాదాలు తెలుపుతూ పవన్ వరుస పోస్టులు పెట్టడంపై ఆసక్తికర చర్చ జరుగుతోంది.

## దర్యాప్తునకు సహకరించాలని ప్రభాకర్ రావుకు సుప్రీం ఆదేశం



TG: ఫోన్ ట్యాపింగ్ కేసులో IPS ప్రభాకర్రావు దాఖలు చేసిన పిటిషన్పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. 3 రోజుల్లో భారత్కు రావాలని ఆయన్ను ఆదేశించిన న్యాయస్థానం విచారణకు పూర్తిస్థాయిలో సహకరించాలని స్పష్టం చేసింది. ఇందుకోసం అండర్ టేకింగ్ ఇవ్వాలని కోర్టు సూచించింది. భారత్కు వచ్చేందుకు ఆయనకు పాస్పోర్టు మంజూరు చేస్తున్నట్లు న్యాయస్థానం వెల్లడించింది. కేటీఆర్ పేరెత్తకుండా తీవ్రంగా విరుచుకుపడిన కవిత.. కొత్త పార్టీపై స్పందన

## బీఆర్ఎస్' మా పై దుష్ప్రచారం చేస్తోంది: చంద్రబాబు



టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ఏపీ సీఎం చంద్రబాబు.. తాజాగా తెలంగాణ ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ పై సీరియస్ కామెంట్లు చేశారు. బీఆర్ఎస్ నాయకులు తమ పై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికైన ఆయన మహానాడు వేదిక పై మాట్లాడుతూ.. కర్నూలు జిల్లా బనకచర్లలో నిర్మించే భారీప్రాజెక్టు అంశాన్ని ప్రస్తావించారు. గోదావరి జలాలను పోలవరం ద్వారా.. మళ్లించి.. బనకచర్లలో నిల్వ చేసి.. కర్నూలు సహా రాయలసీమ ప్రాంత ప్రజలకు అందించాలన్నది తమ సంకల్పంగా చెప్పుకొచ్చారు. దీనికి సంబంధించిన డీపీఆర్ కూడా రెడీ అయిందన్న చంద్రబాబు.. కేంద్రంతోనూ పలుమార్లు చర్చించామని.. దీనికి త్వరలోనే అనుమతులు వచ్చే అవకాశం ఉందన్నారు. కానీ, దీనిపై బీఆర్ఎస్ నాయకులు విష ప్రచారం చేస్తున్నట్టు తెలిపారు. "గోదావరి జలాలు సముద్రంలో కలుస్తుంటే.. వాటిని వాడుకునేందుకు మేం ప్రాజెక్టు కట్టుకుంటున్నాం. దీనిని కూడా అడ్డుకునేందుకు కుట్రలు చేస్తున్నారు. బీఆర్ఎస్ కు నేను ఒక్కటే చెబుతున్నా.. సముద్రంలో పోయే నీటిని వాడుకుంటే తప్పా? ప్రజలకు మేలు చేస్తే ఓర్చుకోలేరా?" అని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ తప్పుడు ప్రచారాలను ఆపాలని సూచించారు. బనకచర్లతో తెలంగాణకు ఎలాంటి నష్టం జరగదని, సముద్రంలోకి పోయే నీటిని వాడుకుంటే తప్పేంటి? అని చంద్రబాబు ప్రశ్నించారు. బనకచర్ల ప్రాజెక్టును పూర్తి చేయడం ద్వారా రాయల సీమను సస్యశ్యామలం చేయనున్నట్టు చంద్రబాబు వెల్లడించారు. దీనికి కేంద్రం కూడా అనుమతి ఇచ్చేందుకు సిద్ధంగా ఉందన్నారు. ఇక, ఏ ప్రాజెక్టు కట్టినా.. దాని ద్వారా రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు బాగుండాలనేదే తమ ఉద్దేశమని చంద్రబాబు పేర్కొన్నారు. తనకు స్వార్థం లేదన్నారు. తెలుగు ప్రజల కోసమే పని చేస్తున్నానని వ్యాఖ్యానించారు.

**ఏం జరిగింది?**

కర్నూలు జిల్లా బనకచర్లలో భారీ ప్రాజెక్టు కట్టాలనేది చంద్రబాబు ప్రభుత్వనిర్ణయం దీనికి 80 వేల కోట్ల వరకు ఖర్చు అవుతుంద ని అంచనా వేశారు. అయితే.. దీనివల్ల తమకు ముప్పు వస్తుందని తెలంగాణలోనికాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రానికి ఇప్పటికే రిప్రజం టేషన్ ఇచ్చింది. సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా కేంద్రానికి లేఖ రాశారు. అంతేకాదు.. దీనిని అడ్డుకుంటామని మంత్రులు కూడా ప్రకటించారు. ఇక, బీఆర్ఎస్ నేత కేటీఆర్ కూడా.. ఏపీ బనకచర్ల కట్టేందుకు సిద్ధమైతే.. రేవంత్ రెడ్డి కళ్లు మూసుకున్నారని గతంలో వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలను ప్రస్తావించిన చంద్రబాబు బీఆర్ ఎస్‌పై విమర్శలు గుప్పించారు.

## కవిత ఫైరింగ్: టార్గెట్ కేటీఆర్

**TG: BRSలో ప్రకంపనలు మొదలయ్యాయి.**



తనపై వస్తున్న ఆరోపణలపై కవిత ఘాటుగా స్పందించారు. పరోక్షంగా కేటీఆర్ను ప్రస్తావిస్తూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ట్వీట్లు చేస్తే సరిపోతుందా అని విరుచుకుపడ్డారు. దీంతో పార్టీ విచ్ఛిన్నానికి బీజం పడిందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. కవితపై కొన్ని రోజులుగా వస్తున్న ఆరోపణలపై కేటీఆర్ స్పందించకపోవడంతో ఆమె కేటీఆర్నే టార్గెట్ చేసిందని విశ్లేషకులు పేర్కొంటున్నారు.

# గద్దర్ అవార్డులను ప్రకటించిన జయసుధ, దిల్ రాజు... ఉత్తమ నటుడు అల్లు అర్జున్!

**తెలంగాణలో 'గద్దర్ ఫిల్మ్ అవార్డుల'ను ప్రకటించిన ప్రభుత్వం - 14 సంవత్సరాల సుదీర్ఘ విరామం తర్వాత మళ్లీ సినీ పురస్కారాలు**

**జ్యూరీ ఛైర్‌పర్సన్ జయసుధ, ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు వివరాల వెల్లడి - 2024 ఉత్తమ చిత్రంగా 'కల్కి 2898 ఏడీ' ఎంపిక**

**'పుష్ప 2' చిత్రానికిగానూ అల్లు అర్జున్‌కు ఉత్తమ నటుడి పురస్కారం - ఎన్టీఆర్, రఘుపతి వెంకయ్య వంటి ప్రముఖుల పేర్లతో ప్రత్యేక అవార్డులు**




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందించనున్న 'గద్దర్ ఫిల్మ్ అవార్డుల'ను జ్యూరీ ఛైర్‌పర్సన్, ప్రముఖ నటి జయసుధ ప్రకటించారు. గురువారం ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజుతో కలిసి ఆమె మీడియా సమావేశంలో ఈ వివరాలను వెల్లడించారు. సుమారు 14 సంవత్సరాల విరామం అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ఈ సినిమా పురస్కారాలను ప్రకటించడం గమనార్హం. ప్రజా వాగ్గేయకారుడు గద్దర్ స్మారకార్థం ఈ అవార్డులకు ఆయన పేరు పెట్టారు. ఈ అవార్డుల కోసం మొత్తం 1248 నామినేషన్లు వచ్చినట్లు జయసుధ తెలిపారు. వీటిని జ్యూరీ సభ్యులు క్షుణ్ణంగా పరిశీలించి విజేతలను ఎంపిక చేశారని వివరించారు. 2014 జూన్ నుండి 2023 డిసెంబర్ 31 వరకు విడుదలైన చిత్రాలకు సంబంధించి, ప్రతి ఏడాదీ ఒక ఉత్తమ చిత్రానికి అవార్డు ప్రకటిస్తున్నారు. అలాగే, 2014 నుండి 2023 మధ్య సెన్సార్ పూర్తి చేసుకున్న చిత్రాలను ఇతర కేటగిరీల కింద పరిగణనలోకి తీసుకున్నారు. ఇక 2024 సంవత్సరానికి సంబంధించి అన్ని విభాగాల్లోనూ అవార్డులను ప్రకటించారు. ఈ పురస్కారాల్లో తెలుగు చిత్రాలతో పాటు ఉర్దూ సినిమాలకు కూడా ప్రాధాన్యత కల్పించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఉత్తమ దర్శకుడు, ఉత్తమ నటీనటులతో పాటు మొత్తం 21 మందికి వ్యక్తిగత, స్పెషల్ జ్యూరీ అవార్డులను అందించనున్నారు. వీటితో పాటు తెలుగు సినిమాకు సేవలందించిన లెజెండ్స్ గౌరవార్థం ఎన్టీఆర్, పైడి జయరాజ్, బీఎన్ రెడ్డి, నాగిరెడ్డి-చక్రపాణి, కాంతారావు, రఘుపతి వెంకయ్య వంటి వారి పేర్లతో ప్రత్యేక పురస్కారాలను కూడా ఏర్పాటు చేసినట్లు జయసుధ, దిల్ రాజు వెల్లడించారు. ఈ అవార్డుల ప్రదానోత్సవ తేదీని త్వరలోనే ప్రకటిస్తామని నిర్వాహకులు తెలిపారు.

**2024 సంవత్సరానికి ప్రకటించిన కొన్ని ప్రధాన అవార్డులు:**

మొదటి ఉత్తమ చిత్రం: కల్కి 2898 ఏడీరెండో ఉత్తమ చిత్రం: పొట్టేల్మూడో ఉత్తమ చిత్రం: లక్కీ భాస్కర్ఉత్తమ నటుడు: అల్లు అర్జున్ (పుష్ప 2)ఉత్తమ నటి: నివేతా థామస్ (35 ఇది చిన్న కథ కాదు)ఉత్తమ దర్శకుడు: నాగ్ అశ్విన్ (కల్కి)ఉత్తమ సహాయ నటుడు: ఎస్.జె. సూర్య (సరిపోదా శనివారం)ఉత్తమ సహాయ నటి: శరణ్య ప్రదీప్ (అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్)ఉత్తమ సంగీత దర్శకుడు: భీమ్స్ (రజాకార్)ఉత్తమ నేపథ్య గాయకుడు: సిద్ శ్రీరామ్ (ఊరి పేరు భైరవకోన %-% 'నిజమే నే చెబుతున్నా' పాటకు)ఉత్తమ నేపథ్య గాయని: శ్రేయ ఘోషల్ (పుష్ప 2 %-% 'సూసేకి అగ్గిరవ్వ కళ్లెత్తితే' పాటకు)ఉత్తమ హాస్య నటులు: సత్య, వెన్నెల కిషోర్ (మత్తు వదలరా 2)ఉత్తమ బాల నటులు: మాస్టర్ అరుణ్ దేవ్ (35 ఇది చిన్న కథ కాదు), బేబీ హారికఉత్తమ కథా రచయిత: చంద్రబోస్ (రాజూ యాదవ్)ఉత్తమ సినిమాటోగ్రాఫర్: విశ్వనాథ్ రెడ్డి (గామి).

# ED: అంతిమ లబ్ధిదారునికి నగదు ఎలా చేరవేశారు

**రాజ్ కెసిరెడ్డిని ప్రశ్నించిన ఈడీ మద్యం కేసులో కీలక నిందితుడు రాజ్ కెసిరెడ్డి**

**వాంగ్మూలాన్ని ఈడీ అధికారులు నమోదు చేశారు. - విజయవాడ: మద్యం కేసులో కీలక నిందితుడు రాజ్**

కెసిరెడ్డి వాంగ్మూలాన్ని ఈడీ అధికారులు నమోదు చేశారు. నిన్న ఉదయం 10 నుంచి సాయత్రం 5గంటల వరకు ఈడీ అధికారులు జైల్లో రాజ్ కెసిరెడ్డి నుంచి సమాచారం రాబట్టారు. మద్యం కేసులో నగదు అక్రమ రవాణాపై కెసిరెడ్డిని ప్రశ్నించారు. ఇద్దరు ఈడీ అధికారులు ఏడు గంటల పాటు రాజ్ కెసిరెడ్డి ద్వారా మద్యం కుంభకోణం నగదు లావాదేవీలు రాబట్టారు. సుమారు 100 ప్రశ్నలు అడిగి స్టేట్ మెంట్ రికార్డ్ చేసినట్లు సమాచారం. మద్యం కుంభకోణంలో నెట్ వర్క్ ద్వారా కమీషన్ రూపంలో వసూలు చేసిన నగదు ఎక్కడెక్కడ పెట్టుబడులు పెట్టారు? ఏ రంగాల్లో ఎంతెంత ఇన్వెస్ట్ చేశారు? ఎన్ని బ్యాంక్ ఖాతాలు వినియోగించారు? ఏ విధంగా నగదును అక్రమ రవాణా చేశారు? మద్యం కుంభకోణంలో వచ్చిన నగదుతో ఎక్కడెక్కడ ఆస్తులు కొనుగోలు చేశారు? అంతిమ లబ్ధిదారునికి నగదును ఎలా చేరవేశారు? అనే విషయాలకు సంబంధించి ప్రశ్నలను సంధించి రాజ్ కెసిరెడ్డి నుంచి వాంగ్మూలం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే మద్యం స్కామ్లో జరిగిన అక్రమ లావాదేవీలపై మనీ లాండరింగ్ యాక్ట్ ప్రకారం ఈడీ కేసు నమోదు చేసింది.



# జూన్ 4న వెన్నుపోటు దినం..విజయవంతం చేయాలని పిలుపునిచ్చిన సజ్జల

**జూన్ 4న వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్న వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి**

**పార్టీ నేతలతో టెలికాన్ఫరెన్స్**




ఎన్నికల హామీలపై ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ఈ నిరసన కార్యక్రమమని వెల్లడిరాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ (తెదేపా) అధినేత చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం కొలువుదీరి ఏడాది పూర్తవుతోంది. 2024 జూన్ 4న ఎన్నికల ఫలితాలు వెలువడగా, జూన్ 12న ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేశారు. అయితే, ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి ఏడాది గడుస్తున్నా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను సంపూర్ణంగా నెరవేర్చలేదని వైకాపా ఆరోపిస్తోంది. ఈ నేపథ్యంలో, ఎన్నికల ఫలితాలు వెలువడిన జూన్ 4వ తేదీని 'వెన్నుపోటు దినం'గా నిర్వహించాలని వైకాపా అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపునిచ్చారని ఆ పార్టీ కీలక నేత సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు. వైకాపా రీజనల్ కోఆర్డినేటర్లు, పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలతో పాటు ఇతర ముఖ్య నేతలతో బుధవారం సజ్జల రామకృష్ణారెడ్డి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను నిలువునా మోసం చేసిందని విమర్శించారు. ఈ ఏడాది పాలనలో ప్రజలకు వెన్నుపోటు పొడిచిందని ఆరోపించారు. ప్రజల తరపున ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు జూన్ 4న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో 'వెన్నుపోటు దినం' కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని సజ్జల కోరారు. ఈ నిరసన కార్యక్రమాల్లో భాగంగా జిల్లా కలెక్టర్లకు, నియోజకవర్గ స్థాయి అధికారులకు వినతి పత్రాలు సమర్పించాలని సజ్జల సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులతో పాటు ప్రజలను కూడా భాగస్వామ్యం చేసేలా విస్తృతంగా ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి సంబంధించి వైకాపా పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తామని ఆయన వెల్లడించారు.

# ట్రంప్‌కు షాక్.. కీలక పదవికి ఎలాన్ మస్క్ గుడ్‌బై

**డోజ్ పదవికి మస్క్ రాజీనామా - తన షెడ్యూల్ ముగిసిందన్న మస్క్**

**అధ్యక్షుడు ట్రంప్‌కు కృతజ్ఞతలు - ఎక్స్ ద్వారా అధికారిక ప్రకటన**

టెస్లా అధినేత ఎలాన్ మస్క్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. అమెరికా ప్రభుత్వంలో తాను నిర్వహిస్తున్న డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియెన్సీ (డోజ్) ఛైర్మన్ పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో ఈ ఉదయం ఒక ప్రకటన విడుదల చేశారు. అమెరికా ప్రభుత్వంలో ప్రత్యేక ప్రభుత్వ ఉద్యోగిగా సేవలందించే కాలపరిమితి ముగిసిందని మస్క్ తన ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వంలో అనవసరపు ఖర్చులను తగ్గించే బృహత్తర కార్యక్రమంలో తనకు అవకాశం కల్పించినందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. డోజ్ విభాగం భవిష్యత్తులో మరింత పటిష్టంగా పనిచేసి, తన లక్ష్యాలను చేరుకుంటుందని మస్క్ ఆశాభావం వ్యక్తం చేశారు. డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రభుత్వ కార్యకలాపాల్లో సమూలమైన మార్పులు తీసుకురావడం, ప్రభుత్వ విభాగాల్లో జరుగుతున్న వృథా ఖర్చులను అరికట్టడం ప్రధాన లక్ష్యాలుగా డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియెన్సీ (డోజ్)ని ఏర్పాటు చేశారు. దీనికి మస్క్‌ను ఛైర్మన్‌గా నియమించింది. మస్క్ నేతృత్వంలో ఈ విభాగం ప్రభుత్వ వ్యయ నియంత్రణకు పలు చర్యలు చేపట్టింది.




# బంగాళాఖాతంలో వాయుగుండం



వాయవ్య బంగాళాఖాతంలో వాయుగుండం ఏర్పడింది. పారాదీప్‌కు తూర్పు ఈశాన్యంగా 190 కిలోమీటర్ల దూరంలో ఇది ఏర్పడింది. 24 గంటల్లో ఉత్తర కోస్తాలో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణం శాఖ తెలిపింది. దక్షిణ కోస్తాలో కొన్ని చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశముంది. తీరం వెంట కోస్తా జిల్లాల్లో 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని పేర్కొంది.

# పార్టీ పనులు సగం నేనే చేస్తున్నా: కవిత

**TG: బీఆర్ఎస్ MLC కవిత స్వరం పెంచారు**

'కేసీఆర్కు నేను రాసిన లేఖను ఎవరు లీక్ చేశారో చెప్పాలి. ఇంటర్నెల్ కమ్యూనికేషన్ కోసం లేఖ రాస్తే దాన్ని ఎందుకు బయటపెట్టారు. పార్టీ పనులు సగం నేనే చేస్తున్నా. నేను కడుపులో బిడ్డను పెట్టుకుని తెలంగాణ కోసం పోరాడాను. ఇప్పుడు ఆ పార్టీని బీజేపీలో విలీనం చేయాలని చూస్తున్నారు. క్షేత్రస్థాయిలో ఉద్యమాలు లేకుండా సోషల్ మీడియాలో పోస్టులు సరిపోతాయా' అని ప్రశ్నించారు.



# ఆల్విన్ కాలనీ డివిజన్ నుండి జైహింద్ సభకు కాంగ్రెస్ పార్టీ నాయకులతో తరలివెళ్లిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

ఆపరేషన్ సిందూర్ ను రాజకీయంగా వాడుకుంటున్న బీజేపీని ఎండగట్టడం, భారత్-పాకిస్థాన్ కాల్పుల విరమణ పై ట్రంప్ వ్యాఖ్యలకు మౌనంగా ఉన్న ప్రధాని మోడీ తీరును విమర్శించడం, సైనికులకు సంఘీభావం తెలపడమే లక్ష్యంగా ఏఐసీసీ ఇచ్చిన పిలుపు మేరకు బాచుపల్లి రోడ్డులో నిర్వహిస్తూ ముఖ్యఅతిధిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పాల్గొంటున్న జైహింద్ యాత్ర సభ కార్యక్రమానికి ఆల్విన్ కాలనీ డివిజన్ తరపునుండి డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లతో కలిసి తరలి వెళ్లి పాల్గొన్నారు.

# కేసీఆర్ నా లీడర్.. నా డిమాండ్ ఇదే: కవిత



TG: BRS పార్టీలో తనకు కేసీఆర్ తప్ప ఇంకెవ్వరు నాయకుడు లేరని పరోక్షంగా కేటీఆర్ను కవిత టార్గెట్ చేశారు. కేసీఆర్లా తాను తిక్కన్నని, ఎవరికీ భయపడనని స్పష్టం చేశారు. 25 ఏళ్ల నుంచి తండ్రికి లేఖలు రాస్తున్నానని, ఆయన చదివి చించేస్తారని చెప్పారు. కానీ ఈ సారి తాను రాసిన లేఖ బయటకు ఎలా వచ్చిందని నిలదీశారు. తనకు ఒక్క విషయం చెప్పాలని, తన లేఖను లీక్ చేసింది ఎవరో బయటపెట్టాలని ఆమె డిమాండ్ చేశారు.

# నాపై తప్పుడు వార్తలను పార్టీ ఎందుకు ఖండించలేదు : కవిత

TG: BRS చేయాల్సిన సగం పనులను జాగృతి తరపున తాను చేస్తున్నానని MLC కవిత చెప్పారు. తనపై వస్తున్న తప్పుడు వార్తలను పార్టీ ఎందుకు ఖండించడం లేదని నిలదీశారు. దూతలను పంపి రాయబారాలు చేస్తే ఏం లాభమని ప్రశ్నించారు.



KCRకు నోటీసు లొస్తే ఎవరూ స్పందించలేదని, మరో నేతకు వస్తే ఎందుకు హంగామా చేశారంటూ ఫైరయ్యారు. పార్టీలో కోవర్టులు ఉన్నారని ఒప్పుకు ఒటున్నప్పుడు వాళ్లను ఎందుకు పక్కన పెట్టడం లేదని దుయ్యబట్టారు.

## పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన పురేందర్ రెడ్డి



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

పి ఎస్ సి చైర్మన్ శేర్లింగంపల్లి శాసనసభ్యులు అరికెపూడి గాంధీ శ్యామలాదేవి ఆదర్శ దంపతుల 40 సంవత్సర వివాహ వార్షికోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భముగా సంజీవరెడ్డి ఆధ్వర్యంలో రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురంధర్ రెడ్డి శివసాగర్, చంద్రమౌళి సాగర్, సంపత్, లక్ష్మి, నరసయ్య, శ్రీనివాస్ రెడ్డి, మల్లయ్య, చంద్రమౌళి, తదితరులు ఎమ్మెల్యే దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు, సంజీవరెడ్డి పురంధర్ రెడ్డి ఆదర్శ దంపతులకు అష్ట ఐశ్వర్యాలతో ఆరోగ్యాలతో నిండు 100 సంవత్సరాలు ఆరోగ్యంగా చిరునవ్వుతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు.

## కూకట్పల్లి నుండి జైహింద్ సభకు తరలి వెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**



ఎఐసిసి ఆదేశాల మేరకు జైహింద్ యాత్ర టిపిసిసి ఆధ్వర్యంలో గురువారం బాచుపల్లిలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులతోపాటు టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏఐసీసీ ఇంచార్జ మీనాక్షి నటరాజ్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ఆధ్వర్యంలో నియోజకవర్గం నుంచి భారీ ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు ర్యాలీగా తరలి వెళ్లి సభ విజయవంతం కావడానికి తమ వంతు కృషి చేశారు. బాచుపల్లి పిఎన్ఆర్ కాలేజీ నుంచి సభాస్థలి వరకు రమేష్ ముందుండి కార్యకర్తలను నడిపించారు. సభ విజయవంతం కావడంతో కూకట్పల్లి పార్టీ కార్యకర్తలను నాయకులను ఆయన అభినందించారు.

## చైనా విద్యార్థుల వీసాల రద్దు? ట్రంప్ సర్కార్ మరో నిర్ణయం



ట్రంప్ అడ్మినిస్ట్రేషన్ ఈరోజు అన్నీ సంలచన నిర్ణయాలే తీసుకుంటోంది. ఇప్పటికే విదేశీయుల వీసాల మీద కఠిన నిబంధనలు అమలు చేస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పుడు తాజాగా చైనా విద్యార్థులను వీసాలను రద్దు చేయాలని ఆలోచిస్తోంది.

## బాలనగర్ డివిజన్లో పెండింగ్ పనులను పూర్తి చేయండి



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని బాలానగర్ డివిజన్ లో పెండింగ్ లో ఉన్న పనులపై కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ్ చౌహాన్ తో కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి సమావేశమయ్యారు. అనంతరం బాలానగర్ లో పెండింగ్లో ఉన్న ఫుట్ ఓవర్ బ్రిడ్జి,దాసరి బస్తి లో కమ్యూనిటీ హాల్,దిల్ కుష్ నగర్ లో స్ట్రోమ్ వాటర్, డ్రైన్, అంతర్గత రోడ్ల పనులు త్వరగా ప్రారంభించాలని వినతి పత్రం ద్వారా జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు.

## నేడు జమ్మూకాశ్మీర్కు అమిత్



కేంద్ర హోంమంత్రి అమిత్ ఈరోజు (గురువారం) జమ్మూకాశ్మీర్లో పర్యటించనున్నారు. ఎల్జీ, ఆర్మీ అధికారులతో ఆయన ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించనున్నారు. అమర్నాథ్ యాత్ర భద్రతా ఏర్పాట్లపై చర్చించనున్నారు. భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో అమిత్ జమ్మూకాశ్మీర్కు వస్తుండటంతో అధికారులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# పాకిస్థాన్‌కు ఉగ్రవాదంతో సంబంధాలున్నాయి

**రియాద్‌లో అసదుద్దీన్ ఒవైసీ సంచలన వ్యాఖ్యలు...**

**ఉగ్రవాదానికి పాకిస్థాన్ మద్దతుపై రియాద్‌లో అసదుద్దీన్ ఒవైసీ తీవ్ర వ్యాఖ్యలు**

**పాక్‌ను వెంటనే ఎఫ్ఏటీఎఫ్ గ్రే లిస్ట్‌లో చేర్చాలని డిమాండ్**

**పాక్ ఆర్మీ చీఫ్ పక్కన ఉగ్రవాది ఉన్న ఫొటోనే నిదర్శనమన్న ఒవైసీ**

**26/11 ముంబై దాడుల సూత్రధారి సాజిద్ మీర్‌పై పాక్ అబద్ధాలు చెప్పిందన్న ఎంపీ**

**భారత్ ఇచ్చిన ఆధారాలపై పాక్ చర్యలు తీసుకోలేదని విమర్శ**




'ఆపరేషన్ సిందూర్' ద్వారా ఉగ్రవాదంపై భారత్ పోరును వివరిస్తున్న అఖిలపక్ష బృందం పాకిస్థాన్‌కు ఉగ్రవాదంతో స్పష్టమైన సంబంధాలున్నాయని, ఇందుకు తిరుగులేని ఆధారాలున్నాయని ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ సంచలన ఆరోపణలు చేశారు. సౌదీ అరేబియా రాజధాని రియాద్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఉగ్రవాద సంస్థలకు నిధులు అందకుండా చేయాలంటే పాకిస్థాన్‌ను మళ్లీ ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్ ఫోర్స్ (ఎఫ్ఏటీఎఫ్) గ్రే లిస్ట్‌లో చేర్చాలని డిమాండ్ చేశారు. కిస్థాన్ ఆర్మీ చీఫ్ అసీమ్ మునీర్‌కు ఫీల్డ్ మార్షల్ హోదా కల్పించిన కార్యక్రమానికి సంబంధించిన ఓ ఫొటోను ఒవైసీ ప్రస్తావించారు. ఆ కార్యక్రమంలో అసీమ్ మునీర్ పక్కనే అమెరికా గుర్తించిన ఉగ్రవాది మహమ్మద్ ఎహసాన్ కూర్చున్నాడని, ఫీల్డ్ మార్షల్‌తో కరచాలనం చేస్తున్న ఫొటోలు కూడా ఉన్నాయని ఆయన తెలిపారు. "పాకిస్థాన్‌కు ఉగ్రవాదంతో సంబంధాలున్నాయనడానికి ఇది స్పష్టమైన నిదర్శనం. ఈ ఉగ్రవాద సంస్థలకు నిధులు అందకుండా నియంత్రించాలంటే పాకిస్థాన్‌ను ఎఫ్ఏటీఎఫ్ గ్రే లిస్ట్‌లో చేర్చాలి" అని ఒవైసీ అన్నారు. పాకిస్థాన్‌లో ఉగ్రవాద సంస్థలు వర్ధిల్లుతున్నాయని, వాటికి శిక్షణ ఇస్తున్నారని, భారత్‌లో అస్థిరత సృష్టించి, హిందూ-ముస్లింల మధ్య ఘర్షణలు రెచ్చగొట్టడమే వాటి లక్ష్యమని ఆయన ఆరోపించారు. సాజిద్ మీర్ విషయంలో పాక్ అబద్ధాలు 26/11 ముంబై దాడుల తర్వాత భారత దర్యాప్తు సంస్థలు అన్ని ఆధారాలను ఇస్లామాబాద్‌కు అందించినా పాకిస్థాన్ ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఒవైసీ గుర్తుచేశారు. "ఎఫ్ఏటీఎఫ్ గ్రే లిస్ట్‌లో పెట్టిన తర్వాతే ఉగ్రవాద విచారణలో పాకిస్థాన్ కొంత కదిలింది" అని ఆయన తెలిపారు. ముంబై దాడుల ప్రధాన నిందితుడు సాజిద్ మీర్ విషయంలో పాకిస్థాన్ అబద్ధాలు చెప్పిందని అన్నారు. "జర్మనీలో జరిగిన ఓ సమావేశంలో సాజిద్ మీర్‌ను దోషిగా నిర్ధారించాలని భారత్ కోరితే, అతను చనిపోయాడని పాకిస్థాన్ చెప్పింది. కానీ, ఆ తర్వాత ఎఫ్ఏటీఎఫ్ కమిటీ ముందుకొచ్చి సాజిద్ మీర్ బతికే ఉన్నాడని చెప్పింది. సాజిద్ మీర్‌కు భారత కోర్టులు 5-10 ఏళ్ల శిక్ష విధించాయని, ప్రధాన దోషులు మాత్రం ఇంకా స్వేచ్ఛగా తిరుగుతున్నారని పాకిస్థాన్ ప్రభుత్వం ప్రచారం చేస్తున్న వదంతులను కూడా ఆయన ఖండించారు. "వారికి మనీ లాండరింగ్ కేసులో శిక్ష పడింది, ఉగ్రవాదం కేసులో కాదు" అని ఒవైసీ స్పష్టం చేశారు. 26/11 దాడుల సమయంలో ఉగ్రవాదులు పాకిస్థాన్‌లోని తమ హ్యాండ్లర్లతో జరిపిన సంభాషణలను భారత దర్యాప్తు సంస్థలు రికార్డు చేసి, ఆధారాలుగా ఇస్లామాబాద్‌కు అందించాయని ఒవైసీ తెలిపారు. "భారత న్యాయవ్యవస్థ అన్ని ప్రక్రియలను అనుసరించి అజ్మల్ కసబ్‌కు మరణశిక్ష విధించింది. అతను ఎన్నో విషయాలు వెల్లడించాడు. పాకిస్థాన్‌లో కూర్చుని ఫైవ్ స్టార్ హోటళ్లలో భారతీయులను చంపుతున్న ఉగ్రవాదులతో మాట్లాడుతున్న సంభాషణలను మన ఏజెన్సీలు రికార్డు చేశాయి. ధైర్యం కోల్పోవద్దని, వీలైనంత ఎక్కువ మంది భారతీయులను చంపితే స్వర్గానికి వెళ్తారని ఆ సంభాషణల్లో స్పష్టంగా చెప్పారు" అని ఒవైసీ పేర్కొన్నారు. 2016లో పఠాన్‌కోట్‌లోని భారత వైమానిక స్థావరంపై దాడి జరిగిన తర్వాత, ప్రధాని నరేంద్ర మోదీ ఆహ్వానం లేకుండానే పాకిస్థాన్‌కు వెళ్లారని, ఆధారాల కోసం పాకిస్థాన్ తన బృందాన్ని భారత్‌కు పంపాలని కోరినా ఎలాంటి ప్రయోజనం లేకపోయిందని ఒవైసీ గుర్తు చేశారు. "పఠాన్‌కోట్ దాడి జరిగింది. మా ప్రధాని ఆఫ్ఘనిస్థాన్ నుంచి నవాజ్ షరీఫ్ ఇంటికి ఆహ్వానం లేకుండా వెళ్లారు. ఆ సమయంలో నేను ఆయన పర్యటనను విమర్శించాను. ప్రతిపక్ష పార్టీలు కూడా విమర్శించాయి. మన వైమానిక స్థావరంపై దాడి జరిగింది, మనం చాలా మంది సైనికులను కోల్పోయాం" అని ఒవైసీ అన్నారు. "పాకిస్థాన్‌కు ఆధారాలు కావాలంటే, మీరే (పాకిస్థాన్) సొంత బృందాన్ని పంపండి అని ప్రధాని చెప్పారు. ఏ దేశమైనా పొరుగు దేశ గూఢచార సంస్థను ఆహ్వానిస్తుందా? వారిని ఆహ్వానించారు, అన్ని రికార్డులు ఇచ్చారు, అయినా ఏమీ కదల్లేదు, ఏమీ జరగలేదు. పాకిస్థాన్‌తో ఎందుకు మాట్లాడకూడదు అనే ప్రశ్న వస్తే, పాకిస్థాన్‌లో ఎవరితో మాట్లాడాలి?" అని ఆయన నిలదీశారు.

**ఆపరేషన్ సిందూర్'కు ప్రపంచస్థాయి ప్రచారం**

బీజేపీ ఎంపీ బైజయంత్ పండా నేతృత్వంలోని ఈ అఖిలపక్ష ప్రతినిధి బృందంలో ఒవైసీతో పాటు నిషికాంత్ దూబే (బీజేపీ), ఫాంగ్నోన్ కొన్యాక్ (బీజేపీ), రేఖా శర్మ (బీజేపీ), సత్నం సింగ్ సంధు, గులాం నబీ ఆజాద్, రాయబారి హర్ష్ ష్రింగ్లా ఉన్నారు. 'ఆపరేషన్ సిందూర్' పై భారత ప్రపంచ ప్రచార కార్యక్రమంలో భాగంగా ఈ బృందాలు, ఉగ్రవాదంపై న్యూఢిల్లీ వైఖరిని, దానిపై పోరాటాన్ని అంతర్జాతీయ భాగస్వామ్య దేశాలకు వివరిస్తున్నాయి.

# టీడీపీ మహానాడుపై జగన్ కామెంట్స్

**మహానాడు పెద్ద డ్రామా, చంద్రబాబు ఫోటోలకు ఫోజులు ఇస్తున్నారన్న వైఎస్ జగన్**

**కడపలో మహానాడు నిర్వహించడం, తనను తిట్టడం హీరోయిజం కాదన్న జగన్**

**హీరోయిజం అంటే ఎన్నికల హామీలను నేరవేర్చడం, అది చంద్రబాబు వల్ల కాదన్న జగన్**




మహానాడు ఒక పెద్ద డ్రామా అని, చంద్రబాబు నాయుడు ఫోటోలకు ఫోజులిస్తున్నారని మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విమర్శించారు. తెలుగుదేశం పార్టీ అంటే తెలుగు డ్రామాల పార్టీ అని ఎద్దేవా చేశారు. సూపర్ సిక్స్ పథకాలు ఏమయ్యాయని ప్రజలు అడుగుతున్నారని, రాష్ట్రంలో ఏ ఇంటికైనా ఆ పార్టీ నేతలు వెళ్లి తాము ఈ పని చేశామని ధైర్యంగా చెప్పుకోగలరా అని జగన్ ప్రశ్నించారు. తాడేపల్లిలోని వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం ఆయన పార్టీ స్థానిక సంస్థల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ.. కడపలో మహానాడు నిర్వహించడం హీరోయిజం కాదని, తనను తిట్టడం అంతకన్నా హీరోయిజం కాదని అన్నారు. హీరోయిజం అంటే ఇచ్చిన హామీలను నెరవేర్చడమేనని, వాటిని చంద్రబాబు నెరవేర్చలేదని విమర్శించారు. సూపర్ సిక్స్, సెవెన్ పథకాలను గాలికి వదిలివేశారని, 143 హామీలను పూర్తిగా పక్కన పెట్టారని విమర్శించారు. ఉచిత బస్సు ప్రయాణం కోసం మహిళలు ఎదురుచూస్తున్నారని అన్నారు. గ్యాస్ సిలెండర్లను సరిగా ఇవ్వలేకపోతున్నారని దుయ్యబట్టారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువులు అటకెక్కాయని, సీబీఎస్ఈ, టోఫెల్, నాడు-నేడు, పిల్లల ట్యాబ్‌లు అన్నీ ఆగిపోయాయని మండిపడ్డారు. తమ హయాంలో ప్రతి మూడు నెలలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వగా, ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి దీవెన సరిగ్గా లేవని, చదివించుకోలేక పిల్లలను పనులకు పంపే పరిస్థితులున్నాయని తెలిపారు. అమ్మఒడి పథకానికి మంగళం పాడారని అన్నారు. ఆరోగ్యశ్రీని పూర్తిగా నిర్వీర్యం చేశారని, రోగులకు ఆరోగ్యశ్రీ అందని పరిస్థితి నెలకొందని విమర్శించారు. ధాన్యానికి కనీస మద్దతు ధర లేదని, రైతుల బతుకులు దళారుల పాలయ్యాయని దుయ్యబట్టారు. వైఎస్సార్సీపీ హయాంలో తాము రూ. 2.73 కోట్లు డీబీటీ చేశామని, ఇప్పుడు చంద్రబాబు ఎందుకు చేయలేకపోతున్నారని జగన్ ప్రశ్నించారు.

# కవిత కోసమే తెలంగాణ కేబినెట్ విస్తరణ ఆలస్యం



తెలంగాణ రాజకీయాల్లో అనూహ్య మలుపులు చోటు చేసుకుంటున్నాయి. కాంగ్రెస్ పార్టీ మంత్రివర్గ విస్తరణ ఎందుకు చేయడం లేదన్నది చాలా మందికి సస్పెన్స్ గా ఉంది. బలమైన కారణాలు ఉన్నాయని అవేంటో తెలిస్తే అందరూ ఆశ్చర్యపోతారన్నట్లుగా తాజా పరిణామాలు జరుగుతున్నాయి. కేబినెట్లోకి కొత్తగా కవిత పేరు వినిపిస్తోంది. ఆరుగురు ఎమ్మెల్యేలతో కలిసి కవిత కాంగ్రెస్ లో చేరబోతున్నారని ఆమెకు మంత్రి పదవి ఇస్తారన్న ప్రచారం ఊపందుకుంది.

**ఆరుగురు ఎమ్మెల్యేలతో వెళ్తే మంత్రి పదవి**

కవిత కాంగ్రెస్ హైకమాండ్ ముందు ప్రతిపాదనలు పెట్టిందన్న ప్రచారం జరిగింది. ఆంధ్రజ్యోతి ఈ మేరకు ఓ కథనం రాసింది. దాన్ని కవిత ఖండించలేదు. కనీసం తన వివరణ అడగలేదని కోపగించుకున్నారు. జర్నలిజం కాదు..శాడిజమన్నారు. అంతా చెప్పారు కానీ ఆ స్టోరీలో నిజం లేదని మాత్రం అనలేదు. దాంతో ఆంధ్రజ్యోతి మరింత సమాచారం పచ్చింది. కవిత ఆరుగురు ఎమ్మెల్యేలతో కాంగ్రెస్ లో చేరే ప్రతిపాదన పెట్టారు. దానికి మంత్రి పదవి ఆఫర్ తీసుకున్నారు. అన్ని వైపుల నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చిందని ఆ కథనం సారాంశం.

**బీఆర్ఎస్ లో ఎప్పటికీ మంత్రి చాన్స్ రాదు!**

భారత రాష్ట్ర సమితిలో అసలు ప్రాధాన్యత లేదని కవిత భావిస్తున్నారు. నిజానికి ఆమెను రాజకీయాల నుంచి వైదొలగాలని ఒత్తిడి చేస్తున్నారు. అది సాధ్యమయ్యే పని కాదు. అందుకే తన దారి తాను చూసుకోవాలనుకుంటున్నారు. నేరుగా ముఖ్యమంత్రి కావడం కష్టం కాబట్టి మంత్రి పదవి ఆశలు పెట్టుకుని ఉండవచ్చు. ఎందుకంటే భారత రాష్ట్ర సమితిలో కూడా ఎప్పటికీ మంత్రి చాన్స్ రాదు. కేటీఆర్ సీఎం అయితే.. హరీష్ కు చాన్స్ వస్తుంది. కుటుంబసభ్యులకు మరో పోవా అని పక్కన పెడతారు. కేటీఆర్ మరో పవర్ సెంటర్ కు చాన్స్ ఇవ్వరు. ఎలా చూసినా బీఆర్ఎస్ లో ఆమె ప్రాధాన్యం చివరిలోనే ఉంటుంది.

**కవితను చేర్చుకుని కాంగ్రెస్ ప్రతీకారం తీర్చుకుంటుందా ?**

కాంగ్రెస్ పార్టీలో చేరడం అంటే.. కాస్త భిన్నంగా ఉంటుంది. నిజానికి బీఆర్ఎస్ ను.. కాంగ్రెస్ లో విలీనం చేయాల్సి ఉంది. కానీ కేసీఆర్ మోసం చేశారన్న ఆగ్రహం కాంగ్రెస్ హైకమాండ్ లో ఉంది. ఇప్పుడు కవితను చేర్చుకోవడం ద్వారా.. కేసీఆర్ కు టిట్ ఫర్ టాట్ సమాధానం ఇచ్చినట్లవుతుందన్న అభిప్రాయం ఉంది. కవిత తన కాంగ్రెస్ లో సంప్రదింపుల వార్తలను ఖండించి.. తాను బీఆర్ఎస్ లో ఉంటానని ప్రకటన చేసే వరకూ ఇలాంటి వార్తలు వస్తూ ఉంటాయి. కాంగ్రెస్ మంత్రి పదవుల్ని కూడా భర్తీ చేయాల్సి ఉంది.

# తండ్రులు దేవుళ్ళే.అన్నలే.?



రాజకీయాలకు బంధాలు, బంధుత్వాలు ఉండవని మరోసారి రుజువయ్యింది. తండ్రి చాటు బిడ్డలుగా రాజకీయంలోకి అడుగు పెట్టి ఇప్పుడు ఆ తండ్రినే కడుగుతున్న 'ముత్యం' ఒక వైపు ఉంటే, అన్న వదిలిన బాణంగా రాజకీయ అరంగేట్రం చేసి ఆ అన్ననే గుచ్చుతున్న 'బాణం' మరో వైపు చూస్తున్నాం.అయితే ఇక్కడ రెండు తెలుగుల రాష్ట్ర రాజకీయాలలో కేసీఆర్ కుమార్తె కవిత, వైఎస్ఆర్ ముద్దుల కూతురు షర్మిల ఇద్దరు ఒకే రైలు మీద ప్రయాణిస్తున్నారు అనిపిస్తుంది. కానీ ఇక్కడ ఇద్దరు ప్రయాణించేది ఒకే రైలు అయినప్పటికీ పట్టాలు మాత్రం వేరు వేరే.నేడు మీడియా ముందుకొచ్చిన కవిత తన తండ్రి కేసీఆర్ పై తన అన్న కేటీఆర్ పై తన అభిప్రాయాన్ని కుండబద్దలు కొట్టారు. అలాగే ఈ సుదీర్ఘ ప్రెస్ మీట్ లో కవిత చేసిన రెండు ప్రకటనలు కవిత భవిష్యత్ రాజకీయ విధానాన్ని చెప్పకనే చెప్పింది. నేను కేసీఆర్ నాయకత్వంలో మాత్రమే పని చేస్తాను, మరెవరిని నా నాయకుడిగా అంగీకరించాను.ఈ రెండు రాజకీయ ప్రకటనలను పరిశీలిస్తే కవిత బిఆర్ఎస్ భవిష్యత్ నాయకత్వాన్ని నేరుగా టార్గెట్ చేస్తుందని స్పష్టంగా తెలుస్తుంది. పార్టీలో కేసీఆర్ తరువాత స్థానం కేటీఆర్ దే అనేది పార్టీ ఆవిర్భావ వేడుకలో కేసీఆర్ అనధికారికంగా ప్రకటించేసారు.బిఆర్ఎస్ 25 వసంతాల వేడుక సందర్భంగా పార్టీ ఏర్పాటు చేసిన అన్ని ఫ్లెక్సీలలో కేసీఆర్ కు సమానంగా కేటీఆర్ కు స్థానం కల్పించారు. దీనికి తోడు కేసీఆర్ కుమార్తె గా కవిత కు ఒక్క ఫ్లెక్సీ లో కూడా చోటు కల్పించలేదు.ఇదే కవితకు బిఆర్ఎస్‌లో అభద్రతా భావాన్ని తీసుకువచ్చి ఉండవచ్చు. బిఆర్ఎస్ లో చీలిక తప్పదు, దానికి కారణం హరీష్ రావు అవుతారు అంటూ ఎప్పటి నుంచో తెలంగాణ రాజకీయాలలో పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతుంది. కానీ ఇప్పుడా చీలికకు కేసీఆర్ కుమార్తె కవిత కారణం అవ్వబోతున్నారా అనేలా నానాటికి పరిస్థితులు కేసీఆర్ చెయ్యి దాటి పోతున్నాయి.అయితే ఇక్కడ కవిత కేసీఆర్ నాయకత్వాన్ని తప్ప మరెవరి నాయకత్వాన్ని అంగీకరించను అంటూ బాహాటంగానే చెప్పడంతో, కేసీఆర్ దేవుడే కానీ ఆయన చుట్టూ దెయ్యాలు ఉన్నాయి అంటూ చెప్పిన మాటలో ఆ దెయ్యం మరెవరో కాదు అన్న కేటీఆరే నా అనే సందేహాలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి.అయితే ఇక్కడ కవిత తన తండ్రిని దేవుడిగా అభివర్ణిస్తూ కేసీఆర్ మద్దతుదారుల అభిమానాన్ని, కేసీఆర్ మద్దతును ఆశిస్తున్నారు. అలాగే ఇటు షర్మిల కూడా తన తండ్రి రాజకీయాన్ని కీర్తిస్తూనే తన అన్న జగన్ ను టార్గెట్ చేస్తూ ఉంటారు. కానీ ఇక్కడ ఈ ఇద్దరి వాదనలు ఒకేలా కనిపించినప్పటికీ పరిస్థితులు మాత్రం పూర్తి భిన్నమయినవి.ఇక్కడ షర్మిల తండ్రి వైఎస్ఆర్ ప్రాణాలతో లేరు, కాబట్టి సజీవంగా లేని వారి పై రాజకీయ విమర్శలు చేస్తూ రాజకీయం చెయ్యడానికి ఎవరు ముందుకు రారు. ప్రత్యర్థి పార్టీల నేతలు సైతం మరణించిన వారి పై రాజకీయాలు చేస్తూ తమ గౌరవాన్ని తగ్గించుకోరు. వైస్సార్ జిల్లా పేరును వైస్సార్ కడప జిల్లాగా మారుస్తూ వైస్సార్ కు తగిన గౌరవం ఇచ్చి ఇందుకు సరైన నిర్వచనం ఇచ్చారు సీఎం బాబు.కానీ ఇక్కడ కవిత విషయంలో కేసీఆర్ రాజకీయాలలో యాక్టీవ్ గానే ఉన్నారు. ప్రస్తుతం తెలంగాణ లో ప్రతిపక్ష నాయకుడి హోదాలో కేసీఆర్ రాజకీయ ప్రస్థానం సాగుతుంది. అయితే కేసీఆర్ ఫామ్ హౌస్ ఉంటున్నప్పటికీ పార్టీ అధినేతగా అంతిమ నిర్ణయం ఆయనదే అవుతుంది.కాబట్టి కేసీఆర్ కు కవితా.? కేటీఆర్.? అనే ప్రశ్న ఉత్పన్నమయితే అందుకు కేసీఆర్ తన చర్యలతో బదులు చెపుతారు. కానీ షర్మిల విషయానికి వస్తే వైస్ రాజశేఖర్ రెడ్డి మరణించడంతో ఆమె రాజకీయ ఎదుగుదలకు తల్లి విజయలక్ష్మి సాయమందించారు. కానీ ఇక్కడ కవితకు ఆ అవకాశం లేదనే చెప్పాలి. ఇలా ఈ ఇద్దరు కూడా ఒకే గూటి పక్షులు మాదిరి కనిపించినా రెండు వేరు వేరు జాతులు గానే పరిగణించాలి.ఈ ఇద్దరి కథలో కవితకు, షర్మిలకు తండ్రి దేవుడేఅన్న రాక్షసుడేఅలాగే అటు కేటీఆర్, జగన్ దృష్టిలో చెల్లెల్లు కవిత, షర్మిల వీరిద్దరూ వెన్నుపోటుదారులుగానే మిగులుతారు. రాజకీయంలో అవకాశం, అదృష్టంతో పాటుగా రాజకీయ కుట్రలు కూడా తప్పదనేది ఈ సంఘటనలతో రుజువవుతోంది.

## టారిఫ్లపై యూఎస్ కోర్టులో ట్రంప్‌కు చుక్కెదురు



టారిఫ్ల అంశంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్కు యూఎస్ కోర్టులో చుక్కెదురైంది. అత్యవసర పరిస్థితిలో మాత్రమే అధ్యక్షుడికి ఆర్థిక ఆంక్షలు విధించే అధికారం ఉంటుందని మాన్హాట్టన్ కోర్టు వ్యాఖ్యానించింది. ఈ నేపథ్యంలో టారిఫ్లను ఉపయోగించే భారత్, పాక్ల మధ్య ఉద్రిక్తతలను తగ్గించామని, వాణిజ్య చర్చలపై ఈ తీర్పు ప్రభావం ఉంటుందని అధికారులు కోర్టుకు విన్నవించారు. కాగా ఆ వాదనను న్యాయస్థానం తోసిపుచ్చింది.

## నిండా నిండిన జూరాల ప్రాజెక్టు.. 12 గేట్లు ఎత్తివేత




ఈసారి ముందస్తుగా రుతుపవనాల రాకతో తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. అదేవిధంగా మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలలో కురుస్తున్న వర్షాలకు కృష్ణానదిలో వరద పోటెత్తింది.భారీ వరదలతో జూరాల ప్రాజెక్టు నిండు కుండలా మారింది. దీంతో గురువారం (మే 29) మొత్తం 12 గేట్లు ఎత్తేశారు అధికారులు.పైనుంచి వస్తున్న వరదల కారణంగా మహబూబ్ నగర్ లో ఉన్న ప్రాజెక్టు పూర్తిగా నిండిపోయింది. గేట్లు మొత్తం ఎత్తేయడంతో ప్రాజెక్టు వద్ద ఔట్ ఫ్లో 82 క్యూసెక్కులుగా ఉంది. గేట్లన్నీ ఎత్తేయడంతో 82 వేల క్యూసెక్కుల నీరు దిగువకు శ్రీశైలం వైపు పరవళ్లు తొక్కుతోంది.ఈ సారి వర్షాలు ముందుగానే కురుస్తుండటంతో ప్రాజెక్టు చాలా తొందరగా నిండిందని అధికారులు చెబుతున్నారు. మే నెలలో జూరాల గేట్లు ఎత్తివేయడం ప్రాజెక్టు చరిత్రలోనే ఇది మొదటిసారి అని అధికారులు పేర్కొన్నారు.అరేబియా సముద్రంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో ఎగువన మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. కృష్ణా, దాని ఉపనదుల్లో ఎన్నడూ లేనంత వరద నీరు వచ్చి చేరుతోంది. జూరాలకు ఇన్ ఫ్లో 66 వేల క్యూసెక్కుటు ఉందని అధికారులు తెలిపారు.

## .భారత సైనికులకు మద్దతుగా బీజేపీ కుట్ర రాజకీయాలకు వ్యతిరేకంగా ఏఐసిసి పిలుపు మేరకు జై హింద్ ర్యాలీ,

సభ మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లాలో అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి గారి ఆధ్వర్యంలో %ఖ+=% కన్వెన్షన్లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి గారు, ఏఐసిసి ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ గారు, టిపిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు, శ్రీధర్ బాబు గారు, పొన్నం ప్రభాకర్ గారు, ఎమ్మెల్యేలు, ఏఐ సిసి సభ్యులు రోహిత్ చౌదరి, కాంగ్రెస్ కీలక నేతలు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, మేడ్చల్ జిల్లాలోని సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎఐసిసి ఆదేశాల మేరకు జైహింద్ యాత్ర



టిపిసిసి ఆధ్వర్యంలో గురువారం బాచుపల్లి లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులతోపాటు టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గారు, మరియు మన ప్రియతమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు, ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజ్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీ బండి రమేష్ గారి ఆధ్వర్యంలో నియోజకవర్గం నుంచి భారీ ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు ర్యాలీ గా తరలి వెళ్లి సభ విజయవంతం కావడానికి తమ వంతు కృషి చేశారు. బాచుపల్లి పిఎన్ఆర్ కాలేజీ నుంచి సభాస్థలి వరకు రమేష్ గారు ముందుండి కార్యకర్తలను నడిపించారు. సభ విజయవంతం కావడంతో కూకట్పల్లి పార్టీ కార్యకర్తలను నాయకులను ఆయన అభినందించారు

# జైహింద్ ర్యాలీలో రేవంత్ రెడ్డి

### ఏఐసీసీ ఆదేశాల మేరకు - భారత సైనికులకు మద్దతుగా

### నిజాంపేటలో నిర్వహించిన "జైహింద్"

ర్యాలీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి గారి ఆధ్వర్యంలో కేజీఆర్ కన్వెన్షన్ లో జరిగింది. ర్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. పెహల్గాం ఉగ్రదాడి తర్వాత ఆపరేషన్ సింధూరం కోసం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి అందరి అభిప్రాయాలను తెలుసుకున్న ప్రధానమంత్రి మోడీ కాల్పుల విరమణకు ఏకపక్ష నిర్ణయం తీసుకోవడం పట్ల దేశ ప్రజలకు పలు సందేహాలు ఉన్నాయి అని రేవంత్ రెడ్డి గారి పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా అన్ని రాజకీయ పార్టీలు సంఘటితమై సంపూర్ణమైన మద్దతు ప్రకటించినప్పటికీ అమెరికా ఒత్తిడికి తలొగ్గి భారత సైన్యంలో యొక్క ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీశారు. దేశ భద్రత విషయంలో మోడీ రాజీ పడ్డారు అని, తిరంగా ర్యాలీ చేస్తూ దేశ భద్రత విషయంలో వారి అసమర్థతను కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారు అని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. దేశ భద్రత విషయంలో నాటి ప్రధాని ఇందిరాగాంధీ నుంచి మోడీ స్ఫూర్తి పొందాలి అన్నారు, ఇందిరా గాంధీ గారి తెగువ, సాహసాలు, రాజీలేని దేశభద్రత విధానాల వలనే పాకిస్తాన్ రెండు ముక్కలుగా చెలి బంగ్లాదేశ్ ఏర్పడింది అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.ఇంకా ఈ



కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారు, టీపీసీసీ అధ్యక్షులు శ్రీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారు, ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ గారు, మంత్రివర్యులు శ్రీ దుద్దిళ్ళ శ్రీధర్ బాబు గారు, మంత్రివర్యులు శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు, ఏఐసీసీ మాజీ సర్వీస్మెన్ కమిటీ చైర్మన్ కల్నల్ రోహిత్ చౌదరి గారు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం, బండి రమేష్, మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దళాసులో జరిగే బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ సన్నాక సమావేశంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ రంగారావు



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

అమెరికా వర్జిన్యలో జూన్ 1 వ తారీకు డలాస్ లో జరిగే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సన్నాహక్క వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే బాల్కా సుమన్ తో కలిసి వివేకానంద నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగాబాల్క సుమన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు తెలంగాణ రాష్ట్ర సాధనకు ఎంతో కృషి చేశారని చావు నోట్ల తలపెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని తెలంగాణ రాష్ట్ర డెవలప్మెంట్ కోసము అలుపెరుగని కృషిచేసి తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచ పటంలో నిలబెట్టి తెలంగాణ ప్రజలు సగర్వంగా తల ఎత్తుకునేలా చేశారని అన్నారు. డలాస్ లో జరిగే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ, బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలకు కేటీఆర్ ముఖ్య అతిథిగా పాల్గొనే కార్యక్రమానికి ఎన్నారై సోదరులు అందరూ పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పల్ల రవి , నడిపల్లి శ్రీని,వర్జిన్య బిఆర్ఎస్ ప్రతినిధులు, వర్జిన్య బిఆర్ఎస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ట్రంప్‌కు భయపడి యుద్ధం ఆపారు

- **మోదీ కాలం చెల్లిన రూపాయి: రేవంత్ రెడ్డి ఫైర్**
- **ట్రంప్ బెదిరింపులకు మోదీ తలొగ్గారన్న రేవంత్ రెడ్డి**
- **పాక్‌తో యుద్ధం మధ్యలోనే ఎందుకు ఆపారంటూ నిలదీత**
- **ఇందిరమ్మ ధైర్యం మోదీలో లేదని విమర్శలు**
- **దేశ ఆత్మగౌరవాన్ని ట్రంప్ కాళ్ల దగ్గర పెట్టారంటూ ఆగ్రహం**




ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఒత్తిడికి తలొగ్గి, పాకిస్థాన్‌తో జరుగుతున్న యుద్ధాన్ని ప్రధాని మోదీ అర్ధాంతరంగా నిలిపివేశారని ఆయన తీవ్రంగా విమర్శించారు. దేశ భద్రత విషయంలో ప్రధాని మోదీ తీరుపై పలు ప్రశ్నలు సంధించారు. గురువారం మేడ్చల్ నియోజకవర్గంలో టీపీసీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన 'జై హింద్ యాత్ర' అనంతరం నిజాంపేటలో జరిగిన బహిరంగ సభలో రేవంత్ రెడ్డి ప్రసంగించారు.ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, "పాకిస్థాన్‌కు గుణపాఠం చెప్పే విషయంలో కేంద్ర ప్రభుత్వానికి తాము పూర్తిగా సహకరించాం. యుద్ధం చేయాలంటే ధైర్యం, వెన్నెముక, సరైన యుద్ధతంత్రం ఉండాలి. కేవలం నాలుగు రోజులు యుద్ధం చేసి, మధ్యలోనే ఎందుకు ఆపేశారో ప్రధాని మోదీ సమాధానం చెప్పాలి" అని డిమాండ్ చేశారు. యుద్ధం ప్రారంభించే ముందు అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసిన కేంద్ర ప్రభుత్వం, యుద్ధాన్ని నిలిపివేసే సమయంలో ఎందుకు సంప్రదించలేదని ఆయన నిలదీశారు. "అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మీడియా ముందుకు వచ్చి యుద్ధం ఆపించానని ప్రకటించారు. ట్రంప్ బెదిరించగానే మోదీ ఎందుకు తలొగ్గారు? ఇది దేశ భద్రతకు సంబంధించిన అంశం, మీ సొంత వ్యవహారం కాదు. భారతీయుల ఆత్మగౌరవాన్ని ట్రంప్ దగ్గర తాకట్టు పెడతారా?" అంటూ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.గతంలో ఇందిరా గాంధీ ప్రదర్శించిన ధైర్యాన్ని ప్రధాని మోదీ స్ఫూర్తిగా తీసుకోవాలని రేవంత్ రెడ్డి సూచించారు. "భారత్ వైపు కన్నెత్తి చూస్తే కనుగుడ్లు పీకేస్తామని చైనాను ఇందిరాగాంధీ హెచ్చరించారు. నాడు యుద్ధం ఆపాలని అమెరికా అధ్యక్షుడు బెదిరించినా ఇందిరా గాంధీ లొంగలేదు. అలాంటి యుద్ధతంత్రాన్ని ప్రజలు నేటికీ గుర్తు చేసుకుంటున్నారు" అని అన్నారు. పాకిస్థాన్‌కు సరైన గుణపాఠం చెప్పాలంటే సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇవ్వాలని, పాక్ ఆక్రమిత కాశ్మీర్ (పీవోకే)ను స్వాధీనం చేసుకోవాలని తాము మోదీకి సూచించామని తెలిపారు. 1971 యుద్ధంలో కాంగ్రెస్ ప్రభుత్వం పాకిస్థాన్‌ను ఓడించిందని గుర్తుచేశారు."మేం నిర్వహించిన ఈ యాత్ర ఎన్నికలు, ఓట్ల కోసం కాదు. సైనికుల ఆత్మస్థైర్యం, దేశ ఆత్మగౌరవం నిలబెట్టడం కోసం. బలూచిస్థాన్‌ను విడగొట్టి మరో దేశంగా చేయమంటే అది చేతకాదు కానీ, కాంగ్రెస్‌ను విమర్శిస్తారు. యుద్ధంలో ఎన్ని రఫేల్ విమానాలు నేలకూలాయో లెక్క చెప్పాలి" అని రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. పాకిస్థాన్‌ను ఓడించాలంటే ఇందిరాగాంధీ మార్గంలో నడవాలని ప్రధానికి హితవు పలికారు. దేశానికి రాహుల్ గాంధీ నాయకత్వం అవసరమని, ప్రధాని మోదీ కాలం చెల్లిన రూపాయి అని వ్యాఖ్యానించారు.ఈ జై హింద్ యాత్ర బాచుపల్లి వీఎన్ఆర్ విజ్ఞాన్ జ్యోతి ఇంజనీరింగ్ కాలేజీ నుంచి కేజీఆర్ కన్వెన్షన్ వరకు సాగింది. కార్యక్రమంలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అంతకుముందు, 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కుట్ర చేసి కొడంగల్‌లో తనను ఓడించినా, 14 రోజుల్లోనే మల్కాజ్‌గిరి ప్రజలు ఎంపీగా గెలిపించారని, ఆ తర్వాత తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా, ఇప్పుడు ముఖ్యమంత్రిగా ప్రజల ముందుకొచ్చానని రేవంత్ రెడ్డి గుర్తు చేసుకున్నారు.

# నక్సలైట్ కుంజమ్ హిడ్మా అరెస్ట్



**చర్ల, మే 29**

తెలంగాణ సరిహద్దు రాష్ట్రమైన ఒడిశాలోని కోరాపుట్ జిల్లాలో నక్సలైట్లపై భద్రతా దళాలు భారీ విజయం సాధించాయి. కరుడుగట్టిన నక్సలైట్ నాయకుడు కుంజం హిడ్మా అలియాస్ మోహన్ ను ప్రత్యేక ఆపరేషన్లో అరెస్టు చేశారు. బైపారిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని పెట్రూడ గ్రామ సమీపంలోని దట్టమైన అడవిలో జిల్లా పోలీసులు మరియు జిల్లా వాలంటీర్ ఫోర్స్ (డి వి ఎఫ్ ) ఈ ఆపరేషన్ నిర్వహించాయి. అతని నుండి ఒక ఏకే -47 రైఫిల్, 35 లైవ్ కార్ట్రిడ్జ్‌లు, 27 ఎలక్ట్రిక్ డిటోనేటర్లు, 90 నాన్-ఎలక్ట్రిక్ డిటోనేటర్లు, రెండు కిలోల గన్ పౌడర్, రెండు స్టీల్ కంటైనర్లు, రెండు రేడియోలు, ఒక ఇయర్‌ఫోన్, ఒక మోటరోలా వాకీ-టాకీ, పది బ్యాటరీలు, రెండు కత్తులు, ఒక కటారి (చిన్న గొడ్డలి), నాలుగు టార్చ్ లైట్లు, పదిహేను మావోయిస్టు సాహిత్యం పుస్తకాలు అనేక ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు.

**అరెస్టు ఎలా జరిగింది?:**

పెట్గూడ అడవిలో నిషేధిత సిపిఐ (మావోయిస్ట్) కి చెందిన కొంతమంది కార్యకర్తలు చురుగ్గా ఉన్నారని కోరాపుట్ పోలీసులకు నిఘా సమాచారం అందింది. దీని ఆధారంగా బుధవారం రాత్రి డీవీఎఫ్, జిల్లా పోలీసులు సంయుక్తంగా ఆపరేషన్ ప్రారంభించారు. ఆపరేషన్ సమయంలో, నక్సలైట్లు భద్రతా దళాలపై కాల్పులు జరిపారు, దీనికి ప్రతిస్పందనగా దళాలు నియంత్రిత కాల్పులు జరిపాయి. ఈ సమయంలో, కుంజమ్ హిద్మా పొదల్లో దాక్కునేందుకు ప్రయత్నిస్తుండగా పట్టుబడ్డాడు, ఇతర నక్సలైట్లు అడవిలోకి పారిపోయారు.

**కుంజమ్ హిడ్మా ఎవరు?:**

ఛత్తీస్గఢ్లోని బీజాపూర్ ప్రాంతానికి చెందిన కుంజమ్ హిద్మా సీపీఐ (మావోయిస్ట్) ఏరియా కమిటీ సభ్యుడు (ఏసీఎం)గా ఉన్నారు. అతను ఒడిశా, ఛత్తీస్గఢ్ ఆంధ్రప్రదేశ్ సరిహద్దు ప్రాంతాలలో చురుగ్గా పనిచేశాడు ఏడు ప్రధాన హింసాత్మక సంఘటనలతో సంబంధం కలిగి ఉన్నాడు. 2016లో, అతను ఆంధ్రా-ఒడిశా సరిహద్దులో యాక్టివేట్ చేయబడ్డాడు మరియు 2019లో ఏ సి ఏం గా పదోన్నతి పొందాడు. 2021-2022లో అతను ఆంధ్రా-ఒడిశా బోర్డర్ ప్లాటూన్ సెక్షన్-01లో పోస్టింగ్ పొందాడు మరియు 2023 2024లో అతను సుక్మా మరియు బీజాపూర్లోని వివిధ ప్రాంతాలలో చురుగ్గా ఉన్నాడు. హిడ్మాపై రూ.4 లక్షల రివార్డు ఉంది.

**మద్వి హిడ్మాతో గందరగోళం:**

కొన్ని ప్రాథమిక నివేదికలు కుంజమ్ హిద్మాకు కరుడుగట్టిన నక్సల్ కమాండర్ మద్వి హిద్మాతో సంబంధం ఉన్నట్లు తెలిపాయి, అయితే ఇది మద్వి హిద్మా కాదని, అతను సి పీ ఐ (మావోయిస్ట్) కేంద్ర కమిటీ సభ్యుడు బస్తర్లో చురుగ్గా పనిచేస్తున్నాడని పోలీసులు స్పష్టం చేశారు. 50 లక్షల రివార్డు ఉన్న మద్వి హిద్మా ఇప్పటికీ పరారీలో ఉన్నాడు బస్తర్ అడవులలో చురుగ్గా కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు చెబుతున్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి

**- బీసీ అజాదీ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు చిలుకమరి శ్రీనివాస్ - హుజూరాబాద్ ఏసిపి, మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం**





**హుజురాబాద్, మే 29**

హుజూరాబాద్ లో వరుసగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని రోడ్డు ప్రమాదాల నివారణకు అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతూ బీసీ అజాదీ ఫెడరేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు చిలుకమరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో హుజూరాబాద్ పద్మశాలి కుల సంఘాల నాయకులతో కలిసి హుజూరాబాద్ ఏసిపి మాధవి, మున్సిపల్ కమిషనర్ లకు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... హుజూరాబాద్ లో వరుసగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, పలువురు మృత్యువాత చెందడంతో వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయని అన్నారు. ఇటీవలే ఈ విషయం పై విశాల భారతి పత్రికలో ప్రత్యేక కథనం ప్రచురణ కావడం జరిగిందని తెలిపారు. హుజూరాబాద్ చౌరస్తాలో ప్రైవేటు బ్యాంకు ఉద్యోగి మరణించిన సంగతి అందరినీ కలచివేసిందని ఇలాంటి సంఘటనలు హుజూరాబాద్ గతంలో చాలా చోట్ల జరిగాయని అన్నారు. హుజూరాబాద్ చౌరస్తా లో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేసి, జమ్మికుంట కు వెళ్లే మార్గం, బస్సు డిపో, సైదపుర్ క్రాస్, పరకాల క్రాస్ వద్ద స్పీడ్ బ్రేకర్స్ ను ఏర్పాటు చేస్తే చాలా వరకు ప్రమాదాలను నివారించవచ్చును అని, మేజర్ ప్రాంతాల్లో సిసి కెమెరా లను అమర్చాలని కోరారు. బస్టాండ్ ప్రాంగణం మొదట్లో ఆటోలు, టూ వీలర్ వెహికిల్స్ ఉండడంతో బస్సులు వెళ్లడానికి ఇబ్బందులు తలెత్తుతున్నాయి. దీంతో ఆ ప్రాంతం అంతా ట్రాఫిక్ జామ్ అవుతుందని ఆ సమయంలో ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని, భవిష్యత్తులో ఎలాంటి రోడ్డు ప్రమాదాలు సంభవించకుండా ముందస్తు చర్యలు తీసుకోని ప్రజలు ప్రాణాలను కాపాడాలని బీసీ ఆజాదీ ఫెడరేషన్ కరీంనగర్ జిల్లా కమిటీ తరపున కోరుతున్నామని అన్నారు. ఈ బీసీ ఆజాది ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు చిలుకమారి శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రెటరీ సంఘం సత్యనారాయణ, బీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఇప్పకాయల సాగర్, జిల్లా ఉపాధ్యక్షుడు తాడూరి మల్లేష్ గౌడ్, కూరపాటి రామచంద్రం, పంజాల వెంకటేశ్వర్లు, నిమ్మల ఇస్మాయినా, నాయి బ్రాహ్మణ సంగం డైరెక్టర్ నడిగోటి రమేష్ పాల్గొన్నారు.

# మద్దతు ధరలపై అన్నదాత అసంతృప్తి

**పెద్దపల్లి :** వచ్చే వానాకాలం, యాసంగి సీజన్లకు గాను కేంద్ర ప్రభుత్వం పెంచిన మద్దతు ధరలపై జిల్లా రైతాంగం అసంతృప్తి వ్యక్తం చేస్తున్నది. రెండు సీజన్లలో రైతులు అత్యధికంగా వరి సాగు చేస్తున్నప్పటికీ, క్వింటాలుకు 69 రూపాయలు మాత్రమే పెంచింది. గతేడాది కంటే 31 రూపాయలు తక్కువ. పత్తి పంటకు ధర ఆశించిన స్థాయిలో పెంచినప్పటికీ, మార్కెట్లో మద్దతు ధరలు దక్కక రైతులు నష్టపోతున్నారు. జిల్లాలో పత్తికి ప్రత్యా మ్నాయంగా వరి సాగు వైపు అడుగులు వేస్తున్నారు. గత ఐదేళ్ల నుంచి యేటా క్రమంగా పత్తి పంట తగ్గుతూ వస్తున్నది. బుధవారం ప్రధాని నరేంద్ర మోదీ ఢిల్లీలో నిర్వహించిన కేబినెట్ సమావేశంలో 14 రకాల పంటల మద్దతు ధరలను పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. వరిపై 3 శాతం, పప్పు దినుసులపై 5.96 శాతం, నూనె గింజలపై 9 శాతం కనీస మద్దతు ధరలు పెంచుతూ నిర్ణయం తీసుకున్నది. ఈ ధరలు ఈ వానాకాలం సీజన్ నుంచి అమలు కానున్నాయని పేర్కొన్నారు. యేటా దేశ వ్యాప్తంగా రైతులు చేపట్టే పంటల సాగుకు సంబంధించి విత్తనాలు, ఎరువులు, యంత్రాలు, కూలీల ధరలు పెరుగుతూ ఉంటాయి. ఆ ధరలకు అనుగుణంగా పంట పెట్టుబడులపై అధ్య యనం చేసి కేంద్రం కనీస మద్దతు ధరలను పెంచు తుంది.

అందులో భాగంగా 2025-26 సీజన్లకు కూడా మద్దతు ధరలు పెంచింది. దేశంలో నూనె గింజల ఉత్పత్తి, పప్పు దినుసుల ఉత్పత్తి యేటా తగ్గి పోతు న్నది. ఈ పంటలతోపాటు, సంప్రదాయ పంటలను ప్రోత్సహించేందుకు మద్దతు ధరలు పెంచుతున్నా మార్కెట్లో ఆ ధరలు వ్యాపారులు చెల్లించడం లేదు. వరి పంటను పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వమే గ్రామ గ్రామానికి ధాన్యం కొనుగోలు కేంద్రాలు పెట్టి మద్దతు ధరకు కొనుగోలు చేస్తుండడంతో రైతులు ఎక్కువగా వరి సాగు చేస్తున్నారు. ఈ వానాకాలం సీజన్లో 2,72,678 ఎకరాల్లో పంటలు సాగు కానున్నాయని వ్యవసాయ శాఖాధికారులు అంచనా వేశారు. ఇం దులో అత్యధికంగా 2,12,500 ఎకరాల్లో వరి, 52,500 ఎకరాల్లో పత్తి, మిగతా మొక్కజొన్న. కంది, పెసర, వేరుశెనగ, బబ్బెర, ఆయిల్‌పామ్, కూరగాయలు సాగు కానున్నాయని అంచనా వేశారు. అంటే మొత్తం పంట అంచనాలో 77.93 శాతం వరి, యాసంగి సీజన్లో 95 శాతానికి పైగా వరి పంటనే రైతులు సాగు చేస్తున్నారు. పత్తి సాగు యేటా తగ్గుతూ వస్తున్నది. ప్రస్తుతం వరి క్వింటాలు సాధారణ రకం రూ.2300 ఉండగా, పెంచిన ధరతో 2369 రూపాయలు, ఏ గ్రేడ్ రకం 2320 నుంచి 2389 రూపాయలకు పెరిగింది. 14 రకాల పంటల్లో తక్కువ ధర 69 రూపాయలు వరి పంటకు పెంచడంపై జిల్లాకు చెందిన రైతులు అసం తృప్తి చెందుతున్నారు.

ఈ ధరలు గిట్టుబాటు కాదని చెబుతున్నారు. ఎకరం వరి సాగు చేస్తే 32 వేల రూపాయలకు పైగా పెట్టుబడి అవుతుందని, యాసంగిలో 35 వేలు అవుతుందని రైతులు తెలిపారు. కౌలుకు తీసుకుంటే మిగిలేది ఏమి లేదని, ఎకరానికి 10 వేల నుంచి 18 వేల రూపాయల వరకు పట్టాదారులు తీసుకుంటున్నారని కౌలు రైతులు తెలిపారు. ప్రత్యామ్నాయ పంటలు సాగు పరిస్థితి జిల్లాలో లేదని రైతులు అంటున్నారు. ప్రభుత్వం ఆయిల్‌పామ్ సాగు ప్రోత్సహిస్తుండడంతో 5 వేల ఎకరాలకు పైగా రైతులు ఆ పంటను సాగు చేస్తున్నారు. ఆయిల్‌పామ్ పెరిగితే తద్వారా ఆరుతడి పంటల సాగు కూడా పెరగనున్నది. ఆయిల్‌పామ్ మధ్యలో వివిధ రకాల పప్పు దినుసు పంటలు సాగు చేసేందుకు అవకాశాలున్నాయి. పత్తి మీడియం మద్దతు ధర గత ఏడాది 7,121 ఉండగా, 589 పెంపుతో 7,710కు చేరింది. పత్తి లాంగ్ స్టేబుల్ ధర 7,521 నుంచి 8,110 రూపాయలకు పెరిగింది. ధర పెరిగినా కూడా పంట చేతికి వచ్చే సమయానికి మద్దతు ధరలు లభించడం లేదని రైతులు తెలిపారు. పప్పు దినుసులు, నూనె గింజల ధరలు ఆశించిన స్థాయిలో పెరిగినా వరి ధర పెరగక పోవడంపై జిల్లా రైతులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

# ముగింపు దశలో ధాన్యం కొనుగోళ్లు

**జగిత్యాల, మే 29:** జిల్లాలో యాసంగి సీజన్లో ధాన్యం కొనుగోళ్లు ముగింపు దశకు చేరుకున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు ధాన్యం కొనుగోళ్లలో జగిత్యాల జిల్లా మూడో స్థానంలో నిలిచింది. ఇప్పటికే జిల్లాలో 284 కేంద్రాలు వంద శాతం కొనుగోళ్లు పూర్తి చేసి మూతపడ్డాయి. వారం రోజుల్లో ధాన్యం సేకరణ పూర్తి చేయడానికి అధికారులు సన్నద్ధం అవుతున్నారు. జిల్లాలో 4.60 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడులు వస్తాయని అధికారులు అంచనా వేయగా జిల్లాలో ఇప్పటి వరకు 4.35 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించారు. వాతావరణ పరిస్థితులతో దిగుబడులు తగ్గడంతో ధాన్యం అంచనా మేరకు కొనుగోలు కేంద్రాలకు రాలేదు.

**జిల్లాలో 3.10 లక్షల ఎకరాల్లో వరి సాగు**

2024 యాసంగిలో జగిత్యాల జిల్లా వ్యాప్తంగా 3.10 లక్షల ఎకరాల్లో రైతులు వరి సాగు చేశారు. ఇందుకు గాను జిల్లాలో 4.60 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందన్న తొలుత అంచనా వేశారు. ఈ మేరకు జిల్లా ఇందిరాకాంతి పథం, సహకార, మార్కెటింగ్, మెప్మా తదితర శాఖల ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఏప్రిల్ నుంచి కేంద్రాలను ప్రారంభించి కొనుగోలు జరుపుతున్నారు. దిగుబడులు తగ్గడం వల్ల కేవలం 4.50 లక్షల మెట్రిక్ టన్నుల వరకే ధాన్యం కేంద్రాలకు రానున్నట్లు ప్రస్తుతం గుర్తించారు.

**జిల్లాలో కొనుగోళ్లు ఇలా...**

జిల్లా వ్యాప్తంగా 428 కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోళ్లు జరుపుతున్నారు. ఇందులో ఐకేపీ ఆధ్వర్యంలో 137 కేంద్రాలు, పీఏసీఎస్ ఆధ్వర్యంలో 120 కేంద్రాలను, మెప్మా ఆధ్వర్యంలో ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. జిల్లాలో ఇప్పటి వరకు 72,193 మంది రైతుల వద్ద నుంచి రూ.1,010.43 కోట్ల విలువ గల 4,35,531 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశారు. ఇందులో రూ.950.69 కోట్ల విలువ గల 4,09,781.440 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లను ట్యాబ్‌ల్లో అప్‌లోడ్ చేశారు. రూ.893.71 కోట్ల విలువ గల 3,85,220 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని లారీల్లో లోడ్ చేసి గానుగాడించడం కోసం మిల్లర్లకు పంపగా ట్రక్‌షీట్ జనరేట్ అయింది. ఇందుకు గాను 69,190 మంది రైతులకు చెందిన 3,85,220 మెట్రిక్ టన్నులకు సంబంధించిన రూ.893.71 కోట్ల డబ్బులను రైతుల ఖాతాల్లో జమ చేశారు. మిగిలిన డబ్బులను రైతుల ఖాతాల్లో జమ చేయడానికి అధికారులు ప్రయత్నిస్తున్నారు.

**ఇప్పటికే 284 కేంద్రాల మూత**

జిల్లాలోని పలు మండలాల్లో వంద శాతం ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేసిన 284 కేంద్రాలను అధికారులు మూసివేశారు. ఇందులో 173 ఇందిరాక్రాంతి పథం కేంద్రాలు, 110 సహకార సంఘాల కేంద్రాలు, ఒకటి మెప్మా కేంద్రం మూతపడ్డాయి. ఈ కేంద్రాల్లో వంద శాతం కొనుగోళ్లు పూర్తయ్యాయి. జిల్లాలో రానున్న వారం రోజుల్లో అన్ని కేంద్రాల్లో వంద శాతం కొనుగోళ్లు పూర్తవుతాయన్న అంచనాల్లో అధికారులున్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన కేంద్రాలకు మరో 20 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని అధికారులు అభిప్రాయ పడుతున్నారు.

# ఇక ఆత్మ కమిటీలు

**రైతు సంక్షేమమే లక్ష్యంగా ప్రణాళికలు**

**ఒక్కో నియోజకవర్గ కమిటీలో 30మందికి చోటు**

**జిల్లా స్థాయి కమిటీలో 40మంది నామినేట్**

**కమిటీలో రైతులతో పాటు అధికారులు**

**వారం పది రోజుల్లో కమిటీల ఏర్పాటుకు సన్నాహాలు**

**నల్లగొండ :** ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మరో వారం పదిరోజుల్లో ఆత్మ (వ్యవసాయ సాంకేతిక నిర్వహణ సంస్థ) కమిటీల ఏర్పాటుకు సన్నాహాలు ప్రారంభమయ్యాయి. రైతుల సంక్షేమమే ధ్యేయంగా ఈ కమిటీలు ఏర్పాటు కానున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను రైతులకు చేరవేయడంలో ఈ కమిటీలు కీలక భూమిక పోషిస్తాయి. ఈ కమిటీల ఏర్పాట్లుకు ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. ఆత్మ కమిటీలో మొత్తం 30 మంది సభ్యులు ఉం టారు. 25మంది రైతులకు, మరో ఐదుగురు అధికారులకు ఇందులో చోటు కల్పిస్తారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా రైతులకు ఈ కమిటీల్లో ప్రాధాన్యం కల్పిస్తారు. ఆత్మ కమిటీల్లో వ్యవసాయ అధికారులతో పాటు పశుసంవర్ధక, ఉద్యాన, హార్టికల్చర్, సెరీకల్చర్, శాస్త్రవేత్తలకు చోటుకల్పిస్తారు. స్థిరమైన వ్యవసాయ అభివృద్ధి కోసం కొన్నేళ్ల క్రిత మే అగ్రికల్చర్ టెక్నాలజీ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ (ఆత్మ)ను ఏర్పాటు చేశారు. అయితే గత ప్రభుత్వ హయం నుంచి ఆత్మకు నిధులు కేటాయించకపోవడంతో అది అచేతన స్థితిలో పడిపోయింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఆత్మను బలోపేతం చేసేందుకు నిర్ణయించింది. వ్యవసాయశాఖతో పాటు అనుబంధశాఖలతో ఈ కమిటీలను ఏర్పాటు చేయనుంది. ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయిలో ఆత్మ కార్యాలయం ద్వారా వ్యవసాయ సంబంధిత సాంకేతిక కార్యకలాపాలు నిర్వహించనున్నారు. వ్యవసాయ అభివృద్ధికి సంబంధించి విభాగాలు, పరిశోధన సంస్థలు, ప్రభుత్వేతర సంస్థలతో అనుబంధాన్ని ఉంచి వ్యవసాయరంగా న్ని బలోపేతం చేయనున్నారు. ప్రధానంగా వ్యవసాయశా ఖ కీలక భూమిక పోషిస్తూ పశుసంవర్ధకం, ఉద్యాన, మత్స్య పరిశ్రమ వంటి కీలక శాఖల నుంచి ఆత్మలో సభ్యులుగా చేర్చనున్నారు.

**రోజువారీ కార్యకలాపాల పరిశీలన**

ఆత్మ కమిటీలు వ్యవసాయరంగానికి సంబంధించిన కార్యకలాపాలను రోజువారీగా పరిశీలించడంతో పాటు ప్రణాళికలను అమలు చేస్తుంది. బ్లాక్, జిల్లా స్థాయిలో రైతు సలహా కమిటీలు అంటే ఆత్మ కమిటీలు ఏర్పడుతాయి. బ్లాక్ ఫార్మర్స్ సలహా కమిటీలు ఏర్పాటు చేసిన తరువాత రైతులకు ఈ కమిటీలు ఉపయోగపడుతాయని ప్రభుత్వం భావిస్తోంది. ఈ కమిటీల్లో ఆదర్శ రైతులతో పాటు అవార్డు గ్రహీతలైన రైతులు, వ్యవసాయ, అనుబంధ రంగాల్లో శిక్షణ పొందిన రైతులను ఈ కమిటీల్లో నామినేట్ చేస్తారు. ఈ కమిటీల్లో మూడింట ఒకరు మహిళ రైతులతో పాటు ఎస్సీ, ఎస్టీ, సన్న, చిన్నకారు రైతులకు ప్రాధాన్యం కల్పిస్తారు. ఈ కమిటీలు రెండు సంవత్సరాల పాటు పనిచేస్తాయి. ప్రతీ మూడు నెలలకొకసారి కమిటీలు వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించడంతో పాటు రైతులతో సమావేశాలు నిర్వహిస్తాయి. జిల్లా స్థాయిలో ఏర్పడే కమిటీలో 40మంది సభ్యులను నియమిస్తారు. వ్యవసాయ, అనుబంధరంగాల నుంచి సంబం?ధిత విభాగాల్లో అనుభవజ్ఞులైన వారిని జిల్లా కమిటీతో పాటు రాష్ట్ర కమిటీకి నామినేట్ చేస్తారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమమం కోసం ఆత్మ కమిటీలు ఏర్పాటుచేయనుంది.




## - అప్పుల ఊబిలోకి రైతన్నలు - సిద్ధమవుతున్న నకిలీ విత్తన మాఫియా కేటుగాళ్లు
## - ఏటా నకిలీల బారినపడుతున్న రైతన్నలు - నామమాత్రపు తనిఖీలు చేస్తున్న అధికారులు

**చర్ల, మే 29**

తెలంగాణ రాష్ట్రంలో ఋతుపవనాల రాకతోభద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో కూడా వర్షాలుపడుతూ ఉండటంతో మండల రైతులు కూడా ఖరీఫ్ సాగుకు మిర్చి, వరి ,పత్తి,మొక్క జొన్న విత్తనాలు కొనుగోలుకు తమ పొలాలు సాగు చేసుకోవడానికి పనులు మొదలు పెడుతున్నారు . ఈ క్రమంలో విత్తనం..నకిలీ మయం రూపంలో కొన్ని నకిలీ బ్రాండ్ల విత్తనాలు కూడా మార్కెట్లోకి రావడానికి రంగం సిద్ధం చేసుకుంటూ మాఫియా పెత్తనానికి కేటుగాళ్లు అనుకూల పరిస్థితుల కోసం ఎదురుచూస్తూ ఉన్నారు అని మండల వాసులు అనుకుంటున్నారు. అటు నకిలీ విత్తనాలు రైతులను మోసం చేసేందుకు మార్కెట్లో కాచుకుని కూర్చున్నాయి అని చర్చిస్తున్నారు.

**అన్నదాతల ఆవేదన :**

ప్రతి సంవత్సరం జూన్ జూలై నెలలో తొలకరి వర్షాలు పడటం వ్యవసాయ మీదే ఆధారపడి జీవిస్తున్న రైతులు చర్ల మండలంలోని గిరిజనులు నకిలీ బ్రాండ్ల విత్తనాల మోసానికి గురవటం తప్పడం లేదు అని ఏది నకిలీనో ఏది నాణ్యమైనది తెలుసుకోలేని పరిస్థితులు వలన రైతన్నలు అయోమయానికి గురవుతున్నారు అని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు . తాము నమ్ముకున్న తమకు వచ్చిన వ్యవసాయం గత కొన్ని సంవత్సరాలుగా చేస్తు ఆ వ్యవసాయం మీదే ఆధారపడి జీవనం గడుపుతూ ఉన్న రైతులకు నకిలీ విత్తనాల పేరుతో వారి నడ్డి విరుస్తున్నాయి .వచ్చిన పనిని చేసుకోవటానికి తన వద్ద డబ్బు లేకపోయినా అప్పు చేసి వడ్డీకి తెచ్చుకొని వ్యవసాయానికి పెట్టుబడి పెట్టి కష్టం చేస్తున్న రైతుకి నకిలీ విత్తనాల రూపంలో చివరికి కన్నీరే మిగులుతుంది అని రైతులు వాపోతున్నారు .అటు నకిలీ విత్తనాలు అమ్ముతున్న కొందరు విత్తనపు షాపు యజమానులు కూడా అధిక లాభాలు అలవాటు పడి రైతన్నలకు ఏది నకిలీలో ఏది నాణ్యమైనది చెప్పలేని పరిస్థితికి రావడంతో ఈ పరిస్థితులు రైతన్నల జీవితాల్లో చీకటి కమ్ముతున్నాయి అని పట్టించుకోవాల్సిన ప్రభుత్వ అధికారులు కూడా నామమాత్రంగా తనిఖీలు చేయడంతో మండలంలోని విత్తనాల అమ్మే షాపు యజమానులు ఇష్టాను సారంగా అధిక రేట్లకు విత్తనాలను అమ్మటం నకిలీ విత్తనాలను అమాయకపు గిరిజనులకు అంటగట్టం ప్రతి సంవత్సరం జరుగుతూనే ఉన్నది అని మండలవాసులు అంటున్నారు . ఈ నకిలీ విత్తనాల మాయలో పడి అనేక మంది రైతులు తాను నమ్ముకున్న వ్యవసాయాన్ని మానేసారు . రైతులకు అవగాహన చేయాల్సిన అధికారులు కూడా ఏది నకిలీవో ఏవి నాణ్యమైనది చెప్పే పరిస్థితి లేకపోవడం వల్ల అమాయక గిరిజనులు మోసపోతూనే ఉన్నారు అని చర్ల మండలంలో అయితే మిరప సాగు ఎక్కువగా చేయటం వలన ఇదే అదునుగా చేసుకొని బ్లాక్ న కూడా విత్తనాలు అమ్మటానికి కొందరు విత్తన యజమానులు రంగం సిద్ధం చేసుకుంటూ ఉన్నారు అని అటు ప్రభుత్వ అధికారులు కూడా ఒకే రకమైన విత్తనాలు కాకుండా వేరే రకమైన విత్తనాలు కూడా సాగు చేసే విధంగా ఇక్కడ రైతులకు అవగాహన కల్పించక పోవటంతో ఒకే రకమైన విత్తనాల కోసం ఎగబడటంతో ఒకవైపు విత్తనాల కొరత రావడంతో మరొకవైపు విత్తనాలు నకిలీల రూపంలో తమ పెత్తనాన్ని చూపించటంతో అది తెలుసుకోలేని రైతన్నలు అవే నిజమైన విత్తనాలు అని నమ్మి మోసపోతున్నారు అని నకిలీ మొక్కజొన్న విత్తనాలతో రైతులు మోసపోయి ఆత్మహత్యలకు పాల్పడే పరిస్థితులకు దారితీస్తున్నాయి అని పలువురు మండల రైతులు అనుకుంటున్నారు.ప్రతి సంవత్సరం రైతులు లక్షల రూపాయల వ్యయంతో పెట్టుబడి పెట్టి కనీస పెట్టుబడి కూడా లేకుండా నకిలీ విత్తనాల బారిన బడి అప్పుల ఊబిలోకి కూరుకు పోతున్నారు. లాభం మాట పక్కన పెడితే కనీసం అప్పు తీసుకున్న పెట్టుబడి కూడా రాకపోవడంతో అన్నదాత అయోమయ స్థితికి గురవటం తప్పడం లేదు అని ఒకపక్క పిల్లల పోషణ , కుటుంబ పోషణ, ఆర్థిక వ్యవస్థ బాగోకపోవటం ఇలా అన్ని రకాల సమస్యలు అన్నదాతలకు ఉండటంతో ఈ నకిలీ విత్తనాల రూపంలో తమను కబలిస్తూ ఉండటం వల్ల రైతన్నలు ఆ నకిలీ విత్తనాల బారినపడి వారి జీవితాల్లో చీకట్లు అలుముకుంటున్నాయి .మార్కెట్లో రకరకాల బ్రాండ్లు పేరుతో రకరకాల విత్తనాలు అందుబాటులో రావడంతో ఏది నకిలీలో ఏది నాణ్యమైన విత్తనాలో తెలుసుకోలేని స్థితిలో అమాయక గిరిజనులు , రైతన్నలు ఉండటంతో నకిలీ విత్తనాల మాఫియా పెత్తనాలకు అడ్డు అదుపు లేకుండా పోయింది అని రైతులు అనుకుంటున్నారు .

**అన్నదాతలకు నకిలీల అవగాహన కోసం**

చర్ల మండల ప్రభుత్వ వ్యవసాయ అధికారులు రైతులు పంటలు వేసే ముందే విత్తనాలు కొనక ముందే అవగాహన కార్యక్రమాన్ని చర్ల మండల వాసులతో కల్పించి ఏవి నకిలీవో ఏవి నాణ్యమైన విత్తనాలు అవగాహన కల్పించడం ద్వారా రైతులు కొంత అవగాహన కలిగి ఉండి ఈ నకిలీల భారి నుంచి తప్పించుకుంటారని చర్ల మండల వాసులు అభిప్రాయపడుతున్నారు .అదేవిధంగా నకిలీ విత్తనాలు అమ్మే షాపుల పైన కూడా తరచూ ప్రభుత్వ అధికారులు తనిఖీలు చేయటంతో కొంతవరకు విత్తనాలు నకిలీల మాఫియా పెత్తనాలు ఆగవచ్చని చర్ల మండల వాసులు కోరుకుంటున్నారు.



చర్ల మండలం లింగాపురం పాడు గ్రామానికి చెందిన రైతు కోటి శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రతి ఏటా మేము మిర్చి పంట సాగు చేస్తూ ఉంటామని నకిలీ విత్తనాలతో ప్రతి సంవత్సరం మేము నష్టపోతున్నామని ఏది నకిలీవో ఏది నాణ్యమైన ఓ మేము తెలుసుకోలేక పోతున్నామని నమ్మి నాణ్యమైనవి అని కొన్న తర్వాత విత్తనాలు మొలకెత్తకుండా మొలకెత్తిన తర్వాత తెగుళ్లు వచ్చి మొక్కలు చనిపోతున్నాయని దీనితో తీవ్రమైన నష్టానికి మేము చవి చూస్తున్నామని పెట్టుబడి కూడా రాకుండా అప్పుల పాలవుతున్నామని అన్నారు .అధికారులు స్పందించి విత్తనాల షాపులపై తనిఖీలు చేసి నకిలీ విత్తనాలు బారిన పడకుండా రైతులను కాపాడాలని కోరుకున్నారు.



**చర్ల మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన రైతు బూరుగ గడ్డ బసవయ్య మాట్లాడుతూ ప్రతి ఏటా రైతులు నకిలీ విత్తనాల బారిన పడుతూ అప్పుల పాలవుతున్నామని చర్ల మండలం లో ఎక్కువ శాతం వరి, మిర్చిని , సాగు చేస్తూ ఉంటాము అని నకిలీ విత్తనాల ద్వారా మిర్చి సరైన దిగుబడి రాక తెగుళ్లతో సరైన ధర పలకక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని వ్యవసాయ మీద ఉన్న మక్కువతో మేము చేస్తున్నప్పటికీ ప్రతి ఏటా నకిలీ విత్తనాలతో నష్టాలను చదువు చూడవలసి వస్తున్నదని ఇకనైనా అధికారులు నకిలీ విత్తనాలు అమ్మే షాపు పైన తనిఖీలు చేసి రైతులను కాపాడవలసిందిగా కోరుతున్నాను అని తెలియజేశారు.**



నకిలీ విత్తనాలపై చర్ల రైతు క్లబ్ చైర్మన్ కొట్టే నాగేశ్వరావు మాట్లాడుతూ ప్రతి ఏటా చర్ల మండల వాసులు నకిలీ విత్తనాల బారినపడి నష్టపోతున్నారని అప్పుల పాలవుతున్నారని వరి మిరప పత్తి మొక్కజొన్న లాంటి విత్తనాలు నకిలీ విత్తనాలు రావడంతో అవి తెలుసుకోలేక అమాయక గిరిజన రైతన్నలు మోసపోతున్నా రని అన్నారు . నామ మాత్రపు తనిఖీలు అధికారులు చేయటం వలన ఇలాంటివి సంభవిస్తున్నాయని అధికారులు విత్తనాల షాపుపై తనిఖీలు చేయడం ద్వారా నకిలీ విత్తనాలను కొంతవరకు అరికట్టవచ్చని నకిలీ విత్తనాల బారిన పడుతున్న రైతుల కష్టాల నుంచి కొంతవరకు కాపాడవచ్చు అని అన్నారు .అప్పులు బాధ భరించలేక కొంతమంది రైతులు ఆత్మహత్య ప్రయత్నం కూడా చేసుకుంటున్నారని అధికారులు తనిఖీలు చేసి రైతన్నలకు అవగాహన కల్పించడంతో నకిలీ విత్తనాల భాద పడకుండా ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవచ్చు అని తెలియజేశారు.

# మన పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పిద్దాం!!

### - ప్రభుత్వ బడిని కాపాడుకుందాం - టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.రాజు పిలుపు

**చర్ల, మే 29**

చర్ల మండలం లో గురువారం ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల నమోదు పెంపుదల కొరకు టీఎస్ యుటిఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ప్రచార జాతాను స్థానిక అంబేద్కర్ సెంటర్ నందు జెండా ఊపి సీనియర్ నాయకులు శ్రీ పి. లక్ష్మి నారాయణ ప్రారంభించారు. జాతాను ఉద్దేశించి రాష్ట్ర కార్యదర్శి బి.రాజు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో సుశిక్షితులైన ఉపాధ్యాయులు ఉన్నారని, విశాలమైన తరగతి గదులు , ఆటస్థలం ఉన్నాయని తల్లిదండ్రులందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను ఉచితంగా పొందాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ బడులను కాపాడాల్సిన బాధ్యత తల్లిదండ్రుల పైన ఉన్నదని తెలియజేశారు. విద్యా హక్కు చట్టం ప్రకారం 6 నుండి 14 సంవత్సరాల పిల్లలకు నాణ్యమైన విద్యను అందించే బాధ్యత ప్రభుత్వానిదే. కొఠారి కమిషన్ చెప్పినట్లు దేశ జీడీపీలో ఆరు శాతం రాష్ట్ర బడ్జెట్లో 30% విద్యుత్ కేటాయించాలి కానీ దేశ బడ్జెట్లో 2.9% రాష్ట్ర బడ్జెట్లో 7.5% మాత్రమే కేటాయింపులు జరుగుతున్నది. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు,నోటు పుస్తకాలు, వర్క్ బుక్కులు, ఏకరూప దుస్తులు ఉచితంగా అందించబడుతున్నాయని, నాణ్యమైన మధ్యాహ్న భోజనం, వారానికి మూడు సార్లు కోడిగుడ్లు, రాగిజావ అందిస్తున్నారని తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలను ఆదరించి పిల్లలను చేర్పించి, ఫీజుల భారం లేని ఉచిత విద్య పొందాలని, విద్యార్థుల సమగ్ర వికాసానికి ప్రభుత్వ పాఠశాలలు దోహదపడుతాయని తెలియజేశారు. గుడి, మసీదు,చర్చిల నిర్మాణం కోసం ఐకమత్యంగా కదిలే ప్రజలు ఊరి బడి కోసం కూడా ఏకమై బడిని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ఉందని తెలియజేశారు. గ్రామాలలో ప్రతి ఇంటికి వెళ్ళి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలని టీఎస్ యుటిఎఫ్ శ్రేణులు ఈరోజు నుండి జూన్ 5 వరకు ప్రచారం



నిర్వహిస్తాయని తెలియజేశారు. ఆంగ్ల మాధ్యమంలో విద్యా బోధన, ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తారని, అత్యున్నత విద్యార్హతలు కలిగిన టీచర్లు ఉంటారని తల్లిదండ్రులకు వివరిస్తామని తెలియజేశారు.

తల్లిదండ్రుల ఆశను ప్రైవేటు విద్యా వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారని, చదువుల నాణ్యతలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల మధ్య పెద్దగా వ్యత్యాసం లేదని పలు సర్వేలు వెల్లడిస్తున్నాయని, సంపాదనలో సగానికి పైగా పిల్లల చదువుల కోసమే ఖర్చు చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని, ప్రభుత్వ బడి మూతపడితే సమాజానికి నష్టం అని, మన ఊరు - మనబడి, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా మౌళిక వసతుల కల్పన మెరుగైందని తెలియజేశారు. ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభించటానికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందని, ఏఐ ఆధారిత బోధన, డిజిటల్ తరగతి గదులు, లైబ్రరీ, లేబరేటరీలతో పాటు ఆటపాటలతో అహ్లాదకరమైన వాతావరణంలో, ప్రతి విద్యార్థి పట్ల వ్యక్తిగత శ్రద్ధతో, నిపుణులైన ఉపాధ్యాయులతో ఒత్తిడి లేని చదువు అందించబడుతుందని, పిల్లల మానసిక ఆరోగ్యానికి, వ్యక్తిత్వ వికాసానికి అనువుగా ప్రభుత్వ పాఠశాలలు రూపుదిద్దుకుంటు న్నాయని, మన పిల్లలను మన ఊరి బడిలోనే చేర్పించి బడికి అవసరమైన వసతుల కల్పనకు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తే తప్పనిసరిగా బడి నిలబడుతుందని తెలియజేశారు. పిల్లలకు నాణ్యమైన విద్య ఉచితంగా అందుతుంది. తల్లిదండ్రులకు ఫీజుల భారం తగ్గుతుంది.

## సిపిఐ కరీంనగర్ జిల్లా కౌన్సిల్ మెంబర్ మా ఊరపు రాజు ఎన్నిక

**చిగురుమామిడి, మే 29**

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామానికి చెందిన మా ఊరపు రాజును భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) కరీంనగర్ జిల్లా కౌన్సిల్ మెంబర్గా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మా ఊరపు రాజు మాట్లాడుతూ నన్ను గుర్తించి నాకు ఈ గౌరవాన్ని కల్పించిన భారతీయ కమ్యూనిస్టు పార్టీకి నేను ఎప్పుడు రుణపడి ఉంటాను. పార్టీ ఆదేశాల మేరకు



ఉద్యమ స్ఫూర్తితో పార్టీని ముందుకు తీసుకెళ్లే దిశగా నడుచుకుంటానని.నీతి నిజాయితీగా ధర్మబద్ధంగా కట్టుబడి ఉంటానని బలహీన వర్గాల కోసం ముందుండి నడుస్తానని,అభివృద్ధిలో నా వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. మా ఊరపు రాజు ఎన్నికవ్వడం పై గ్రామ ప్రజలు, మిత్రులు హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు నిర్వహించిన డాక్టర్ మాదాడి శ్రీదేవి



**ఎల్కతుర్తి, మే 29**

ఎల్కతుర్తి మండల కేంద్రంలో గురువారం రోజున డాక్టర్ మాదాడి శ్రీదేవి ఆధ్వర్యంలో ఆయుష్ విభాగం యోగా శిక్షణ దారుడు సాతూరి చంటి ఎల్కతుర్తి గ్రామపంచాయతీ ఆవరణంలో యోగా శిక్షణ తరగతులు నిర్వహించి ఈ తరగతులు మీ ఎల్కతుర్తి గ్రామంలో ఉన్న ప్రజలందరికీ నేర్పే విధంగా కార్యాచరణ చేపట్టాం మీ భవిష్యత్తుకు పునాది డాక్టర్ మాదాడి శ్రీదేవి మాట్లాడుతూ. ఈ తరగతులు రోజు చేసే పనిలో ఒక భాగము మీ ఆరోగ్యాన్ని మెరుగుపరిచే విధంగా పనిచేస్తుంది దీన్ని మీరు తూచా తప్పకుండా రోజు ఒక గంట సమయం కేటాయించి మీరు చేసినట్లయితే మీ ఆరోగ్యాన్ని మీరు కాపాడుకున్న వాళ్లు అవుతారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఎన్ ఎం.కె. పుష్పలత, ఆశా వర్కర్లు ఈ. రజిత, జె రాధిక, ఏ. రమ, గొడిశాల వినయ్, గొడిశాల వజ్రమ్మ, జెట్టి కనకయ్య, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**ఎల్కతుర్తి, మే 29**

గురువారం నాడు ఎల్కతుర్తి మండలం జిలుగుల గ్రామంలో ముష్కే స్వరూప భర్త ముస్కే కుమారస్వామి కి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 30 వేల రూపాయల మంజూరైన చెక్కును గురువారం రోజున కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తౌటం నరేందర్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. అనంతరం గ్రామ శాఖ అధ్యక్షులు నరేందర్ మాట్లాడుతు నిరుపేదలకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు ఆర్థిక సాయం అందిస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు. లబ్ధిదారులకు ఆర్థిక సాయం అందించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాష్ట్ర రవాణా శాఖ బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు గూటం జోగిరెడ్డి, రావుల రమేష్, మాజీ ఉప సర్పంచ్ తంగేళ్ల ప్రవీణ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు రావుల గుండయ్య, రావుల కుమారస్వామి,బండి సుధాకర్, కుక్కల రాయమల్లు, సోనబోయిన కొమురయ్య, పైడిపల్లి కృష్ణంరాజు, ఆరెపల్లి ప్రభాకర్, పైడిపల్లి రాములు, వేముల జ్ఞానేశ్వర్, ఆరెపల్లి వంశీ తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం




**వేములవాడ, మే 29**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్నూరు కాపు నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం గురువారం రోజున కాపు సంఘం భవనంలో చేశారు. అధ్యక్షులు కోయినేని బాలయ్య, ప్రధాన కార్యదర్శి సోమినేని మహేష్ లు నూతన బాధ్యతలు చేపట్టిన వారిని కండువాతో సత్కరించారు. నూతన కార్యవర్గం వారి వివరాలు ఇలా ఉన్నాయి. గౌరవ అధ్యక్షులుగా నామాల పోచెట్టి, బింగి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా మర్రిపెల్లి మల్లేశం, ఉప్పుల దేవరాజు, వరి లక్ష్మి నారాయణ, నామాల శేఖర్, ఆకుల శ్రీనివాస్, కూరగాయల శంకర్, కోశాధికారిగా రామతీర్థం వెంకటేష్, సంయుక్త కార్యదర్శి గా జయరపు శ్రీధర్, కార్యదర్శులుగా చిలుక దేవరాజు, ఇప్పపుల వినోద్, బుట్టి రమేష్, రైకనపట అంజయ్య, జాయింట్ కార్యదర్శి గా బోనాల శివ, మీడియా కన్వీనర్ గా తొగరి కరుణాకర్, ముఖ్య సలహా దారులుగా చిలుక రమేష్, వరాల దేవయ్య, నామాల లక్ష్మీరాజాం, నామాల రాజేశం, రామతీర్థం రాజు, బింగి మహేష్, కోయినేని శ్రీనివాస్, కొల రామ్మూర్తి లను నియమించారు. ఈ సందర్భంగా వారితో ప్రమాణ స్వీకారం చేపించారు.కులఅభివృద్ధి లక్ష్యమే ధ్యేయంగా పాటుపడాలని పిలుపునిచ్చారు.

## ఇంటర్ అడ్మిషన్‌లో గందరగోళం..?

### గురుకులాల విద్యార్థుల హక్కుల పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షులు మొగురం రమేష్

**కరీంనగర్, మే 29**



తెలంగాణ ఎస్సీ గురుకులాలకు సంబంధించిన ఇంటర్ అడ్మిషన్లలో గందరగోళం నెలకొంది. విద్యార్థులు టెన్త్ చదివిన గురుకులాల్లోనే మార్కులను బట్టి 50% సీట్లను అక్కడే కేటాయిస్తామని చెప్పిన ఎస్సీ గురుకుల సెక్రటరీ అలుగు వర్షిని ఇప్పుడు అందుకు భిన్నంగా విద్యార్థులకు చాలా దూర ప్రాంతాల్లో సీట్లను కేటాయించడం జరిగిందని తెలంగాణ గురుకులాల విద్యార్థుల హక్కుల పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షులు మొగురం రమేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్ సీట్ల కేటాయింపుల్లో గందరగోళం నెలకొనడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. వారి పిల్లలు ఇంతకాలం దగ్గరగా ఉన్న గురుకులాల్లో చదువుకొని ఇప్పుడు చాలా దుర ప్రాంతాలకు పంపించాలంటే చాలా ఇబ్బందిగా గురవుతున్నారు అన్నారు. విద్యార్థులు ఎక్కడ అయితే గురుకులంలో చదువుకున్నారో అక్కడే 50% సీట్లను కేటాయించాలని ప్రభుత్వాన్ని, ఎస్సీ గురుకుల సెక్రటరీ డాక్టర్ అలుగు వర్షిని తెలంగాణ గురుకులాల విద్యార్థుల హక్కుల పోరాట కమిటీ అలాగే తల్లిదండ్రుల తరపున కోరుచున్నామన్నారు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
శుక్రవారం 30-5-2025





## రజనీకాంత్ సరసన పూజా హెగ్డె ఫిక్స్


రజనీకాంత్ కథానాయకుడిగా లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్ థ్రిల్లర్ 'కూలీ'. నాగార్జున, శ్రుతిహాసన్, సత్యరాజ్, ఉపేంద్ర తదితరులు కీలక పాత్రధారులు. ఆ సినిమాలో పూజా హెగ్డే నటించనున్నట్లు కొన్ని రోజులుగా వార్తలు వస్తున్న సంగతి తెలిసిందే! అయితే ఇప్పుడు ఈ చిత్రంలో పూజా ఫిక్స్ అయ్యారు. ఈ విషయాన్ని చిత్ర బృందం అధికారికంగా తెలిపింది. దీనికి సంబంధించి ఓ ప్రీ లుక్ పోస్టర్ విడుదల చేసి ఈ స్టార్ హీరోయిన్ ఎవరో గుర్తుపట్టాలంటూ పోస్ట్ పెట్టింది. తాజాగా ఆ ప్రీ లునిక్ పోస్టర్ పూజా హెగ్డేదేనంటూ ఖరారు చేశారు. ఇందులో పూజా ఇందులో కీలక పాత్రలో నటించనున్నారా, ప్రత్యేక గీతంలో కనిపించనున్నారా అనేది తెలియాల్సి ఉంది. అనిరుధ్ ఈ సినిమాకు 'జైలర్'లోని 'కావాలయ్యా' పాట తరహాలో ఓ ప్రత్యేక గీతాన్ని ప్లాన్ చేస్తున్నట్లు తెలిసింది. బంగారం స్మగ్లింగ్ అంశంతో ముడిపడి ఉన్న ఈ యాక్షన్ థ్రిల్లర్‌లో.. రజనీ పవర్‌ఫుల్ రోల్‌లో కనిపిస్తారు. ఆమిర్‌ఖాన్, నాగార్జున, ఉపేంద్ర, శ్రుతిహాసన్ తదితరులు కీలక పాత్రలు ఆగస్టులో రిలీజ్ చేసే అవకాశం ఉంది.

## మా పుట్టబోయే పిల్లలపై కామెంట్స్ చేస్తున్నారు : ప్రియమణి



ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చి ఏళ్లు గడుస్తున్నా ఇప్పటికీ వరుస అవకాశాలు దక్కించుకుంటోంది అందాల తార ప్రియమణి . దక్షిణాదితోపాటు బాలీవుడ్‌లోనూ ప్రియమణికి మంచి గుర్తింపు ఉంది. ప్రస్తుతం ఆమె సినిమాలు, సిరీస్, టీవీ ప్రోగ్రామ్స్‌తో బిజీ బిజీగా మారిపోయింది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న నటి.. వివాహం అనంతరం ఎదురైన అనుభవాలను పంచుకుంది. మతాంతర వివాహం కారణంగా తాను లవ్ జిహాద్ ఆరోపణలను ఎదుర్కొన్నట్లు చెప్పుకొచ్చింది. తనకు పుట్టబోయే బిడ్డల గురించి కూడా అనవసరంగా కామెంట్స్ వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేసింది. 2017లో ప్రియమణి ఈవెంట్ ఆర్గనైజర్ అయిన ముస్తఫా రాజ్‌ను ప్రేమ వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. 2016లో వీరి నిశ్చితార్థం జరిగింది. నిశ్చితార్థం జరిగిన నాటి నుంచి తనపై విమర్శలు ఎక్కువయ్యాయని ప్రియమణి తెలిపింది. 'ఎనిమిదేళ్ల క్రితం మా వివాహం అయ్యింది. ఇప్పటికీ మా పెళ్లి విషయంలో ట్రోల్స్ చేస్తూనే ఉన్నారు. 2016లో నిశ్చితార్థం జరిగింది. ఈ ఆనందకరమైన విషయాన్ని అందరితో పంచుకోవాలనుకున్నా. ఇది తెలిసి అంతా సంతోషిస్తారని అనుకున్నా. బదులుగా నాపై అనవసరమైన ద్వేషం ప్రారంభమైంది. లవ్ జిహాద్ ఆరోపణలు వచ్చాయి. ఆ ద్వేషం ఎక్కడి వరకూ వెళ్లిందంటే.. మాకు పిల్లలు పుట్టాక వారు ఐసిస్‌లో చేరతారని చెప్పేంత వరకూ వెళ్లింది. ఆ కామెంట్స్ ఎంతగానో బాధించాయి. నేను మీడియా పర్సన్‌ను కాబట్టి విమర్శలను పట్టించుకోను. కానీ నా భర్తపై అలాంటి కామెంట్స్‌తో ఎందుకు దాడి చేస్తున్నారు..? నా భర్త గురించి వివరాలకు కూడా మీకు తెలీవు. కానీ కామెంట్స్ మాత్రం చేసేస్తారు. ఇప్పటికీ నేను నా భర్తతో దిగిన ఫొటోను పోస్ట్ చేస్తే.. పదిలో తొమ్మిది కామెంట్స్ మా పెళ్లి మీదనే ఉంటాయి. వాటి వల్ల బాధపడాల్సి వస్తోంది' అని ప్రియమణి ఆవేదన వ్యక్తం చేశారు.

## వినాయక చవితికి 'మాస్ జాతర'




రవితేజ కథానాయకుడిగా నటిస్తున్న 75వ చిత్రం 'మాస్ జాతర'. 'మనదే ఇదంతా' ఉపశీర్షిక. భాను భోగవరపు దర్శకుడు. సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మాతలు. శ్రీలీల కథానాయిక. ఈ చిత్రాన్ని వినాయక చవితి సందర్భంగా ఆగస్ట్ 27న విడుదల చేయబోతున్నామని మేకర్స్ తెలిపారు. ఇప్పటికే విడుదలైన పాటలు, ప్రచార చిత్రాలకు అద్భుతమైన స్పందన లభిస్తున్నదని, వింటేజ్ వైబ్స్, కమర్షియల్ హంగులు కలబోసిన పర్‌ఫెక్ట్ మాస్ ఎంటర్‌టైనర్ ఇదని చిత్రబృందం పేర్కొంది. ఈ చిత్రానికి కెమెరా: విధు అయ్యన్న, సంగీతం: భీమ్స్ సిసిరోలియో, నిర్మాణ సంస్థలు: సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్, దర్శకత్వం: భాను భోగవరపు.

## హృద్యమైన ప్రణయగాథ

'మ్యాడ్' ఫేమ్ అనంతిక సనీల్ కుమార్ కథానాయికగా నటిస్తున్న చిత్రం '8 వసంతాలు'. ఫణీంద్ర నర్సెట్టి దర్శకుడు. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తున్నది. ఈ చిత్రాన్ని జూన్ 20న విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. ఇందులో కథానాయిక అనంతిక చీరకట్టులో అందంగా కనిపిస్తున్నారు. పొయెటిక్ ఫీల్‌తో సాగే ప్రేమకథా చిత్రమిదని.. ప్రేమ, ఎడబాటు, వేదన ప్రధానాంశాలుగా ఈ సినిమా తెరకెక్కిందని చిత్ర బృందం పేర్కొంది.

## కాయలోహార్ జాతకం మారిపోయింది!

మూడేళ్ళ క్రితం శ్రీవిష్ణు మూవీ 'అల్లూరి'లో నటించిన కాయదు లోహర్ తాజాగా 'రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్' మూవీతో మరోసారి తెలుగువారిని పలకరించింది. ఈ సారి ఈ మూవీని తెలుగువాళ్ళు బాగానే ఆదరించారు. తమిళ డబ్బింగ్ సినిమా అయినా... గత వారం విడుదలైన సినిమాలలో కాస్తంత ఆదరణ దీనికే లభించింది. దాంతో కాయదు లోహర్ పై మన నిర్మాతలు దృష్టి సారించారు. మరీ ముఖ్యంగా కాయదు తెలుగులో ఓ క్రేజీ ప్రాజెక్ట్ కు సైన్ చేసినట్టు తెలుస్తోంది. ఈ విషయాన్ని డైరెక్ట్ గా కాయదు చెప్పలేదు కానీ ఓ తెలుగు సినిమాలో తనకు ఛాన్స్ లభించిందని తెలిపింది. ఈశాన్య భారత్ లో పుట్టిన కాయదు లోహర్ పెరిగింది పూణేలో. అయితే ఇప్పటికే అమ్మడు దక్షిణాది చిత్రాలను చుట్టేసింది. ఏ భాషా చిత్రంలో నటించానా ఆ భాషను నేర్చుకోవడానికి కాయదు గట్టిగా ప్రయత్నిస్తుంది. అలా ఇప్పటికే చక్కగా తమిళం మాట్లాడేస్తోంది. తెలుగులో 'అల్లూరి'లో నటించే సమయంలో కాస్తంత మన భాషనూ అర్థం చేసుకునే స్థితికి చేరింది. ఇప్పుడిప్పుడే క్యూట్ క్యూట్ గా తెలుగు పదాలను పలుకుతోంది. ఇంతకూ విషయం ఏమంటే... విశ్వక్ సేన్‌హీరోగా కె.వి. అనుదీప్ దర్శకత్వంలో సితార ఎంటర్ టైన్ మెంట్స్ సంస్థ నిర్మిస్తున్న 'ఫంకీ' మూవీలో కాయదు ఛాన్స్ దక్కించుకుంది. ఇవాళ సితార ఎంటర్ టైన్ మెంట్ సంస్థలోకి ఏ హీరోయిన్ అయినా అడుగుపెడితే... వాళ్ళ జాతకం మామూలుగా ఉండటం లేదు. వరుసగా అదే బ్యానర్ లో సినిమా ఛాన్సులు దక్కడమే కాదు... కలిసొస్తే... స్టార్ హీరోల పక్కన కూడా అవకాశం లభిస్తుంటుంది. అంత గొప్ప ఛాన్స్ దక్కడం పట్ల కాయదు ఫుల్ ఖుషీలో ఉంది.



Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656